జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 07 ఏప్రిల్ 2025 | సంపుటి: 18 | సంచిక: 30 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్రమాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 06:10 AM , సూర్యాస్తమయం : 06:32 PM. దిన ఆనందాది యోగము : ధాత్రి యోగము, ఫలితము: కార్యజయం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎంఎ బేబీ

- 85మందితో కేంద్రకమిటీ ఎన్నిక
- 18 మందితో కొత్త పొలిట్‌బ్యూరో నియామకం

ప్రముఖ వామపక్ష పార్టీ సీపీఎం ప్రధాన కార్యదర్శిగా కేరళ మాజీ మంత్రి ఎం.ఎ.బేబీ ఎన్నిక అయ్యారు. తమిళనాడులోని మధురైలో జరిగిన సీపీఎం 24వ

మిగతా1 2లో..

## ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక!!

- ప్రక్రియను ముమ్మరం చేసిన అధికారులు

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో గుడ్‌న్యూస్ చెప్పనుంది. లబ్ధిదారుల ఎంపికపై అధికార యంత్రాంగం దృష్టి సారించింది. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున, ప్రతి గ్రామంలో లబ్ధిదారుల ఎంపిక ఉండేలా జాబితాను సిద్ధం చేసే పనిలో అధికారులు

మిగతా 2లో..





# కనీసం అవైనా తమిళంలో చేయండి

## డీఎంకే నాయకులపై మోదీ విమర్శలు

## పాంబన్ బ్రిడ్జ్ ప్రారంభించిన ప్రధాని



తమిళనాడుకు కేంద్రం నిధులు పెంచినప్పటికీ కొందరు నిరాశే వ్యక్తం చేస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రాష్ట్రానికి రైల్వే ప్రాజెక్టుల కోసం గతంలో కంటే ఏడు రెట్లు నిధులు పెంచామని తెలిపారు. 2014 వరకు రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.900 కోట్లు కేటాయిస్తే ఎన్డీఏ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే రూ.600కోట్లు కేటాయించిందని వెల్లడించారు. రామేశ్వరంలోని పాంబన్ బ్రిడ్జ్ ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించిన ఆయన, డీఎంకే ప్రభుత్వంపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. వైద్య విద్యను తమిళ భాషలో అందించాలని, అప్పుడే తద్వారా పేదలకు ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధాని మోదీ సూచించారు. తమిళ భాష, సంస్కృతిని ప్రపంచ నలుమూలలా విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. కొందరు నేతలు సంతకాలను తమిళంలో చేయకపోవడం పట్ల ప్రధాని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

మిగతా 2లో..

# రాముని దోసిట నీలపు రాశై.. జానకి దోసిట కెంపుల ప్రాలై..

## మణిమానిక్యాలై సాక్ష్యాత్కరించిన తలంబ్రాలు

భద్రాచలంలో వైభవోపేతంగా జానకిరామ కళ్యాణం

సీతారాముల కళ్యాణ మహోత్సవం చూసి తరించిన భక్తజనం..

ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు

- ఆనవాయితీ కొనసాగించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు
- రామ నామ స్మరణలతో మారుమోగిన భద్రాద్రి..
- ఆధ్యాత్మీక శోభ సంతరించుకున్న పుర వీధులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిది, ఏప్రిల్ 6, ప్రజాజ్యోతి : జగదానంద కారకుడు, జగదభిరాముడు, భక్తకోటి తీరొక్క పేరుతో పిలుచుకునే భద్రాద్రి జానకి రాములోరి కల్యాణ వేడుక ఆదివారం భద్రాచలం లో కనుల పండుగగా సాగింది. రాముని దోసిట తలంబ్రాలు నీలపు రాశులుగా.. జానకి దోసిట తలంబ్రాలు మణి మాణిక్యాలై సాక్షాత్కరించిన వేల మిథిల మైదానం భక్తి పరవశం తో ఒలలాడింది. సిరి కళ్యాణపు బొట్టుతో సీతమ్మ, నుదుటిన మణి బాశికముతో రామయ్య పెళ్లి పీటలపై ఆసీనులవగా.. చూసిన భక్తజనం పులకించిపోయారు. అభిజిత్ లగ్నంలో రాముడు, జగన్మాత సీతమ్మ మెడలో మాంగళ్యధారణ చేశారు. ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. దేవదేవుడి కళ్యాణవైభోగాన్ని కనులారా వీక్షించిన

మిగతా 12లో..

# నీటి వాటాలపై తేల్చుకునేందుకు సిద్ధమైన తెలంగాణ

## వైద్యనాథన్ తో మంత్రి ఉత్తమ్ కుమార్ భేటీ

ట్రిబ్యునల్‌లో గట్టిగా వాదనలు వినిపించాలని నిర్ణయం




కృష్ణా జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్‌తో నెలకొన్న వివాదంపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ఏపీ తన వాటాకు మించి నీటిని వాడుకుంటుందనే ఆరోపణల నేపథ్యంలో, కృష్ణా ట్రిబ్యునల్‌లో గట్టిగా వాదనలు వినిపించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌తో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వయంగా చర్చలు జరిపారు. హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగిన ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఏప్రిల్ 15, 16, 17 తేదీల్లో సుప్రీంకోర్టులో జరగనున్న విచారణలో తెలంగాణ తన వాదనను బలంగా వినిపించేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఉమ్మడి రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా నీటి పంపకాల విషయంలో స్పష్టత రాకపోవడంతో, తెలంగాణ ప్రభుత్వం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది.కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాపై ఏపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలంగాణ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలోనే న్యాయపరంగా పోరాడి తమ హక్కులను కాపాడుకోవాలని తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ తన వాదనలతో ఏపీ వాదనలకు దీటుగా బదులిస్తారని తెలంగాణ ధీమాగా ఉంది.


## కలిసి పోరాటం చేద్దాం

కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై కేటీఆర్

ఎకో పార్క్ పేరిట కప్పిపుచ్చే చర్య

మా పోరాటం ఇంకా ముగియలేదు!

అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని లేఖ



కంచ గచ్చిబౌలి 400 ఎకరాల భూమి సమస్యపైవిద్యార్థులకు కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. మన పోరాటం ఇంకా ముగియలేదు. విద్యార్థులారా, నేను మీతో నిలబడతాను. మీకోసం పోరాటం కొనసాగిస్తాను. ఇందులో జోక్యం చేసుకున్న పర్యావరణవేత్తలకు

మిగతా 12లో..

## సామాన్యుడి ఇంటికి ముఖ్యమంత్రి

### సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన రేవంత్ రెడ్డి

బూర్గంపహాడ్/భద్రాచలం, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణమునకు ప్రభుత్వ తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేయడానికి తన కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. తొలుత సారపాక లోని



మిగతా 12లో..

## తెలంగాణ సర్కార్ పెట్టుబడుల వేట

పెట్టుబడులే లక్ష్యంగా దూసుకెళ్తోన్న ప్రభుత్వం

బిజినెస్ కాంక్లేవ్‌లో పలు సంస్థలతో ఒప్పందాలు

త్వరలో జపాన్ టూర్ కు వెళ్లనున్న సీఎం

ఇంటా బయటా పెట్టుబడుల వేట సాగిస్తోంది తెలంగాణ ప్రభుత్వం. అటు సీఎం జపాన్ టూర్‌ను అనౌన్స్ చేశారో లేదో%ా % ఇటు హైదరాబాద్‌లో జరిగిన బిజినెస్ కాంక్లేవ్‌లో పలు సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరి దగ్గరకైనా వెళ్తా.. ఎన్ని పర్యటనలైనా

మిగతా 12లో..



# రాష్ట్రంలో కొత్తగా 16 నేషనల్ హైవేలు

## భూసేకరణ పూర్తి చేయండి


## సీఎం రేవంత్‌కు కిషన్‌రెడ్డి లేఖ

తెలంగాణ అభివృద్ధిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయి. ముఖ్యంగా జాతీయ రహదారుల విస్తరణ, అభివృద్ధి వేగవంతం చేయాలని భావిస్తున్నాయి. ఇప్పటికే అనేక కొత్త రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టాయి. మరికొన్ని రహదారుల విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం విషయంలో కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం కోసం భూసేకరణ వేగవంతం చేయాలని కోరారు. తెలంగాణలో రహదారులతోపాటు విమానాశ్రయాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసిన విషయాన్ని లేఖలో ప్రస్తావించారు. తెలంగాణలో 2,500 కి.మీ మేర జాతీయ రహదారులు విస్తరణకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం మరో 2,500 కి.మీ రహదారుల ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అలాగే రీజినల్ రింగ్ రోడ్డు కాకుండా, రూ. 12,619.27 కోట్ల అంచనా వ్యయంతో 691.52 కిలోమీటర్ల పొడవున 16 జాతీయ రహదారులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం 1,550.529 హెక్టార్ల భూమి అవసరం కాగా, ఇప్పటి వరకు 904.097 హెక్టార్ల భూమిని మాత్రమే సేకరించారు. మిగిలిన భూసేకరణ

మిగతా 2లో..



## ట్రంప్ సర్కారుపై భారీ నిరసనలు



- అమెరికావ్యాప్తంగా ఆందోళనలు
- పరిపాలన విధానంపై విమర్శలు

దేశవ్యాప్తంగా ట్రంపు పాలనపై వ్యతిరేకత మిన్నంటుతోంది. అమెరికా అధ్యక్షుడు యంత్రాంగం విధానాలు, నిర్ణయాలపై ఆ దేశవ్యాప్తంగా ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత కొనసాగుతోంది. దీంతో వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు.. పౌర హక్కులు, కార్మిక సంఘాలు ప్రధానంగా ఈ నిరసనల్లో పాల్గొన్నారు. వలసదారులపై కఠినంగా వ్యవహరించడం, భారీగా ఉద్యోగాలను తొలగించడం పై ఈ వ్యతిరేకత ఎక్కువగా కనిపిస్తుంది.

మిగతా 2లో..

# సంపాదకీయం

## ఆదాయం పెంచుకునే ఎత్తుగడ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే గోల్డ్ కార్డు ఆఫర్ ప్రకటించిన వెంటనే భారీగా స్పందన వస్తోంది. ఆదాయం పెంచుకునేందుకు ట్రంప్ వేసిన ఎత్తుగడలు ఫలిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న పెట్టుబడి వీసా ఈబీ-5 స్థానంలో గోల్డ్ కార్డు తీసుకురానున్నట్లు వెల్లడించాక పలువురు ఆసక్తి చూపుతున్నారు. 5 మిలియన్ డాలర్లు అంటే సుమారు 44 కోట్లు చెల్లించగలిగే వారికి నేరుగా అమెరికా పౌరసత్వాన్ని ఇస్తున్నారు. ట్రంప్ ప్రకటించిన ఈ గోల్డ్ కార్డుకు అమెరికాలో భారీ స్పందన ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా గోల్డ్ కార్డుకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను అధ్యక్షుడు విడుదల చేశారు. ట్రంప్ చిత్రంతో ఉన్న ఈ గోల్డ్ కార్డును ఎయిర్‌ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడే సమయంలో చూపించారు. ఈ గోల్డ్ కార్డును 5 మిలియన్ డాలర్లు చెల్లించి ఎవరైనా సొంతం చేసుకోవచ్చని తెలిపారు. అంతేకాదు ఈ గోల్డ్ కార్డును తానే మొదట కొనుగోలు చేసినట్లు ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రకటించారు. రెండో కొనుగోలుదారు ఎవరో తనకు తెలియదని చెప్పారు. ఈ గోల్డ్ కార్డు రెండు వారాల్లో అమ్ముడయిపోతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. పౌరసత్వ కార్డుల ద్వారా వేగంగా జాతీయ ఆర్థిక సంక్షోభాన్ని కొంత వరకు తగ్గించవచ్చన్న అభిప్రాయంలో ట్రంప్ ఉన్నారు. ఈ క్రమంలో ఈబీ-5 ఇమ్మిగ్రెంట్ ఇన్వెస్టర్ వీసా ప్రోగ్రామ్ స్థానంలో గోల్డ్ కార్డు ఆఫర్లను ప్రకటించారు. ఈబీ-5 ప్రోగ్రామ్ ద్వారా అమెరికాలో పెట్టు-బడి పెట్టే విదేశీయులకు గ్రీన్ కార్డు ఇస్తారు. గోల్డ్ కార్డులను అమ్మనున్నామని, 5 మిలియన్ల డాలర్లకే ఆ కార్డును ఇవ్వనున్నట్లు- ట్రంప్ ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రకటించారు. ట్రంప్ ప్రకటనతో ఈ గోల్డ్ కార్డులకు భారీ గిరాకీ ఉన్నట్లు తెలుస్తోంది. కేవలం ఒక్కరోజులోనే ఏకంగా 1,000 గోల్డ్ కార్డులు విక్రయించినట్లు వాణిజ్యశాఖ మంత్రి హోవర్డ్ లుట్నిక్ ఇటీ-వలే వెల్లడించారు. వీటి ద్వారా దాదాపు 5 బిలియన్ డాలర్లు సేకరించినట్లు- తెలిపారు. 'ప్రపంచ వ్యాప్తంగా 37 మిలియన్ల మందికి గోల్డ్ కార్డును కొనుగోలు చేయగల సామర్థం ఉంది. ఒక మిలియన్ మంది వీటిని కొనుగోలు చేస్తారని అధ్యక్షుడు ట్రంప్ భావిస్తున్నారు. వీటిద్వారా 5 ట్రిలియన్ డాలర్లు సేకరించే అవకాశం ఉంది' అని లుట్నిక్ పేర్కొన్నారు. అసలు ఈ గోల్డ్ కార్డు ప్రవేశపెట్టాలన్న ఆలోచన ఎవరిదన్న ప్రశ్నకు బదులిస్తూ.. అధ్యక్షుడు ట్రంప్‌దే అని బదులిచ్చారు. 'పెట్టుబడిదారు జాన్ పాల్సన్‌తో జరిగిన సమావేశంలో ట్రంప్ మదిలో నుంచి వచ్చిన ఆలోచన ఇది. అధ్యక్షుడి ఆలోచనను అమలు చేయడమే నా బాధ్యత. ఇందుకోసం నా వద్ద ప్రణాళిక ఉంది' అని చెప్పుకొచ్చారు. ఇకపోతే అమెరికా వలస విధానాల్ని మరింత కఠినతరం చేస్తూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు వలసదారులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. స్వదేశానికి వెళ్తే.. తిరిగి అమెరికాకు రానిస్తారా? లేదా? అన్నదానిపై హెచ్1బీ వీసాదారులలో అనుమానాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి ప్రఖ్యాత టెక్ కంపెనీలు అప్రమత్తమయ్యాయి. తమ కంపెనీల్లో పనిచేస్తున్న హెచ్1బీ వీసాదారులను అప్రమత్తం చేస్తూ.. దేశాన్ని వీడొద్దని సూచించాయి. మళ్లీ అమెరికాకు తిరిగిరావడానికి అనుమతి ఉంటుందో? లేదోననే అనుమానాలు ఉన్నందున.. ఈ హెచ్చరికలు జారీచేస్తున్నట్టు సదరు కంపెనీలు పేర్కొన్నాయి. అమెరికాను వీడొద్దంటూ ఆయా ఐటీ కంపెనీలు తమ సిబ్బందికి ఇప్పటికే సూచించాయి. దీంతో భారత్ ప్రయాణాన్ని రద్దు చేసుకున్నట్టు పలువురు హెచ్1 బీ వీసాదార్లు చెప్పినట్టు 'వాషింగ్టన్ పోస్ట్' కథనం పేర్కొన్నది. ఒకవేళ చట్టాన్ని మార్చితే, వలసదార్ల పిల్లల పౌరసత్వం అగమ్యగోచరంగా మారేట్టు ఉందని ఒకరు వాపోయారని వార్తా కథనం తెలిపింది. అమెరికా పౌరులు మినహా, మిగతా అందరూ అక్రమ వలసదారులే అన్న భావన అక్కడ నెలకొని ఉందని భారతీయ వలసదారులు చెబుతున్నారు. దీంతో తాము ఎక్కడికి వెళ్లినా అవసరమైన పత్రాలన్నీ వెంట తీసుకెళ్తు న్నామని చెప్పారు.

# కనీసం అవైనా తమిళంలో చేయండి



కనీసం వాటినైనా తమిళంలో చేయాలని విజ్ఞప్తి చేశారు. 21వ శతాబ్దంలో నిర్మించిన ఇంజినీరింగ్ అద్భుతం పాంబన్ వంతెన అని ప్రధాని మోదీ అభివర్ణించారు. ఈ వంతెన ఆధునికీకరణ డిమాండ్ దశాబ్దాల నుంచి ఉందన్నారు. ప్రజలకు రవాణా పరంగానే కాకుండా ఉపాధి, ఆదాయవృద్ధికి కూడా ఇదెంతో ఉపయోగపడనుందని చెప్పారు. తమ ప్రభుత్వం దేశానికే గర్వకారణంగా నిలిచే మూడు వంతెనలు నిర్మించిందని తెలిపారు. "ముంబయిలో సముద్ర వంతెన, జమ్మూకశ్మీర్‌లో చినాబ్ వంతెన, పాంబన్ వంతెనలు అద్భుతమైనవి. ప్రపంచంలో అత్యంత ఎత్తైన వంతెనను చినాబ్ నదిపై, దేశంలో అత్యంత పొడవైన సముద్రపు వంతెనను ముంబయిలో, దక్షిణాదిలో రామేశ్వరం వద్ద వర్టికల్ రైల్వే వంతెనను నిర్మించాం. భారతరత్న అబ్దుల్ కలాం పుట్టిన గడ్డ రామేశ్వరం. టెక్నాలజీ, ఆధ్యాత్మికత కలగలిసిన పుణ్యభూమి" అని మోదీ పేర్కొన్నారు. మరోవైపు, పాంబన్ వంతెన ఆవిష్కరించిన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గైర్హాజరయ్యారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియకు సంబంధించి కేంద్రానికి, తమిళనాడు ప్రభుత్వానికి మధ్య వివాదం జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని కార్యక్రమానికి సీఎం హాజరుకాకపోవడం గమనార్హం. కొత్త పాంబన్ వంతెనను ప్రధాని మోదీ ప్రారంభించిన సమయంలోనే మరోచోట ఓ కార్యక్రమంలో పాల్గొన్న స్టాలిన్ పాల్గొని ప్రసంగించారు. పార్లమెంటులో రాజ్యాంగ సవరణతో న్యాయమైన డీలిమిటేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రక్రియ విషయంలో రాష్ట్ర ప్రజలకు ఉన్న భయాలను తొలగిస్తానని ప్రధాని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్లమెంటరీ సీట్లలో తమ రాష్ట్ర వాటా శాతంలో మార్పు లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. 2001లో అప్పటి ప్రధానమంత్రి వాజ్‌పేయి పాటించిన నిబద్ధతను నిలబెట్టుకోవాలని కేంద్రానికి సూచించారు. 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ అమలు చేస్తే తమిళనాడు, ఇతర దక్షిణాది రాష్ట్రాలు పార్లమెంటులో న్యాయమైన ప్రాతినిధ్యాన్ని కోల్పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. భారత ప్రధాన భూభాగాన్ని రామేశ్వరంతో కలుపుతూ ఆధునిక సాంకేతికతతో నిర్మించిన పాంబన్ వంతెనను ప్రధాని నరేంద్ర మోదీ జాతికి అంకితం చేశారు. ఈ క్రమంలోనే రామేశ్వరం - తాంబరం ప్రత్యేక రైలును ప్రారంభించగా అది కొత్త వంతెన మీదుగా పరుగులు తీసింది.

# ట్రంప్ సర్కారుపై భారీ నిరసనలు

ఈ నేపథ్యంలో అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, సలహాదారు అయిన ఎలా మాస్కులపై వ్యతిరేకత శనివారం అమెరికా అంతట నిరసనలు జరిగాయి. పెద్ద సంఖ్యలో నిరసనకారులు ప్లకార్డులతో ప్రదర్శనలు వీధుల్లో ఇచ్చారు. అయితే వేలాది మంది ఫెడరల్ ఉద్యోగులను తొలగించడం, సోషల్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్ ప్రాంతీయ కార్యాలయాలను సైతం మూసివేయడం, వలసదారులను బహిష్కరించడం, లింగమార్పిడి చేసుకున్న వ్యక్తుల రక్షణ లను తగ్గించడం ఇవి ప్రధానంగా నిరసనకారుల్లో వ్యతిరేకతకు కారణం. రాయిటర్స్ ప్రకారం శనివారం వందలాది మంది ప్రజలు డోనాల్డ్ ట్రంప్, మస్కులకు వ్యతిరేకంగా ఇలా ప్రదర్శనలు చేపట్టారు. ప్రధానంగా వాళ్లు 'హాండ్స్ ఆఫ్' అనే ప్లకార్డులను పట్టుకొని తమ నిరసనలు పెద్ద ఎత్తున తెలిపారు. అయితే ఈ నిరసనకారుల్లోని ఓ వ్యక్తి మాత్రం ట్రంప్ విధించిన ఈ సుంకాల వల్ల దేశం నాశనం అవుతుందని తెలిపాడు. ప్రధానంగా పశ్చిమ కూటములు నాశనం చేయడానికి, పుతిన్ చేతిలో కీలుబొమ్మ అయ్యాడు ట్రంప్ కానీ, అది అమెరికాని ఒంటరిగా చేస్తోందని వాపోయాడు. అయితే ఈ శనివారం బెర్లిన్, పారిస్ తో సహా యూరప్‌లోని అనేక నగరాల్లో ప్రదర్శనలు జరిగాయి. జర్మనీలో ఫ్రాంక్ ఫ్వోర్ట్స్ లో జరిగిన ఈ నిరసనల్లో విదేశాల్లో నివసిస్తున్న అమెరికన్ పౌరులు నిరసనలు నిర్వహించారు. ఇక బెర్లిన్ లోని టెస్లా షోరూమ్ ముందు కూడా నిరసన జరిపారు. లండన్ లో కూడా ట్రంపు మాస్కులకు వ్యతిరేకంగా బ్యానర్లతో నిరసనకారులు ప్రదర్శించారు. అంటే యూరోపియన్ దేశాలు కూడా ఈ నిరసనల్లో పాల్గొన్నారు.



# రాష్ట్రంలో కొత్తగా 16 నేషనల్ హైవేలు

త్వరగా పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఇదివరకే లేఖలు రాసిన విషయాన్ని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. దాదాపు 66 సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రాంతం అంతటా మొత్తం 2,500 కి.మీ రహదారులు నిర్మించారని, గత 10 సంవత్సరాలలో మోదీ ప్రభుత్వం జాతీయ రహదారులను 2,500 కి.మీ నుండి 5,000 కి.మీకి రెట్టింపు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాలలో కొత్తగా ఏర్పడిన జిల్లాలతో సహా, వాటిలో 32 జిల్లాలను జాతీయ రహదారులతో అనుసంధానించిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దక్కుతుందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, ఈ 11 సంవత్సరాలలో, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా జాతీయ రహదారులను నిర్మించింది రూ. 1,20,000 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, ఈ 11 సంవత్సరాలలో, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రూ. 1,20,000 కోట్లకు పైగా ఖర్చుతో జాతీయ రహదారులను నిర్మించిందని కిషన్ రెడ్డి తెలిపారు. ఇది ఆయా ప్రాంతాల సామాజిక, ఆర్థిక, పారిశ్రామిక పురోగతికి ఎంతో దోహదపడిందన్నారు. అంతేకాకుండా, అనేక ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తొలగిపోయాయి. రోడ్డు ప్రమాదాలు చాలా వరకు తగ్గాయి. కొత్తగా ఏర్పడిన జిల్లాలతో సహా రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల్లో, వాటిలో 32 జిల్లాలను జాతీయ రహదారులతో అనుసంధానించిన ఘనత ప్రధానమంత్రి మోదీకే దక్కుతుందని కేంద్ర మంత్రి తెలిపారు. అదేవిధంగా, రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రస్తుతం నిర్మిస్తున్న జాతీయ రహదారులకు అవసరమైన భూమిని సకాలంలో సేకరించి అందిస్తే, కేంద్ర ప్రభుత్వం సంబంధిత రహదారి ప్రాజెక్టులను నిర్ణీత సమయంలో పూర్తి చేయడం సాధ్యమవుతుందని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ విషయంలో వ్యక్తిగతంగా జోక్యం చేసుకుని, సంబంధిత జాతీయ రహదారుల ప్రాజెక్టులకు అవసరమైన భూమిని సకాలంలో అందించి, నిర్ణీత సమయంలో ప్రాజెక్టులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభ్యర్థించారు.



# రబ్బర్ స్టాంప్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### పాలనపై రేవంత్ రెడ్డికి పట్టులేదు
### తెలంగాణలో కాంగ్రెస్ పాలన భ్రష్టు పట్టింది
### 6 గ్యారంటీలకు దిక్కులేకుండా పోయింది
### కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు

తెలంగాణలో కాంగ్రెస్ పాలన భ్రష్టు పట్టింది. 6 గ్యారంటీలకు దిక్కులేకుండా పోయింది. ముఖ్యమంత్రి రబ్బర్ స్టాంప్‌లా మారారు' అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. 'జన్‌పథ్, గాంధీభవన్ ద్వారా పాలనను కొనసాగిస్తున్నారు. ప్రకటించారు. ఎవరి పక్షాన నిలబడి ఓటేస్తారో... హైదరాబాద్ కార్పొరేటర్లు, ఓటర్లు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. సిద్ధాంతం కోసం పనిచేసే బీజేపీ అభ్యర్థి గౌతమ్ రావు గెలుస్తారనే నమ్మకం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. బీజేపీని



మంత్రివర్గంలో ఎవరు ఉండాలనేది కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తుందనడం విడ్డూరం. మంత్రివర్గ విస్తరణ సీఎం విచక్షణాధికారం. కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తుందని పీసీసీ అధ్యక్షుడు చెప్పడం సిగ్గు చేటు' అని కేంద్రమంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. తెలంగాణను దోచుకుని ఢిల్లీ పెద్దలకు కప్పం కడుతున్నారని రేవంత్ రెడ్డి పాలనపై బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు చేశారు. 'పాలనపై రేవంత్ రెడ్డికి పట్టులేకుండా పోయింది. హెచ్‌సీయూ భూముల వ్యవహారమే ఇందుకు కారణం. కాంగ్రెస్ అవినీతి పాలనను అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైంది' అని గుర్తుచేశారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ ఒక్కటై మజ్లిస్‌ను గెలిపించాలనుకుంటున్నాయని తెలిపారు. హైదరాబాద్‌ను మజ్లిస్‌కు అప్పగించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీపడుతున్నాయని ఆరోపించారు. దేశద్రోహ పార్టీ మజ్లిస్.. దేశభక్తి పార్టీ బీజేపీ అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అభివర్ణించారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో దేశద్రోహ పార్టీకి, దేశభక్తి పార్టీకి మధ్య జరుగుతున్న ఎన్నికలుగా బండి సంజయ్ ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్నడో కుమ్మక్కయ్యాయని విమర్శించారు. 'చెన్నైలో డీలిమిటేషన్ సభకు రెండు పార్టీలు కలిసే హాజరయ్యాయి. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఆ రెండూ కలిసే ఓటేశాయి' అని బండి సంజయ్ వివరించారు. '45 ఏళ్లుగా బీజేపీ అనేక ఒడిదొడుకులు, అవమానాలను అధిగమించిన పార్టీ బీజేపీ. వేలాది మంది కార్యకర్తల బలిదానాలు, లక్షలాది మంది పోరాటాలతో అధికారంలోకి వచ్చిన పార్టీ బీజేపీ. జాతీయ భావజాలం, సిద్ధాంత బలమే బీజేపీ ఈ స్థాయికి చేరింది' అని వెల్లడించారు. 'చిట్టచివరి వ్యక్తులకు సంక్షేమ ఫలాలు అందించాలన్న దీన్ దయాళ్ ఆశయాలను కొనసాగిస్తున్నాం. మోదీ పాలనలో భారత్ ఆర్థిక ప్రగతిలో అద్భుత ఫలితాలను కనబరుస్తోంది. అభివృద్ధి, సంక్షేమంలో దేశం దూసుకుపోతోంది' అని బండి సంజయ్ తెలిపారు. కేంద్ర సంక్షేమ పథకాలను పూర్తిగా తెలంగాణలో అమలు చేయడం లేదని ఆరోపించారు. అన్ని రాష్ట్రాలను సమాన దృక్పథంతో చూస్తూ అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం మోదీదే అని చెప్పారు.

# సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎంఎ బేబీ

మహాసభల్లో ఆయనను పార్టీ కొత్త సారథిగా ఎన్నుకున్నారు. గతేడాది సీతారాం ఏచూరి మృతి చెందిన తరువాత సీపీఎం ప్రధాన కార్యదర్శి పదవి ఖాళీగా ఉంది. దీంతో పార్టీ తాత్కాలిక సమన్వయకర్తగా సీనియర్ నేత ప్రకాశ్ కారాట్ వ్యవహరిస్తూ వచ్చారు. ఈ



నేపథ్యంలో మధురైలో జరిగిన సీపీఎం 24వ మహాసభలు నేటితో ముగిశాయి. ఈ మహాసభ 85 మంది సభ్యులతో సీపీఎం పార్టీ కేంద్ర కమిటీని ఎన్నుకుంది. నూతన కేంద్ర కమిటీ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎంఎ బేబీని ఎన్నిక చేసింది. అలాగే 18 మందితో కొత్త పొలిట్‌బ్యూరో సైతం ఎన్నుకుంది. ఈ కేంద్ర కమిటీలో 20 శాతం మంది మహిళలే ఉండటం విశేషం. సీపీఎం ప్రధాన కార్యదర్శి పదవి రేసులో సీనియర్ నేతలు ఎం.ఎ.బేబీ, అశోక్ ధవలే, బి.వి.రాఘవులు, బృందా కారాట్, మహమ్మద్ సలీం పేర్లు ప్రముఖంగా వినిపించాయి. అయితే పార్టీలోని ఓ వర్గం ఆలిండియా కిసాన్ సభ (ఏఐకేఎస్) అధ్యక్షుడైన అశోక్ ధవలేకు మద్దతు ఇచ్చినట్లు సమాచారం. 1954లో కేరళలోని ప్రాక్కుళంలో పి.ఎం.అలెగ్జాండర్, లిల్లీ అలెగ్జాండర్ దంపతులకు ఎం.ఎ.బేబీ జన్మించారు. విద్యార్థి దశలోనే కేరళ స్టూడెంట్స్ ఫెడరేషన్ (ప్రస్తుతం ఎస్ఎఫ్ఐ)లో చేరికతో రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐలలో పలు స్థాయిల్లో పోరాటాలు చేశారు. పార్టీలో చాలా చురుగ్గా పనిచేశారు. 1986 నుంచి 1998 వరకు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. ఆ తర్వాత కుందర నియోజకవర్గం నుంచి 2006 నుంచి 2016 వరకు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈ క్రమంలోనే 2006 నుంచి 2011 వరకు కేరళ విద్యాశాఖ మంత్రిగా సేవలందించారు. 2012 నుంచి సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కొనసాగుతూ వచ్చారు. ఎంఏ బేబీకి భార్య బెట్టీ లూయిస్, తనయుడు అశోక్ బెట్టీ నెల్సన్ ఉన్నారు.

# ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక!!

నిమగ్నమై ఉన్నారు. మొదటి విడతలో మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి 71 వేల లబ్ధిదారులతో జాబితాను రూపొందించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ గ్రామాన్ని వదిలేసి మిగతా గ్రామాల నుంచి ఇందిరమ్మ కమిటీలు లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నాయి. పలు



నియోజకవర్గాల్లో సంబంధిత జాబితాలు ఎమ్మెల్యేల చేతికి వెళ్లాయి. లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యేల సూచనలను కూడా అధికారులు పరిగణనలోకి తీసుకుంటూ, మొత్తంగా రెండు విడతల్లో కలిపి రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల మందితో జాబితా రూపొదించారు. దాన్ని ఈ నెలాఖరులోగా లబ్ధిదారులను ప్రకటించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. జూన్ తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో అప్పటిలోగా కనీసం పునాది, పిల్లర్ల వరకు నిర్మాణాలు పూర్తి చేయనున్నారు. అలాగే లబ్ధిదారుల ఖాతాలో సంబంధిత సొమ్ము జమచేసేందుకు సర్కారు సిద్ధమవుతోంది. అందుకు అనుగుణంగా అధికారులు కూడా ఆ ప్రక్రియను వేగవంతం చేశారు. మొదటి విడతలో మండలానికి ఒక గ్రామం చొప్పున 72 వేల మంది లబ్ధిదారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో చాలా మంది అనర్హులు ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీంతో 72 వేల మందికి గానూ, 42 వేల మందికే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల మంజూరు పత్రాలను ప్రభుత్వం జారీ చేసినట్లు తెలుస్తోంది. మిగతా 30 వేల మంది లబ్ధిదారులపై మళ్లీ విచారణ చేపడుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రెండో జాబితాలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో జల్లెడ పట్టాలని జిల్లా అధికారులకు గృహ నిర్మాణశాఖ నుంచి ఆదేశాలు వెళ్లాయి. రెండు రోజుల క్రితం జరిగిన అంతర్గత సమావేశంలోనూ ఈ మేరకు గృహ నిర్మాణశాఖ అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందికి మార్గదర్శకం చేసి ఆ విధంగా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

## ఘనంగా మేడ్చల్ మల్కాజ్‌గిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

• శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు షేక్ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో హర్షవర్ధన్ రెడ్డి నివాసానికి వెళ్లి పూల బొకే అందించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, ఓబీసీ చైర్మన్ తూము వినయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదగిరి, ఏఎంసి మెంబర్ రాజేందర్, రేష్మ,, బోయిన్పల్లి డివిజన్ ప్రెసిడెంట్ మహేష్ యాదవ్, రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు నరసింహా చారి, నరసింహ, రాజు ముదిరాజ్, కొమ్ము బాబు, గిరి నాయుడు, శ్రీధర్ చారి, మామూలుద్దీన్, మరియు ముఖ్య నాయకులు పాల్గొని జిల్లా అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కన్నుల పండుగగా సీతారాముల కల్యాణ మహోత్సవం



**కూకట్ పల్లి, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :** వాడ వాడల శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఆదివారం శ్రీ రామనవమిని పురస్కరించుకొని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ని పలు కాలనీ వాసుల ఆహ్వానం మేరకు కళ్యాణ మహోత్సవానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ మాజీ అధ్యక్షుడు కూన రాఘవేందర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్యుఐ నాయకులు గొల్ల జాన్ ముఖ్య అతిథులుగా హాజరై కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సమస్త మానవాళి సుఖసంతోషాలతో, అష్టఐశ్వర్యాలతో తులతూగాలని, డివిజన్ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండాలని కోరుకొని, అందరికీ శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేష్ (బిల్లా), చిల్లా దిలీప్, జగన్ రెడ్డి, చింటు, శరత్, లక్ష్మా రెడ్డి, కిరణ్, ఉదయ్, దేవేందర్, భాను గౌడ్, కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అరుణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ బండలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

• కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న జిల్లా గణేష్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :** శ్రీరామ నవమి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ, ఎన్టీఆర్ నగర్, ఆశానగర్ లో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ సకల గుణ సంపన్నుడు శ్రీరాముడు, రామచంద్రుడికి ఎన్ని కష్టాలు ఎదురైనా ఏనాడూ ధర్మం వీడలేదని, అబద్ధం ఆడలేదని, ప్రజారంజక పాలకుడు శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శనీయం అని అన్నారు. ఆ జానకీ వల్లభుడి ఆశీస్సులు మన అందరిపైన సదా ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాములోరి కళ్యాణంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాజీ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్పర్సన్ రాగం సుజాత యాదవ్ ప్రథమ తనయుడు నూతన వధూవరులు రాగం అనిరుధ్ యాదవ్-జాగృతి లు సీతరాములకు పట్టు వస్త్రాలు సమర్పించి ఊరేగింపుగా రామచంద్రమూర్తి పంతులు పర్యవేక్షణలో రామాలయంకు తరలివచ్చి సీతరాముల కళ్యాణంలో పాత్రులయ్యారు.శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్, ఎంఐజి, పాపిరెడ్డి కాలనీ, ఆదర్శ్ నగర్, బాపునగర్, నల్లగండ్ల హుడా మరియు వివిధ కాలనీలలో శ్రీరామనవమి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో" కార్పొరేటర్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదములను స్వీకరించారు. శ్రీ సీతారామచంద్రుల ఆశీస్సులకు పాత్రులయ్యారు.పచ్చటి పందిళ్లు.. ముత్యాల తలంబ్రాలు..వేదపండితుల మంత్రోచ్చారణలు..మేళతాళ ల సందడి..అశేష భక్తుల జయజయ ధ్వానాల నడుమ శ్రీరామ నవమి వేడుకలు అత్యంత వైభవోపేతంగా సాగాయి. శేరిలింగంపల్లి నలుమూలల రాములోరి కల్యాణాన్ని వేడుకగా నిర్వహించారు. జగధబిరాముడి పెండ్లి వేడుకను కనులారా వీక్షించిన భక్తులు తన్మయత్వంలో మునిగిపోయారు. జై శ్రీరాం.. జై జై శ్రీరాం నినాదాలు చేస్తూ భక్తిభావం చాటుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, శేరిలింగంపల్లి నియోజకవర్గ మరియు డివిజన్ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా శ్రీరామనవమిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలను కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని, రాబోయే తరాలకు ఆదర్శనీయమైనదని కార్పొరేటర్ తెలిపారు.సీతారాముల ఆశీస్సులు ప్రజలకు ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని సీతారామచంద్రమూర్తులను ప్రార్థించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిర్యాల రాఘవరావు,మాజీ కౌన్సిలర్ సోమదాస్, రవీందర్ రావు, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, జనార్ధన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,పవన్, మహేష్, పురం విష్ణు వర్ధన్ రెడ్డి, కృష్ణ రెడ్డి,కే రాంచందర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,గోపాల్ యాదవ్, వార్డ్ మెంబర్ రాంబాబు,రాజ్ కుమార్, విజయ్, మహేందర్ సింగ్, హుడా ట్రేడ్ సెంటర్ రామాలయ కమిటీ మెంబర్స్, తదితర ఆలయ కమిటీ మెంబర్స్, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి



**బెల్లంపల్లి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి) :** వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేం ద్రం ఏర్పాటు చేయడం అభినం దనీయమని తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి అన్నారు. వోడ్నాల భీమయ్య జ్ఞాపకార్థం చలివేంద్రం వారి కుటుంబ సభ్యుల ఆధ్వ ర్యంలో శ్రావణ్ తన తండ్రి జ్ఞాపకార్థం తాండూర్ మండల కేంద్రం శివాజి చౌక్ (ఐబీ చౌరస్తా)లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాదా రం ఎస్ఐ సౌజన్యతో కలిసి ఆదివారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన దాతలు చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల అభినందిస్తున్నట్లు చెప్పారు చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అభినవ సంతోష్ కుమార్ రాజ్ కిరణ్, ప్రదీప్ రావు, కుమార్ చందు, ప్రశాంత్, కృష్ణమూర్తి, రాఘవి కుటుంబ సభ్యులు శ్రావణ్ ఆధ్యా సాయి ప్రియ అశ్విని యశోద సంతోషి సురేష్ మౌనిక మనుమడు అర్చన్ తదితరులు పాల్గొన్నారు.





# కళ్యాణం కమనీయం

అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం







**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 06( ప్రజాజ్యోతి) :** శ్రీరామనవమి పురస్కరించుకుని రామకృష్ణాపూర్ పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య రాములోరి కల్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. ఒక్కరోజు ముందుగానే ఆలయాలను ఆలయ కమిటీ సభ్యులు ముస్తాబు చేసి సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామచంద్రుడ్ని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకొచ్చారు. మంగళవాయిద్యాలతో తీర్థపుబిందె, నిత్యార్చన, నిత్యహోమం, శ్రీరామంజనేయ మూల మంత్ర హవనము కార్యక్రమాలను నిర్వహించారు. అభిజిత్ శుభ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున ఉదయం 11:45 ప్రాంతంలో భాజాభజంత్రీలు, వేదమంత్రోచ్ఛరణల నడుమ స్వామివార్లకు వేద పండితులు కల్యాణ క్రతువు నిర్వహించారు. కల్యాణ మహోత్స వంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పాల్గొని దేవత మూర్తులను దర్శించుకున్నారు. మందమర్రి ఏరియా జీఎం దేవేందర్ దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు విశేషసంఖ్యలో కల్యాణాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహిం చిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆనందడోలికల్లో ముంచెత్తాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మోడిని బలపర్చండి - దేశాన్ని కాపాడండి

• బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి
• ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**బెల్లంపల్లి, ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి) :** దేశం అన్ని రంగాల్లో విశేష అభివృద్ధి సాధించడానికి, దేశ ప్రజల భవిష్యత్తు కోసం నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపర్చాలని, తద్వారా దేశాన్ని కాపాడుకోవచ్చని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు. అదివారం రోజున బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. బెల్లంపల్లి పట్టణంలో పట్టణ అధ్యక్షురాలు కళ్యాణి, లంబాడితండలో అజ్మీరా శ్రీనివాస్ పార్టీ పతాకాలను ఎగుర వేశారు. ఈ కార్యక్రమాలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు, బిజెపి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. వారం రోజుల పాటు బిజెపి వారోత్సవాలు ప్రతి ఊరిలో జరపాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి తేవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి గోవర్ధన్, అసెంబ్లీ కన్వీనర్ సంతోష్, పట్టణ అధ్యక్షురాలు కళ్యాణి, సీనియర్ నాయకులు కేశవరెడ్డి, శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, నర్సింగ్, మోహన్, మద్దెర్ల శ్రీనివాస్, అరవింద్, రాము, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## క్యాతనపల్లి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయడంలో బాల్క సుమన్ విఫలమయ్యారు



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 06( ప్రజాజ్యోతి) :** క్యాతనపల్లి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయడంలో పది సంవత్సరాలు కాలంలో బాల్క సుమన్ విఫలమయ్యారని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు దుయ్యబట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఎంపీగా ఉన్న సమయంలో బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. అనంతరం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్లల ఓదెలు, బాల్క సుమన్ హయాంలో నిర్మాణ పనులు నత్త నడకన నడిచి క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి అవరోధం కలిగించాయన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అసెంబ్లీ ఎన్నికల్లో క్యాతనపల్లి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడంలో విశేష కృషి చేశారని కొనియాడారు. గత పది సంవత్సరాలు కాలంలో బాల్క సుమన్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయకుండా కాలయాపన చేసి ఎన్నికల్లో ఓటమి పాలయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ క్యాతనపల్లి గేటు వల్లన పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఏ ఒక్క రోజు ఫ్లైఓవర్ నిర్మాణ విషయంలో సమీక్ష నిర్వహించలేదని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు క్యాతనపల్లి ప్రజలకు చేసింది ఏమీ లేదని అబద్ధ ప్రచారాలు చేస్తూన్నారని అన్నారు. ఇకనైనా వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని బిఆర్ఎస్ శ్రేణులకు హితవు పలికారు. ఈ సందర్భంగా క్యాతనపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసినందుకు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలుపుతూ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చిత్రపటాలకు ఆదివారం పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం కళ, నాయకులు గాండ్ల సమ్మయ్య, మహంకాళి శ్రీనివాస్, మిట్ట సుధాకర్, పలిగిరి కనకరాజు, గోపతి బానేష్, పనాసరాజు, కొక్కుల సతీష్, బింగి శివకిరణ్, ఎర్రబెల్లి రాజేష్, కట్ల రమేష్, పుల్లూరి కళ్యాణ్, గోపు రాజం, లాడెన్, మేకల శ్రీను, ఆకుల వెంకటస్వామి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె దినేష్, మండల వైస్ ప్రెసిడెంట్ బోనగిరి రవి, రామకృష్ణ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ భాస్కర్, రామ్ సాయి, సంగ తిరుపతి, సంపత్, మహిళా నాయకురాలు పుష్ప, సునీత, శారద, రాజేశ్వరి, సృజన, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒక సీసీ కెమెరా వంద మందితో సమానం-ఎస్ఐ దేవరాజ్

• కోట మైసమ్మ దేవాలయంలో సీసీ కెమెరాలు
• 20వేల రూపాయలు విరాళం అందచేసిన నవపేట రవీందర్ గౌడ్





**నందిగామ, ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి) :** నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో శ్రీరామ నవమి పురస్కరించుకుని కోట మైసమ్మ దేవాలయంలో సీసీ కెమెరాలకు 20 వేల రూపాయలు విరాళంగా అందచేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవపేట రవీందర్ గౌడ్. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందిగామ ఎస్ఐ దేవరాజ్ హాజరై సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మందితో సమానం అని అన్నారు. రవీందర్ గౌడ్ ను శాలువతో సన్మానించారు. సమాజసేవలో ముందు ఉండి ఆలయాల అభివృద్ధికి సహాయ సకారాలు అందచేసిన రవీందర్ గౌడ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో దర్శన్ గౌడ్, అజయ్ గౌడ్, రమేష్, జంగయ్య, మహిపాల్, లింగం గౌడ్, సత్తయ్య, ప్రశాంత్ గౌడ్, ప్రవీణ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీం జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**వాంకిడి, ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలో నీ పాట గూడ, సడక్ గూడ,. చౌపన్ గూడ, పిప్పర్ గొంధి, గ్రామాలలో జై బాపు జై భీం జై సంవిధాన్ పాదయాత్రలో భాగంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు ఆదేశాల మేరకు వాంకిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్నులే నారాయణ మాట్లాడుతూ కేంద్రంలో నీ బీజేపీ ప్రభుత్వం డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర పన్నుతోందని అన్నారు నిండు సభలో కేంద్రమంత్రి అమిత్ షా అంబేద్కర్ గారిని అవహేళన చేశారు.అని అన్నారు బలహీన వర్గాలప్రజలకు న్యాయం కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో వాంకిడి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీ మండో కార్ అనిల్ , ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు జబోరే గణేష్, సీనియర్ నాయకుడు మల్లయ్య, సెల్వట్ కార్ పెంటు, చౌ పన్ గూడ మాజీ సర్పంచ్ సిడం అన్నిగా, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దార కళ్యాణి అధ్యక్షతన ఘనంగా బిజేపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బెల్లంపల్లి, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :** బెల్లంపల్లి పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి పట్టణంలో గల పాత బస్టాండ్ దగ్గర మరియు రైల్వే స్టేషన్ దగ్గర భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే పార్టీ వ్యవస్థాపకులను మరియు కార్యకర్తలు చేసిన త్యాగాలని స్మరించుకోవడం మన కర్తవ్యం అని అన్నారు. భారతీయ జనతా పార్టీ దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తుందని అలాగే ఒక్కో కార్యకర్త 100 మందితో సమానమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ, అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్,జిల్లా కౌన్సిల్ సభ్యుడు శణిగారపు శ్రావణ్, సీనియర్ నాయకులు బుల్లెట్ల కేశవరెడ్డి, ఉప్పుల మోహన్,జిల్లా కార్యదర్శి కోయల్కర్ గోవర్ధన్, తాండూర్ మండల ఇంచార్జ్ మద్దర్ల శ్రీనివాస్, ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్,యువ నాయకుడు కునిరాజుల అరవింద్ పుల్లూరి రాము, తోటపల్లి ఓం సాయి, గర్రెపల్లి రాకేష్, కొండా శ్రీకాంత్, గంపల చంద్రమౌళి, పోత రాజుల శంకర్, ఏనుగు నరేష్, పాంచాల శ్రీనివాస్, కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం

• కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) :** శ్రీరామనవమిని పురస్కరించుకొని మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని నార్లపూర్ రైల్వే స్టేషన్ సమీపంలోని రామాలయంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి నియోజ కవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ముందుగా కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి కాంగ్రెస్ శ్రేణులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రామాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. అంతేకాకుండా వార్డులో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణంలో మాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకట్ రెడ్డి దంపతులు



**నందిగామ, ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి) :** నందిగామ మండల కేంద్రంలోని శ్రీ శివ రామాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణాన్ని వేద పండితుల ఆశీర్వచనంతో మాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకట్ రెడ్డి దంపతులు, వ్యాపారి సోమ సురేష్ దంపతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ఉత్స విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించారు. కళ్యాణ ఏర్పాట్ల నిర్వహణకు గ్రామానికి చెందిన కొందరు చదివింపులు ఇవ్వగా మిగతా ఖర్చు మాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకట్ రెడ్డి తనవంతుగా ఆర్థిక సహాయం అందజేసి కళ్యాణము వైభవంగా జరిగే విధంగా సహాయం చేశారని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణం చూతము రారండి

• నల్లవెల్లి బొగ్గుల గుట్టపై వైభవంగా కళ్యాణోత్సవాలు
• కల్యాణోత్సవాలను తిలకించి పులకించిన భక్తజనం
• ఆలయ చైర్మన్ గండికోట యాదయ్య ఆధ్వర్యంలో ఉత్సవాలు



**యాచారం, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):** శ్రీరామనవమి పర్వ దినాన్ని పురస్కరించుకొని నల్లవెల్లిలో బొగ్గుల గుట్ట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో భక్తజన సందోహం నడుమ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్ గండికోట యాదయ్య, డైరెక్టర్ లు పొన్నగంటి మోహన్, ఐలయ్య, కాసాని సత్యనారాయణ, సభావట్ శాంతి బిల్యా ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయంలో కొలువుదీరిన శ్రీ సీతారాముల విగ్రహాలకు ఈదులకంటి ఇందు యశ్వంత్, గండికోట పావని అల్వాల్ దంపతులు కళ్యాణం జరిపించగా ఆలయ పురోహితులు ముదిగొండ శ్రీధర్ శర్మ వేద మంత్రోచ్ఛరణాల నడుమ శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం, ఇతర పరిసర ప్రాంతాల్లో రామనామం మార్మోగింది. ఉదయం నుంచే పరిసర గ్రామాల ప్రజలు ఆలయానికి బారులు తీరారు. సంప్రదాయ వస్త్రధారణలో సీతారాముల కళ్యాణం తిలకించి పులకించారు. సీతారాముల ఆశీస్సులతోపాటు ఆంజనేయస్వామి ఆశీర్వదాలు స్వీకరించారు. కళ్యాణ అనంతరం పాల్గొన్న భక్తజన సందేహానికి అన్నదానం నిర్వహించగా వేలాదిమంది అన్నదానంలో పాల్గొన్నారు. సీతారాముల ఆశీస్సులతోపాటు అంజనేయస్వామి ఆశీర్వదాలు స్వీకరించారు. మాజీ సర్పంచ్ రాజు, మాజీ ఎంపీటీసీ లక్ష్మీపతి గౌడ్, ఓరుగంటి యాదయ్య గౌడ్, ఉడుతల జంగయ్య గౌడ్, బోధనపల్లి బుచ్చిరెడ్డి, ఈదులకంటి శంకర్ గౌడ్, కానమోని జంగయ్య, బిఆర్ఎస్ అధ్యక్షులు కాసాని రవి గండికోట లక్ష్మీపతి ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**అడ్డాకుల. ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండల కేంద్రంలోని శివాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో కామన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదివారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శులు విజయ మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, దేవరకద్ర నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, మదనాపురం మార్కెట్ కమిటీ సభ్యులు శేఖర్ రెడ్డి, మండల యువత అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు హనుమంతు, అడ్డాకుల పట్టణ అధ్యక్షులు పరశురాములు, నాయకులు బాలయ్య, క్యాసని శ్రీనివాసులు, దశరథ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వేఘనాథ్, శ్రీనివాస్ రెడ్డి, బొక్కల పల్లి రంగారెడ్డి, మద్దూరు సాయిరెడ్డి, చిన్నారెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, జగదీష్ చారి, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాసులు గౌడ్, ప్రేమ్, మోహన్, రాములు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల మహా సభను విజయవంతం చేయాలి

– జిల్లా కో కన్వీనర్ దాంగర్ల వెంకటస్వామి



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 06ప్రజా జ్యోతి** ఈనెల 9 న నిర్వహించే భవన నిర్మాణ కార్మికుల జిల్లా రెండో మహాసభలను విజయవంతం చేయాలని తాడూరు మండలంలోని పలు గ్రామాలను సందర్శిస్తూ భవన కార్మికుల సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల చట్టాలను రద్దు చేస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వం బిజెపిని ఇప్పటికైనా కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని,కార్మికుల పొట్ట కొట్టకుండా కార్మికులను కాపాడవలసిందిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నాం, కేంద్ర ప్రభుత్వం బడా పెట్టు దారులకు కొమ్ముకాస్తూ అనిల్ అంబానీ ముఖేష్ అంబానీ బడా బడా బాబులకు చట్టాలను చుట్టాలుగా చేస్తూ చేస్తున్న కార్మిక వ్యతిరేక సవరణ చట్టాన్ని ఏఐటీయూసీ వ్యతిరేకిస్తుదని,కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పగడ్బందీగా అమలు చేసి కార్మికులకు కార్మికుల కుటుంబాలకు భరోసా ఇవ్వాలని వారి పిల్లలకు ఉచిత విద్య అందించాలని,50 సంవత్సరాలు పైబడిన వారికి నెలకు 5000 పెన్షన్ ఇవ్వాలని,లేబర్ కార్డు కలిగిన కార్మికులకు మ్యారేజ్ గిఫ్ట్ కింద 30 వేల రూపాయలు ఇస్తున్నారని,అవి సరిపోవడం లేదు, కనుక లక్ష రూపాయలు ఇవ్వవలసిందిగా ఏఐటియుసి డిమాండ్,కార్మికుల కాన్పుల కోసం 30 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది ఇప్పుడు కానీ గవర్నమెంట్ హాస్పిటల్ కి పోతే తప్ప, ప్రైవేటు కార్పొరేట్ ఆస్పత్రిలోకి పోతే ఏ మూలకు సరిపోవడం లేదు అందుకనేసి 50 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసారు.

## సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**అడ్డాకుల 06. (ప్రజా జ్యోతి)** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం భూత్పూర్ మండలం అన్నాసాగర్ గ్రామంలోని రామాలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణంలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించారు. స్వామివారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా సీతా రాముల కళ్యాణం

– పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి దంపతులు









**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 06ప్రజా జ్యోతి** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో గల శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయంలో ఆదివారం వేదమంత్రోచరణాల మధ్య శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి సరితా రెడ్డి దంపతులు,ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి లను ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.విశ్వవసునామ సంవత్సరం చైత్ర మాసంశుద్ధ నవమి రోజు శ్రీ సీతారామచంద్ర స్వామివారి కల్యాణోత్సవం పునర్వసు నక్షత్రం అభిజిత్ లగ్న సమయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక క్రొతులు నిర్వహించి కళ్యాణోత్సవాన్ని వేద మంత్రోచ్చరణాలమధ్య ఘనంగా నిర్వహించారు. మొదటగా విశ్వక్సేన ఆరాధన,రక్షాబంధనం మహా సంకల్పం ప్రవర యజ్ఞోపవీత ధారణ,మాల మార్పిడి, జిలకర బెల్లం,మాంగళ్య పూజ, మాంగళ్య ధారణం,తలంబ్రాలు, వేద ఆశీర్వచనం, మంగళ హారతిని రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ అర్చక బృందంతో వేదమంత్రోచ్చరణాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూచూకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కృప కటాక్షాలు నాగర్ కర్నూల్ ప్రాంత ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని,జిల్లా మొత్తం సుభిక్షంగా విరిజిల్లాలని కోరారు.సత్యసాయి సేవా సమితి వారు ప్రత్యేకంగా అమ్మ వారికి పట్టువస్త్రాలను అందజేశారు.శాసనసభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలను ప్రత్యేకంగా సమర్పణ చేశారు. మాజీ కౌన్సిలర్ బాదం సునీత నరేందర్,కొండూరు విజయభాస్కర్ లలిత దంపతులు స్వామి వార్లకు పట్టు వస్త్రాలు సమర్పణ చేశారు.25 మంది భక్తులు దంపతులు ప్రత్యేకంగా కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి పేరిట గోత్రనామాలతో సంకల్పం చెప్పి కల్యాణం అనంతరం శేష వస్త్రాలు,ముత్యాలను అందజేశారు.బాజా భజంత్రీలు వేదమంత్రోచ్చ రణాల మధ్య శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం తలంబ్రాలు,మహా మంగళహారతి, ప్రత్యేక నైవేద్యాలు సమర్పణ చేసి భక్తులందరికీ స్వామి అమ్మవార్ల తలంబ్రాలు వితరణ చేశారు. వాసవి క్లబ్,శిశు మందిర్ పాఠశాల, యువజన సంఘాలు,స్వచ్ఛందంగా మజ్జిగ, నీటి పాకెట్లను, శనగలు, పానకం, లడ్డు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.నాగర్ కర్నూల్ తాలూకా మున్నూరు సంఘం సభ్యులు సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవానికి వచ్చిన భక్తులందరికీ 5,000 మంది పైగా అన్న ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో హకీం సుదర్శన్,ఆకారపు విశ్వనాథం, ఎలిమే ఈశ్వరయ్య,అర్థం రవీందర్, శ్రీనివాసులు, మన్నెపురెడ్డి, తీగల సుభాష్, పాలమూరు సతీష్,మున్నూరు సంగం యువత సభ్యులు, ఓం రక్ష కోలాట సభ్యులు, మహిళా సంఘాలు, ఇతర ప్రాంతాల నుంచి భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సీతారాములోరి కళ్యాణ మహోత్సవం

– రామనామస్మరణలతో మారుమోగిన మఖ్తల్ పట్టణం

– పట్టువస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతులు









**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి):** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా మఖ్తల్ పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో వద్ద రామ్ లీలా మైదానంలో వేలాదిమంది భక్తుల మధ్య శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ ధర్మకర్త ప్రాణేషాచారి అర్చక దంపతులు శ్రీ సీతారాములోరి కళ్యాణం జరిపించగా విద్వాన్ రాఘవేంద్ర ఆచార్య వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల కల్యాణోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి లలిత దంపతులు బికెఆర్ ఫౌండేషన్ చైర్మన్ గవినోళ్ళ బాలకృష్ణ రెడ్డి మంజుల దంపతులు,దామోదర జువెల్లర్స్ యజమాని తాళంపల్లి రమేష్ దంపతులు శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాజాబజంత్రీల మధ్య రామ్ లీలా మైదానానికి ఊరేగింపుగా పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు తీసుకువచ్చి అర్చకులకు అందజేశారు. రామ్ లీలా మైదానంలో జరిగిన కళ్యాణ మహోత్సవం వేడుకలకు వేలాది మంది భక్తులు తరలి వచ్చి తిలకించారు. వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య సాక్షాత్తు ఆ శ్రీరామచంద్ర వారే కళ్యాణ మండపంలో కొలువై ఉన్నట్లుగా రాముల వారి కల్యాణ వైభోగం కన్నుల పండువగా సాగింది. రమణీయంగా కొనసాగిన శ్రీ సీతారాముల కల్యాణాన్ని వేలాది మంది భక్తులు కనులారా వీక్షించి క్యూలైన్లో వెళ్లి స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. శ్రీ సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న వేలాది మంది భక్తులు చేసిన జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ అన్న నామస్మరణలతో మఖ్తల్ పట్టణం మారుమోగిపోయింది. ఈ సందర్భంగా విద్వాన్ రాఘవేంద్ర ఆచార్య రామాయణ ఇతిహాసాలను ఘట్టాలు రాములవారి 14 ఏళ్ళ అణ్యావాసం ఆ తరువాత జరిగినటువంటి పట్టాభిషేకం రాజ్య పాలన వంటి అంశాలను భక్తులకు వివరించారు. రాముడు జన్మించిన అయోధ్య నగరంలో 500 ఏళ్ల తర్వాత రామ మందిరం నిర్మాణం పూర్తి చేసుకొని బాల రాముడు విగ్రహ ప్రతిష్టాపన చేసి ప్రారంభించుకోవడం జరిగిందంటే రామరాజ్యమే రాబోబోతుందన్నారు. రామ రాజ్యంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఉంటారని ఆకాంక్షించారు. ధర్మాన్ని కాపాడండి అది మిమ్మల్ని కాపాడుతుందని ఆయన సూచించారు. ప్రతి రోజు ఎంతో శక్తివంతమైన శ్రీరామ జయ రామ జయ జయ రామ అనే 13 అక్షరాల మహా మంత్రాన్ని జపించాలని రాఘవేంద్ర ఆచార్య సూచించారు. ఆంజనేయ స్వామి దేవాలయాన్ని విధిగా సందర్శించుకోవాలని సూచించారు. దేశంలో ఎక్కడా లేని జాంబవంతుల వారిచే ప్రష్టించచబడిన శ్రీ (పశ్చిమముఖ) శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం మఖ్తల్ పట్టణంలో ఉండడం అందరి అదృష్టమని అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా అందరు సుభిక్షంగా ఉండాలని అందుకు శ్రీరామచంద్ర ప్రభువుల ఆశీర్వాదం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి,భాజపా రాష్ట్ర నాయకులు కొండయ్య,చంద్రకాంత్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్,కాంగ్రెస్ నాయకులు బోయ రవికుమార్, కోళ్ల వెంకటేష్, కావాలి తాయప్ప,వల్లంపల్లి లక్ష్మణ్,వాకిటి శ్యామ్,కావలి ఆంజనేయులు, బిజెపి నాయకులు బాల్చేడ్ మల్లికార్జున్, అర్చకులు ఆనంద్ చారి, సిబ్బంది కుమ్మరి శ్రీనివాస్, విహెచ్పీ నాయకులు వి.భీమ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. శ్రీరామనవమి సీతారాముల కల్యాణం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై వై.భాగ్యలక్ష్మీ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. కళ్యాణోత్సవం అనంతరం సంగంబండకు చెందిన బికెఆర్ ఫౌండేషన్ చైర్మన్ గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి మంజుల దంపతుల భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

## నేడు సీతారాముల కళ్యాణం

– ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి దంపతుల పట్టు వస్త్రాలు సమర్పణ

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 5 ప్రజాజ్యోతి** శ్రీ రామ నవమి సందర్భంగా నేడు (ఆదివారం)జిల్లా కేంద్రం లోని సీతారామస్వామి ఆలయం లో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి దంపతులకు ఉ. 10:30 గంటలకు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.కావున నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నేతలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కాగలరని కాంగ్రెస్ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా సీతారాముల కల్యాణం

పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**అడ్డాకుల. ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాలలోని దేవాలయాలలో సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అడ్డాకుల, దమగ్నాపూర్, సి.సి కుంట, పామాపురం, కొత్తకోట, గ్రామాలలోని దేవాలయాలలో సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయాలలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## అడ్డాకులలో బీజేపీ జెండా ఆవిష్కరణ



**అడ్డాకుల. ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)** భారతీయ జనతా పార్టీ 46 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని అడ్డాకుల మండల కేంద్రంలో పార్టీ జెండాను ఆదివారం బిజెపి నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రమేష్, నాయకులు గట్టు మల్లేష్ గౌడ్, బొక్కలపల్లి సురేందర్ రెడ్డి, చెన్న గౌడ్, అరవింద్ రెడ్డి, రేవంత్ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు

– వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కళ్యాణం

– ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి



**నర్వ ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి :** సీతారాముల విగ్రహాలకు నూతన వస్త్రాలను దరింపజేసి వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య గ్రామ ప్రజల సమక్షంలో అంగరంగ వైభవంగారాములోరి కళ్యాణాన్ని జరిపించారు. నర్వ మండల కేంద్రంలోని రామాలయం దగ్గర సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని రాయికోడ్, ఉన్దేకోడు, రాంపూర్, లంకాల్, పెద్ద కడుమూర్, కల్వాల, యాంకి తదితర గ్రామాల్లోని ఆంజనేయ స్వామి ఆలయాల్లో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి ఆలయాలను శుద్ధపరిచి మామిడాకు తోరణాలు కట్టి రంగు రంగుల పూలతో ఆలయాలను ముస్తాబు చేశారు.ఆలయ ఆవరణలో పాడిన భక్తి గీతాలతో గ్రామ ప్రజలంతా దైవభక్తి లో మునిగిపోయారు. సీతా రాముల విగ్రహాలను గ్రామంలోని పురవీధులలో పల్లకిలో సేవలో ఊరేగించారు.సీతారాముల వారికి భక్తులు కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండాలని గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

– రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామ గ్రామాన బీజేపీ జెండా ఎగర పోతుంది: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి కొండయ్య



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో మఖ్తల్ పట్టణంలోని గాంధీ చౌక్ (పాత బజార్)లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ స్ఫూర్తితో ఆరు ఏప్రిల్ 1980 నా దేశం ముందు అంటూ భారతీయ ప్రాధాన్యతతో కూడిన జాతీయవాదము ఊపిరిగా ఆవిర్భవించిన పార్టీ భారతీయ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. అంతకుముందు 1951 లో శ్యామ ప్రసాద్ ముఖర్జీ నాయకత్వంలో ఆర్ఎస్ఎస్ స్ఫూర్తితో భారతీయ జన సంఘ్ స్థాపించగా,1975 లో నాటి ప్రధాని ఇందిరా గాంధీ ప్రభుత్వం దేశంలో ఎమర్జెన్సీ విధించిన అనంతరం 1977 ఎన్నికలలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దింపడానికి జనతా పార్టీలో విలీనం చేయడం జరిగింది మరల మూడు సంవత్సరాల అనంతరం ఆరు ఏప్రిల్ 1980 నా అటల్ బిహారి వాజ్పేయి అధ్యక్షతన భారతీయ జన సంఘ సిద్ధాంతాల కొనసాగింపుగా ఎల్ కె అద్వానీ సమన్వయంతో అయోధ్యలో రామాలయ నిర్మాణం, ఆర్టికల్ 370 రద్దు, ఉమ్మడి పౌరస్మృతి వంటి అంశాల సాధన దిశగా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రణాళికతో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం జరిగింది అని అన్నారు. భారతీయ జనతా పార్టీ క్రమేపి ఇంతింతై వటుడింతై, విశ్వవ్యాప్త గుర్తింపుతో ,దేశాన్ని విశ్వ గురువుగా మార్చి ఎంత శక్తి సామర్థ్యాలు సాధించడం వెనక నిబద్ధతతో కూడిన బలమైన జాతీయ భావ సిద్ధాంతం ప్రజల నమ్మకాన్ని సాధించింది. ముఖ్యంగా 1990 అనంతరం ఎప్పుడు 100 లోక్సభ స్థానాలకు తగ్గకుండా భారతీయ జనతా పార్టీ తన బలం పెంచుకుంటూ వచ్చింది. 1995 సంవత్సరంలో ఒకసారి 13 రోజులలో, మరోసారి 13 నెలల్లో కేవలం ఒక్క లోక్ సభ సభ్యుడిని ఇతర పక్షాల నుంచి రాబట్టుకునే అవకాశం ఉన్న ఆ ప్రయత్నం చేయకుండా మన ప్రధాని వాజ్పేయి గారు అధికారం కోల్పోయారు. అధికారం నిలుపుకునేందుకు అవినీతి, అనైతిక చర్యలకు పాల్పడకపోవడంతో ప్రజలలో మన పార్టీపై విశ్వాసం పెరగటం గమనార్హం అని అన్నారు. 2014లో బిజెపి సొంతంగా 282 స్థానాలు, 2019లో 300 పైగా స్థానాలు, 2024లో 240 స్థానాలు సాధించడంలో నరేంద్ర మోడీ గారి సమర్థవంతమైన పాలనకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కర్ని స్వామి, దేవరెంటి నరసింహారెడ్డి, మల్లికార్జున్, అర్బన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, చీరాల సత్యనారాయణ,కావలి వెంకటేష్, సుకన్య శేఖర్, రేణుక నరసింహ, విద్యాసాగర్,మహేష్ సాగర్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి లింగం, బీజేవైఎం మండల అధ్యక్షుడు నరసింహ, కర్మచారి హనుమంతు, అరవింద్ రంకుల ఆంజనేయులు, నాగరాజుగౌడ్, రాజు గౌడ్, అశోక్, కృష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బి.ఆర్.ఎస్‌లోకి భారీగా చేరికలు

**రాయపర్తి,ఏప్రిల్ 6,ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం బి.ఆర్.ఎస్ పార్టీలో భారీగా చేరిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జయరాం తండా (సన్నూర్)గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కి చెందిన సుమారు 200 మంది పార్టీ కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనను వ్యతిరేకించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బి.ఆర్.ఎస్ పార్టీకి మద్దతు ఇస్తాం అని ప్రకటించి, బి. ఆర్ .ఎస్ పార్టీ లో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ఎస్ ఆర్ .ఆర్.ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ ఎం.పీ.పీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్. ఆర్ .ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, మండల పార్టీ నాయకులు చందు రామ్, ఎస్.అర్.అర్.ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, చిల్వేర్ సాయి గౌడ్, కోలా సంపత్, ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, జలగం రవి, ఐత జంపి, పిరని రాజు, గుండె రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురం సీతారామ చంద్రస్వామి ఆలయంలో ఎస్.అర్.అర్.ప్రత్యేక పూజలు



**రాయపర్తి, ఏప్రిల్ 6, ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండాపురం గ్రామంలోస్థానిక నాయకుల వినతి మేరకు శ్రీ రామనవమి సందర్బంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేసి, ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన ఎస్.ఆర్. ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు.పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్ ఫౌండేషన్ ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు మదన్ మోహన్ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, కోలా సంపత్, కిరణ్ స్థానిక నాయకులు అయిన తెరల యాకయ్య, ఎద్దు రమేష్, కొండా యాకయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేసిన జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి

**భూపాలపల్లి బ్యూరో ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద శ్రీరాముని కళ్యాణానికి వచ్చే భక్తుల కోసం ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ ఈవో బిల్లా శ్రీనివాస్ ముఖ్య అతిథిగా వచ్చి రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించరు. ఆయన వెంట దేవస్థానం అర్చకులు తిరునగిరి నవీన్ కుమార్, ఆలయ సిబ్బంది, చింతల వెంకటేశ్వర్లు, అవినాష్, చింతకింది రాజు, చేకూర్తి సందీప్ పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**భూపాలపల్లి బ్యూరో ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) :** మహాదేవపూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించిరు. ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి నేటితో 45 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, 2 ఎంపీ సిట్ల తో మొదలయినా బీజేపీ నేడు దేశం లో వరుసగా 3 వ సారి అధికారం లో ఉందని,అలాగే ప్రపంచ దేశాలు అన్ని ఈ రోజు భారతదేశం వైపు చూస్తున్నాయని దానికి కారణం మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల శ్రీధర్,బీజేపీ నాయకులు కన్నెబోయిన ఐలయ్య, ఆడుప లక్ష్మీనారాయణ,సాగర్ల రవీందర్,పూర్ణచేందర్,నాగుల సాయి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో ఘనంగా సీతారాముల వారి కళ్యాణం

- పాపయ్యపల్లిలో అంగరంగ వైభవంగా కళ్యాణం



**ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి) :** ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఉన్న రామాలయాలతో పాటు హనుమాన్ దేవాలయాల్లో ఆదివారం సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాపయ్యపల్లి గ్రామంలోని గ్రామ వాస్తవ్యులు గ్రామ అభివృద్ధి ప్రదాతలు తూడి రవీందర్ రెడ్డి,తూడి సుఖేందర్ రెడ్డి,తూడి మహేందర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.రమణీయం, కమనీయం శ్రీ సీతారాముల కళ్యాణం అభిజిత్ లగ్న పుష్కరాంశమందు ఆదివారం 12 గంటలకు లోక పావని సీతమ్మ తల్లికి,అయోధ్య ప్రభువు శ్రీరామ చంద్రమూర్తికి బ్రాహ్మణోత్తములైన వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ,భక్తుల శ్రీరామ జయ జయ ధ్వనాల మధ్య శ్రీ సీతారాముల తిరుకళ్యాణ మహోత్సవాన్ని ముత్యాల తలంబ్రాలతో అంగరంగ వైభవంగా అర్చకులు పెళ్లి తంతు నిర్వహించారు.ఆలయ నిర్వాహకులు దేవాలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.భక్తులు కూర్చుని దేవతల కళ్యాణాన్ని కనులారా తిలకించేందుకు చలువ పందిళ్లు ఏర్పాట్లు చేశారు.అవనిలో వెలసిన ఆదర్శ పుణ్య దంపతుల కళ్యాణాన్ని భక్తులు కనులారా వీక్షించి భక్తి పారవశ్యంతో పులకించారు.కళ్యాణం అనంతరం భక్తులకు బెల్లం పానకం,వడపప్పు,పులిహోర,తీర్థప్రసాదాలతో పాటు తాగు నీరు స్వామి వారికి ఓడిబియ్యం సమర్పించారు.వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంగరంగ వైభవంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జై శ్రీరాం జై శ్రీరాం అంటూ శ్రీరామ చంద్రమూర్తికి పట్టాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలంటూ పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం భారతరత్న మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు






**భీమదేవరపల్లి ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి :** భారతరత్న మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అశేషమైన భక్తులు, గ్రామస్థులతో కన్నుల పండువగా రాములోరి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. మాజీ ప్రధాని పివి స్వస్థలం వంగర గ్రామ కైలాస కళ్యాణి క్షేత్రంలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలను నిర్వహించారు. బ్రహ్మశ్రీ వేణుగోపాల శర్మ నేత్రత్వంలో కళ్యాణోత్సవ క్రతువు జరిగింది. వందలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామి వారికి పి.వి.కుటుంబీకుల తరపున పి.వి.మదన్ మోహన్ నూతన వస్త్రాలు బహుకరించారు. అదే విధంగా ముల్కనూరుకు చెందిన వస్త్ర వ్యాపారి చిదురాల అర్జున్ స్వరూప, సురేశ్ కూడ వస్త్రాలు సమర్పించారు.అంతకు ముందు పాత శివాలయం నుండి ఉత్సవ మూర్తులను కైలాస క్షేత్రం వరకు బాజా బజంత్రీల మధ్య తరలించారు. కళ్యాణోత్సవ కార్యక్రమంలో వంగర యస్పై గొల్లపల్లి దివ్య, అర్.వెంకటరెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీరామోజు మొండయ్య, ఒల్లాలరమేశ్, బుచ్చిరెడ్డి, ఊసకోయిల ప్రకాశ్, కుమార స్వామి, బికె లక్ష్మీనారాయణ, కొండల్, తిరుపతి రెడ్డి, మల్లారెడ్డి, జనార్ధన్, పెరుమాల్లరవి, బిజెపి నాయకులు రామోజు శ్రీనివాస్, చంద్రారెడ్డి, కాల్వ సంపత్, అవుల రాజయ్య, మారెం సతీష్, గిన్నారపు కుమార్, అనీల్, సుమన్ పాల్గొన్నారు. కైలాస కళ్యాణి క్షేత్రం యందు జరిగిన శ్రీ రాములవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతి సంవత్సరం కూడా పాల్గొని ఆ శ్రీరామ చంద్రుని యొక్క ఆశీస్సులు పొందడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి భీమదేవరపల్లి మండల బిజెపి అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ తోపాటు సిద్దిపేట జిల్లా కౌన్సిల్ నెంబర్ పైడిపల్లి పృధ్విరాజ్ ,హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, కో కన్వీనర్ వేణుగోపాల్ రావు, అక్కన్నపేట మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.భీమదేవరపల్లి భీమేశ్వర ఆలయంలో ప్రతి సంవత్సరంలో మాదిరి ఈ సంవత్సరం కూడా శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా బిజెపి నాయకులు మాచర్ల కుమార్ స్వామి నేతృత్వంలో కళ్యాణం ఘనంగా నిర్వహించారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం

- అశేషమైన భక్తులు, గ్రామస్థులతో కన్నుల పండువగా రాములోరి కళ్యాణ మహోత్సవం
- ఆలయాలలో భక్తులకు అన్నదానం







**భీమదేవరపల్లి, ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి :** అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవం మండలంలో ఆశేషమైన భక్తులు, గ్రామస్తులతో కన్నుల పండుగ రాములోరి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండలంలోని శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం కొత్తకొండ, మల్లారం, నూతనంగా ముస్తాపూర్ గ్రామంలో, ముల్కనూర్, గట్ల నర్సింగాపూర్, వంగర, కొప్పూరు గద్దల బండ తదితర గ్రామాలలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆయా గ్రామాల నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో గ్రామస్తుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించగా ఆయా గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించారు. భక్తులు ఏర్పాటుచేసిన మహా అన్నదానం కార్యక్రమంలో భక్తులు హాజరై భోజనం చేశారు. మండలంలోని కొత్తకొండ గ్రామంలో వేద పండితులు గుడ్ల అంజయ్య శాస్త్రి, శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ శివాంజనేయ దేవాలయంలో కన్నుల పండువగా రాములోరి కళ్యాణం నిర్వహించగా కళ్లారా చూసి తరించిన రామ భక్తులు. ఈ సందర్భంగా మంద శరత్ చంద్రారెడ్డి సురక్షిత దేవి దంపతులు, కొత్తకొండ మాజీ ఎంపీటీసీ యాట పోలు రాజమణి శ్రీనివాస్, కోతి అరుణ రవీందర్ ,సిద్ధమల్ల అంజలి అశోక్ దంపతులు హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఎర్రం శెట్టి ఉపేందర్ దంపతులు, అంచురి సదానందం దంపతులు,మాజీ ఎంపిటిసి మాడిశెట్టి కుమారస్వామి దంపతులు, అనంతుల సత్యనారాయణ దంపతులు తదితరులు ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. కొత్త కొండ లో హైదరాబాద్కు చెందిన కట్ట రవీందర్ అరుణ, కట్ట వెన్నెల వినోద్ కుమార్ స్వామివారికి వెండి కెరటాలు, అలంకరణ వస్తువులు బహుకరించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో వలభోజు రవీందర్, మాజీ సర్పంచ్ దూడల ప్రమీల సంపత్, గాజుల సతీష్, కంకల సమ్మయ్య, కొంగోంద సమ్మయ్య, జోడు ముంతల వెంకటస్వామి, సిద్ధమల్ల వెంకటేష్, లక్ష్మణ్ నాయక్, తులసియా నాయక్, గుర్రాల భాస్కర్ రెడ్డి, రమేష్, సిద్ధమల్ల రాజమౌళి, ,మంగ కుమార్, కొక్కరకొండ రాజు, చింతరాజు, ఉప్పుల కుమారస్వామి, సూర్యం, ఉప్పుల భద్రయ్య, పోడపర్తి రమేష్, బుర్ర సమ్మయ్య, రంజిత్, మాజీ ఉపసర్పంచ్ సిద్దమల్ల కృష్ణ, దూడల ఎల్లగౌడు, నాగరాజు,బిజెపి మండల పార్టీ నాయకులు పృథ్విరాజ్ గౌడ్, బిజెపి జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, కంకల సదానందం, తదితర భక్తులు పాల్గొన్నారు. హాజరైన భక్తులకు జంపాల రాజేందర్ , సంగీతంతో భక్తులను అలరించారు.. అదేవిధంగా నూతనంగా ముస్తాపూర్ గ్రామంలో గ్రామస్తులు నూతనంగా సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో హాజరైన భక్తులకు పెద్దిరెడ్డి గోపిరెడ్డి అన్నదానం నిర్వహించారు. మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో కావేరి సీడ్స్ అధినేత గుండవరం వనజ భాస్కరరావు ఆధ్వర్యంలో కన్నుల పండుగ గా సీతారామ కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావేరి సీడ్స్ ప్రొడక్షన్ మేనేజర్ పామెరా సుమన్ రావు, మాజీ ఎంపీపీ సంఘ సంపత్ యాదవ్,మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి చంద్రకళ తిరుపతిరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. మల్లారం గ్రామంలో వేద పండితులు రవి శర్మ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవం లో రాజశేఖర్ కళ్యాణం నిర్వహించగా, గోపగాని లింగయ్య అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గూడెల్లి రాజిరెడ్డి, చాడ సత్యనారాయణరెడ్డి, పోచంపల్లి రాజిరెడ్డి, గుండా తిరుపతి, సుభాష్ రెడ్డి, బర్రె రమణారెడ్డి పెద్ది శివకుమార్, పాత పెల్లి సంపత్, ఒద్దుల సంపత్, చింతరాజు, ధర్మారెడ్డి గూడెల్లి, తిరుపతిరెడ్డి, నరేష్ తదితరులు హాజరుకాగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు.

## రమణీయం, కమనీయం శ్రీ సీతారాముల కళ్యాణం





**వెంకటాపురం, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలవద్ద గల శ్రీరామ కళ్యాణ మండపంలో,అలాగే బెస్తగూడెం గ్రామంలోని రామాలయంలో,మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో చైత్రశుద్ధ నవమి పర్వదినాన అభిజిత్ లగ్న పుష్కరాంశమందు ఆదివారం12 గంటలకు లోక పావని సీతమ్మ తల్లికి,అయోధ్య ప్రభువు శ్రీరామచంద్రమూర్తికి బ్రాహ్మణోత్తములైన వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ,భక్తుల శ్రీరామ జయ జయ ధ్వనాల మధ్య శ్రీ సీతారాముల తిరు కళ్యాణ మహోత్సవాన్ని ముత్యాల తలంబ్రాలతో అంగరంగ వైభవంగా అర్చకులు పెళ్లి తంతు నిర్వహించారు.ఆలయ నిర్వాహకులు దేవాలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులు కూర్చుని దేవతల కళ్యాణాన్ని కనులారా తిలకించేందుకు చలువ పందిళ్లు ఏర్పాట్లు చేశారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు,పట్టణ పుర ప్రముఖులతో రామ మందిరాలు కిటకిటలాడాయి. అవనిలో వెలసిన ఆదర్శ పుణ్య దంపతుల కళ్యాణాన్ని భక్తులు కనులారా వీక్షించి భక్తి పరవశంతో పులకించారు.కళ్యాణం అనంతరం భక్తులకు బెల్లం పానకం, వడపప్పు, పులిహోర, తీర్థప్రసాదాలతో పాటు తాగునీరు,భోజన వసతి కల్పించారు.

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మహాముత్తారం, ఏప్రిల్ 6. ప్రజాజ్యోతి :** బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ మండల అధ్యక్షుడు పూర్ణచం దర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. పార్టీ స్థాపించిన రోజు నుండి కార్యకర్తలుగా ఉన్న వారు జెండా ఆవిష్కరణ చేశారు. బీజేపీ కార్యకర్తలకు ప్రజా ప్రతినిధులకు నాయకులకు మరియు బీజేపీ పార్టీని ఆదరిస్తున్న ప్రజానీకానికి ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు.రెండు ఎంపీ సీట్ల నుండి మొదలైన పార్టీ ప్రస్థానం ఈ రోజు 303 వరకు చేరుకుందని తెలిపారు.దానికి కారణం కార్యకర్తలు పార్టీ వ్యవస్థాపకులు ఇదే స్ఫూర్తితో తెలంగాణలో కూడా రాబోయే రోజుల్లో అధికారం ఛేజిక్కించుకునే విదంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళ అధ్యక్షురాలు కవిత సీనియర్ నాయకులు పిల్లమరి సంపత్,అజ్మీరా నవీన్ నాయక్,కల్వచర్ల రాజు,సారయ్య బీజేపీ నాయకులు సిల్వరాజు ఉదయ్,నరేష్, కిరణ్,నాగేష్ రాజేష్ శ్రీకాంత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు



**హసన్ పర్తి, ఏప్రిల్-06 (ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండలం వంగపహాడ్ గ్రామం లోని శ్రీ సాకేత రామాలయం నందు అంగరంగ వైభోగంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు. తొలుత ఎమ్మెల్యే ను గ్రామస్తులు శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.కష్టసుఖాలను సమదృష్టితో చూడగలిగే స్థిత ప్రజ్ఞత, కర్తవ్య పాలన, ధర్మనిరతి మూర్తీభవించిన శ్రీరాముని చల్లని దీవెనలు రాష్ట్ర మరియు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల మీద ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో టీపీసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, సీనియర్ నాయకులు కమ్మగొని ప్రభాకర్ గౌడ్, పోలపల్లి బుచ్చిరెడ్డి, ఆలయ చైర్మన్ పొలం అనిల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బానోతు కల్పన – సింగి లాల్, డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, పిఎసిఎస్ చైర్మన్ మెరుగు రాజేష్, డివిజన్, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి, యువతికి తీవ్ర గాయాలు

**హసన్ పర్తి, ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి కేంద్రంలో నల్లగట్టు గుట్ట





సమీపంలో టాటా ఏస్ గూడ్స్ వాహనం ఢీకొనగా ద్విచక్ర వాహనం పై వెళున్న ఎస్ ఆర్ కాలేజీ కి చెందిన విద్యార్థులు రమటెంకి ఉదయ్ మరియు రామశెట్టి రజిత కు తీవ్రగాయాలు కాగా సమాచారం అందుకున్న 108 అంబులెన్సు సిబ్బంది ఈయంటి నరేష్, పైలట్ ఓదెలు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను యంజియం ఆసుపత్రి కి చేర్చారు. చేరుకున్న కొద్ది సేపటికి రామటెంకి ఉదయ్ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.రామశెట్టి రజిత తీవ్ర గాయలతో చికిత్స పొందుతుంది. హసన్ పర్తి పోలీసులు జరిగిన సంఘటన పై విచారణ చేపట్టారు.

## రాములోరి కళ్యాణంలో పాల్గొన్న హసన్ పర్తి కాంగ్రెస్ నాయకులు



**హసన్ పర్తి, ఏప్రిల్-06(ప్రజాజ్యోతి):** నక్కలపల్లి గ్రామంలో సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న టిపిసిసి ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య,రావుల రాంబాబు, బొడ్డు ప్రసాద్, మన్నె బాబురావు, బన్నప్రభాకర్, ఉసిల్ల నరసింహారావు, ఉసిల్ల మల్లయ్య,పాకనాటి రవి, ఉసిల్ల కుమార్,ఉసిల్ల రామచందర్, ఉసిల్ల సుధాకర్ ఉసిల్ల ప్రభాకర్, కిరణ్ మహేష్, ఐలయ్య, రావుల కర్ణాకర్, టి శివ, దుబాసి రాజబాబు,మన్నే సాంబయ్య తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.


## ఘనంగా భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం



**వెంకటాపురం, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణలు చేయడం జరిగింది.మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న పార్టీ దిమ్మ వద్ద సీనియర్ నాయకులు సంక వేమ సుందర్,జిల్లా కార్యదర్శి అట్లూరి రఘురాం చేతుల మీదుగా పతాకావిష్కరణ చేయడం జరిగింది.అనంతరం మాజీ ప్రధానమంత్రి దివంగత నేత అటల్ బిహారీ వాజ్ పేయి హయాం నుండి నేటి వరకు వెంకటాపురం మండలంలో బిజెపి పార్టీకి సీనియర్ కార్యకర్తగా ఉన్న సంక వేమ సుందర్ ను నాయకులు,కార్యకర్తలు పట్టు శాలువాతో ఘనంగా సన్మానించారు.మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లె సునీల్,మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్,సీనియర్ నాయకులు మోదాల సంతోష్ కుమార్,బీజేవైఎం అధ్యక్షుడు నోముల శ్రీ కిషన్,ఉపాధ్యక్షుడు చిట్టెం ఈశ్వరరావు,బూత్ అధ్యక్షుడు తాడేటి జయరాం,కిసాన్ మోర్చా అధ్యక్షుడు తోట సతీష్,కుంజ నరేందర్,చిట్టెం మురళి,కోగిల శీను,మట్టి రమేష్,నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## రంగశాయిపేటలో బిజెపి 46వ వ్యవస్థాపక దినోత్సవం

- బిజెపి పార్టీ జెండాను ఎగురవేసిన కొల్లూరి యోగానంద్



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ 46వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆదివారం నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేట నెహ్రూ బొడ్రాయి కూడలి వద్ద బిజెపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగురవేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ బిజెపి రాష్ట్ర నాయకులు కొల్లూరి యోగానంద్ హాజరై పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా యోగానంద్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశ అభివృద్ధే ధ్యేయంగా స్థాపితమై, ప్రజా సంక్షేమం, దేశ నిర్మాణం కోసం కోట్లాది కార్యకర్తల నమ్మకంతో ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో భారతదేశం ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశాలలో ఒకటిగా నిలిచిందని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధి కోసం కష్టపడుతున్న బీజేపీ నాయకులకు, కార్యకర్తలందరికీ బిజెపి వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కందగట్ల సారంగపాణి, శేర్ల అనిల్ కుమార్, దూడె పరమేష్, మంద బాబురావు, గుండు రాజు, కొంగొండి శ్రీను, దుబ్యాల అశోక్, ఆవునూరి వంశీ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లాహ్.. అంటూ వెలిగేత్తే చోట... రాములోరికి ప్రసాదాల తయారీ

- సర్వమత సౌభ్రాతుత్వానికి ప్రతీకగా ఉట్లపల్లి మజీద్
- ముస్లింల గొప్పమనసుకు ఫిదా అయిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్
- వారితో కలిసి వంట చేసి, పంపిణీ చేసిన వైనం

మిర్యాలగూడ, ఏప్రిల్ 06,( ప్రజాజ్యోతి ):
మేము అల్లాహ్ అంటాం... మీరు జై శ్రీరామ్ అంటారు... పిలుపు ఏదైనా.. భగవంతుడు ఒక్కడే...మతం కంటే మానవత్వం, సౌభ్రాత్రుత్వం, సాటివారి పట్ల





ప్రేమ, అభిమానం, గౌరవం గొప్పవని నిరూపించారు మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి కి చెందిన ముస్లిం సోదరులు. శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని ఆదివారం స్థానిక మస్జీదులో భక్తులకు పంపిణీ చేసేందుకు ముస్లింలు ప్రసాదాలను స్వయంగా వండి వార్చారు... వారి పరమత సహనం సౌభ్రాతృత్వానికి ఫిదా అయిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) గ్రామానికి చేరుకుని వారితో పాటు చేయి చేయి కలిపి వంట వండి ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ తమ తమ మతాచారాలను ఆచరిస్తూనే ఇతర మతాలను గౌరవించే గొప్ప సాంప్రదాయం మనదేశానికే సాధ్యమన్నారు. భిన్నత్వంలో ఏకత్వంగా పరమత సహనం పాటిస్తూ ఒకరి పర్వదినాలప్పుడు మరొక మతం వారు ప్రసాదాలను అందజేయటం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా ఉట్లపల్లి ముస్లింలను పేరుపేరునా అభినందించారు. ఇలాంటి స్నేహపూర్వక సంబంధాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని కోరారు. మతాలు వేరైనా మనమంతా మానవులమని, మతం కంటే మానవత్వం గొప్పదనిగుర్తించుకోవాలన్నారు. అలా ఒకరిని ఒకరు గౌరవించుకున్నప్పుడే దేశంలో ఐకమత్యం, సౌభ్రాత్రుత్వం వెల్లువిరుస్తుందన్నారు. దేశం సుభిక్షంగా ఉంటేనే ప్రతి ఒక్కరూ అభివృద్ధి సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం.. కమనీయం...

నాంపల్లి,ఏప్రిల్,06(ప్రజా జ్యోతి):
మండలంలోని గట్లమల్లేపల్లి ,కేతపల్లి,పసునూరు, దామెర, తుమ్మలపల్లి, నాంపల్లి



పట్టణంలో వివిధ గ్రామాలలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా వేద పండితులు మంత్రోచ్ఛారణల నడుమ శాస్త్రోకంగా దాదాపు రెండు గంటల పాటు శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం కనుల విందుగా... కమనీయంగా నిర్వహించారు. పలువురు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులు ఉదయం నుంచి ఉపవాస దీక్షల, భక్తిశ్రద్ధలతో స్వామివారి కల్యాణోత్సవం ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో భాగంగా తుమ్మలపల్లిలో కోలాటం నృత్యం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ కోరికలు తీర్చాలని ప్రార్థించి, ఆశీర్వాదాలు పొందారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బహదూర్ పేట బీరప్ప గుడికి నూతన పూజారి గా కుళ్ళ సిద్దులు (బయ్యా) ఎంపిక

ఆలేరు, ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి):
ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామంలోని బీరప్ప గుడి ఆవరణంలో ఆదివారం జరిగిన కురుమల కులస్తుల సమావేశంలో నూతన పూజారిని ఎన్నుకున్నారు. ఈ




సందర్భంగా కుళ్ళ సిద్దులు (బయ్యా) గారిని ఏకగ్రీవంగా నూతన పూజారి గా ఎంపిక చేశారు. ఎన్నిక అనంతరం కురుమ సంఘం సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ కుళ్ళ సిద్దులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో సంతోష వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మాజి పూజారి కుళ్ళ సత్తయ్య, సాయిలు, మల్లయ్య, రాంనర్సయ్య, బుచ్చయ్య, సత్తయ్య, వెంకటేష్, సిద్దులు, జహంగీర్, భాస్కర్, శ్రీనివాస్, మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి ఆశీస్సులతో రాష్ట్ర సుభిక్షంగా ఉండాలి

### -నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం
### -నిడమనూరులో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు..

నిడమనూరు, ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి) :
నిడమానూరు మండలంలో వివిధ గ్రామాల్లో శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం రామాలయాలలు భక్తులతో కిటకిటలాడాయి



. ఈ సందర్భంగా మండలంలోని రాజన్నగూడెం,శాఖా పురం,పార్వతీపురం, తుమ్మడం, నిడమనూరు సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు పాల్గోని పండితుల వద్ద నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం ఆశీర్వాదం తీసుకోని సీతారామచంద్ర స్వామికి ప్రత్యేక పూజలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండలాల్లో,గ్రామాల్లో ప్రజలందరూ ఆ సీతారాముల వారి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నారు .పాడిపంటలతో రైతులు ఆనందంగా వర్ధిల్లాలని అందుకే ప్రత్యేక పూజలు నిర్వహించాలని తెలిపారు. పలు గ్రామాలల్లో ఆలయ కమిటీ వారు చైర్మన్ అంకతి సత్యం ను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా స్వామి వారి దివ్వెనలు నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని చైర్మన్ అంకతి సత్యం కోరారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో భక్తులు సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యుత్ కార్యదర్శి యడవెల్లి వల్లభ్ రెడ్డి,ముప్పారం వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ యడవెల్లి విజయ్ కుమార్ ,మాజీ జెడ్పీటిసి రామేశ్వరి మట్టారెడ్డి, ఉట్కూరు మాజీ సర్పంచ్ విజయ్, ముంగి శివమారయ్య,కేశబోయిన జానయ్యగౌడ్,మేరెడ్డి వెంకట్ రెడ్డి,మేరెడ్డి విక్రమ్ రెడ్డి,మేరెడ్డీ వెంకట్ రాహుల్, చర్కశంకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేరెడ్డి ధర్మా రెడ్డి, జైపాల్ రెడ్డి , రాజన్న గూడెం మాజీ ఎంపిటిసి మజ్జిగపు లక్ష్మీ వెంకట్ రెడ్డి,మజ్జిగపు దయాకర్ రెడ్డి,మండలి రవి,జంగిలి నర్సింహ దంపతులు,జంగిలి జంగిలి కోటయ్య దంపతులు,జంగిలి గంగరాజు దంపతులు,వివిధ గ్రామస్థులు మేరెడ్డి వెంకటరమణ ,పూజారీ మోహన్ శర్మ, శ్రీనివాస్ శర్మ,కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు,తదితరులు ,పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రాములోరి కల్యాణం

కోదాడ టౌన్ ,ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి):
అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణోత్సవాన్ని ఆదివారం కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం లో ఘనంగా నిర్వహించారు.



పలు కల్యాణోత్సవాల్లో ముఖ్య అతిథిగా హాజరైన కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు మాట్లాడుతూ శ్రీరాముని సిద్ధాంతాలైన ఏకపత్నీ వ్రతం, తల్లిదండ్రుల మాటలను శిరసావహించడం, ప్రజలను కన్నబిడ్డల్లా చూసుకోవడం తదితర మంచి గుణాలను పాటిస్తూ సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని అన్నారు. శ్రీరంగాపురం, తదితర గ్రామాల్లో జరిగిన కల్యాణోత్సవాల్లో అన్నదానాలు, పులిహొర పంపిణీ, పానకం తదితర ప్రసాదాలు భక్తులకు అందించారు. శ్రీరంగాపురం దేవాలయ ఛైర్మన్ కుర్రి గోపయ్య, వైస్ ఛైర్మన్లు చిత్తలూరి వెంకటేశ్వర్లు, శిరం శెట్టి వెంకటేశ్వర్లు, వంగవీటి శ్రీనివాసరావు, అవిరె వెంకటేశ్వర్లు, మల్లు నాగిరెడ్డి, లింగయ్య, చంద్రయ్య, బొలిశెట్టి రాము, వెంకటనారాయణ, వేమూరి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి):
సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఆదివారం శ్రీరామనవమి పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణాన్ని దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ



ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలకు పట్టు వస్త్రములు అలంకరింపజేసి శాస్త్రోక్తంగా మాంగల్య దారణ తంతును ఘనంగా నిర్వహించారు.అనంతరం బాలెంల కు చెందిన భక్తుడు గోటితో తీసిన బియ్యాన్ని తలంబ్రాలుగా పోశారు.మహిళలు పెద్ద ఎత్తున ఈ కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు.వివాహం కాని వారికి శీఘ్రముగా కళ్యాణం జరుగుటకు కళ్యాణ కంకణాలు అందజేశారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మ0డ్ల పల్లి మురళీధర్ కోశాధికారి పాలవరపు రామమూర్తి ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్ అన్నదానం నిర్వాహకులు దేవర శెట్టి



సోమయ్య,బ్రాహ్మ0డ్ల పల్లి దేవి దత్తు ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు,బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య,ముదిరెడ్డి లింగారెడ్డి,నూక ముత్యాలమ్మ,బ్రాహ్మ0డ్ల పల్లి నాగమణి,కక్కిరేణి పద్మ, కర్నాటి సూర్య కళ,మహంకాళి కవిత,ముదిరెడ్డి ప్రభావతి,బచ్చు నీరజ,చిల్వ అశ్విని కుమార్,సోమశేఖర్,ఓరుగంటి కనక రత్నం,ఓరుగంటి జగదీశ్వరి,దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగా సీతారాముల కల్యాణోత్సవం

### జైశ్రీరామ్ నామస్మరణతో మారుబోగిన కళ్యాణోత్సవ ప్రాంగణం

కోదాడ టౌన్, ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి):
కోదాడలో ప్రధాన దేవాలయ మైనటువంటి కోదండ రామస్వామి



ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం ఘనంగా జరిపారు. మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న కోదండ రామాలయ కళ్యాణం ప్రాంగణం నందు సీతారాముల కళ్యాణోత్సవం కనుల పండువగ నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన ఉత్సవ విగ్రహాలను ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగయ్య నాలుగవతరమైన నాగు బండి రఘురామ్,సాయి ఆశ్రిత దంపతుల ఆధ్వర్యంలో స్వామివార్లను ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ అర్చకులు, వేద పండితులు స్వామివార్ల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, జిల్లా




గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ కమిషనర్ రమాదేవిలు స్వామివారి కల్యాణోత్సవం లో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త నాగు బండి రంగా వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి దేవాలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన పానకం, తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## కార్మికుల హక్కుల కోసమే సిఐటియు పోరాటం

### - బీటీ రణదీవ్ వర్ధంతి సభలో డబ్బికార్ మల్లేష్

మిర్యాలగూడ, ఏప్రిల్ 06,( ప్రజాజ్యోతి ):
కార్మికుల హక్కుల కోసం సిఐటియుపోరాడుతున్నదని సిఐటియు రాష్ట్రకౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ అన్నారు. బిటి రణదీవ్ 35 వర్ధంతి సందర్భంగా ఆది వారం పట్టణంలోని సివిల్ సప్లైగోదాం వద్ద రణదివ్ చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక ఉద్యమ నాయకుడుగా, సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షుడిగా బీటీ రణధీవ్ కార్మికుల కోసం అనేక ఉద్యమాలు చేశారని కొనియాడారు. కార్మికులు ఐక్యంగా ఉండి సంఘంగా ఏర్పాటు చేసుకొని తమ హక్కుల కోసం ఉద్యమించాలన్నారు.ఎనిమిది గంటల పని దినం, శ్రమకు తగ్గ వేతనం, 50 కేజీల బరువు,కార్మికులసంక్షేమం కోసం అనేక చట్టాలు తీసుకురావడంలో ఆయన ఎంతో కృషి చేశారన్నారు. కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు అనేక సంక్షేమ పథకాలు తీసుకు వచ్చేందుకు ప్రభుత్వ%శీ% పై ఒత్తిడితీసుకొచ్చారన్నారు. కార్మికుల కోసమే సిఐటి యు పనిచేస్తుందని కార్మి కులందరూ సిఐటియూ కు అండగానిలవాలనికోరారు. కార్మికులు ఐక్యంగా ఉండి హక్కుల కోసం ఉద్యమిం చాలని కోరారు. బీటి రణదివ్ ఆశయ సాధన కోసం



కార్మికులు ఉద్యమా లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి,సిఐటియు జిల్లా నాయకులు గుణగంటి రామచంద్రన్, సిపిఎం మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, హమాలి వర్కర్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, బాణాల అంజన్ రావు, బాలయ్య, కోల వెంకటే శ్వర్లు, బాలకృష్ణ, మట్ట య్య, అంజయ్య, రమేష్, సైదులు తదితరులు పాల్గొ న్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఆలేరు, ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి):
భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆలేరు మండలం టంగుటూరు, కొలనుపాక గ్రామంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన, 45 సంవత్సరాలుగా బీజేపీ పార్టీ పేద ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశములో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబడుతున్నాయి. పేదలకు మేలు చేయడంలో మోదీ



ప్రభుత్వం ముందు వరుసలో ఉంది అన్నారు.అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, తెలంగాణ అభివృద్ధి బీజేపీ చేతిలోనే సాధ్యమని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలంటూ పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటి కారికృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బోగ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి తెరల శంకర్, మండల ఉపాధ్యక్షుడు మాసాపేట రాజు, నాయకులు అంకం రాజు, మిట్టపల్లి భాస్కర్, తెరల నరసింహులు, వడ్డేపల్లి కిషన్, ఆవునురి సాయినాథ్, సందీప్, ముదిగొండ సత్యనారాయణ, జూకంటి రవి, చింతకింది నాగరాజు, కట్ట అమరేందర్ రెడ్డి, శ్యామల శ్రీకాంత్, సిహెచ్ అనిల్, ఎలగందుల నాగరాజు, గౌతమ్, ఋషి, నీల అభిలాష్, జూకంటి స్వామి, చొప్పరి శేఖర్, కిషోర్, దూడల నాగేష్, జన్నె మైపాల్, దూడల ఎలేందర్, దూడల క్రాంతి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## శాయిగూడెంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఆలేరు, ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి):
భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం ఆలేరు మండలం శాయిగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బైరి మహేందర్ గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పేదల అభివృద్ధికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. పార్టీని గ్రామ స్థాయిలో బలపరచడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలంటూ పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో శాయిగూడెం మాజీ వార్డ్ మెంబర్ బైరి నర్సయ్య గౌడ్, గ్రామ ప్రధాన కార్యదర్శి కుండె గణేష్, బీజేవైఎం



అధ్యక్షుడు చింతకింది శ్రీధర్, గ్రామ కార్యదర్శి ప్యారపు శివకుమార్, బీమగాని సంపత్, బుగ్గ మల్లేష్, లవన్ కుమార్, రాజు, కట్టగొమ్ముల మధుకర్ రెడ్డి, దినేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలేరు పట్టణంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఆలేరు, ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి):
భారతీయ జనతా పార్టీ (బిజెపి)ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆలేరు పట్టణంలోని బీజేపీ కార్యాలయం ఎదుట పార్టీ జెండా ఆవిష్కరణ




కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షులు నంద గంగేష్ గారి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు వడ్డెమాను నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు బడుగు జహంగీర్, జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ, జిల్లా నాయకులు సముద్రాల శ్రీనివాస్, మల్రెడ్డి నరసింహారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కమిటీకారి కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి కళ్లెం రాజు గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు కుడికాల మురళి, కిసాన్ మోర్చా అధ్యక్షులు పూల హనుమంతు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు సుక్కరాజు, పట్టణ నాయకులు అయిలి సందీప్ గౌడ్, తోట ప్రశాంత్, జూకంటి సంపత్, కటకం వెంకటేష్, ఎలుగల వెంకటేష్, పరమణి స్వామి, కనికరం వాసు, సీనియర్ నాయకులు ఎలగందుల సురేష్, కొమురయ్య, పస్తాం ఆంజనేయులు, పాశికంటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతా రాముల కల్యాణ మహోత్సవం

కోదాడ టౌన్, ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి):
శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కోదాడ మండల పరిదిలోని పలు గ్రామాలల్లో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా



నిర్వహించారు. మండల పరిధిలోనీ రెడ్లకుంట లో గల రామాలయంలో మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు కల్యాణ మహోత్సవం లో ముఖ్యఅతిదులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సాదినేని లీలా అప్పారావు, ఎర్నేని బాబు,మల్లెల పుల్లయ్య, కనగాల నాగేశ్వరావు, మల్లెల బ్రహ్మయ్య వేమూరి విద్య సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలను ప్రారంభించిన ఏఎస్పీ

మాచారెడ్డి ప్రజాజ్యోతి ఏప్రిల్ 6..మాచారెడ్డి చౌరస్తా లో కొత్తగా ఏర్పాటు చేసిన సి సి కెమెరాలను కామారెడ్డి ఎఎస్పీ చైతన్య రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎఎస్పీ మాట్లాడుతూ



మాచారెడ్డి, పాల్వంచ మండల ప్రజలకు సీసీ కెమెరాల అవసరాలను తెలియజేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి సహకరించిన మాచారెడ్డి చౌరస్తా లోని షాప్స్ యజమానులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మండల ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ఆర్థిక సహాయం అందజేత

### జెడ్పీటీసీ నారెడ్డి మోహన్ రెడ్డి



రామారెడ్డి ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని ఉభయ ఆలయాలలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం కు మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని 5010/- నగదు ను అందజేశారు.కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గి రెడ్డి మహేందర్ రెడ్డి, ఆలయ చైర్మన్ రంగు రవీందర్ గౌడ్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గాండ్ల నర్సింలు, అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



రామారెడ్డి ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) రామారెడ్డి గ్రామంలోని సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగ కళ్యాణానికి హాజరైన భక్తులకు వేసవి దాహార్తిని తీర్చేందుకు వివేకానంద ట్రస్ట్ సభ్యులు భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నరేష్, ఆలయ కమిటీ చైర్మన్ రంగు రవీందర్ గౌడ్,అలాగే వివేకానంద ట్రస్టు సభ్యులు పాల్గొనడం జరిగింది.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం





ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ బీ ర్కూర్ ఎప్రిల్ 06 శ్రీరామ నవమి సందర్భంగా శ్రీరామ నవమి కళ్యాణాన్ని పరిష్కరించుకుని బీర్కూరు మండలంలోని బైరాపూర్ గ్రామంలో రుక్మిణి విఠలేశ్వర ఆలయంలో జరిగిన సీతారాముల కళ్యాణంలో మాజీ జెడ్పిటిసి ద్రోణావల్లి సతీష్ లక్ష్మి దంపతులు పాల్గొని వేదమంత్రాల సాక్షిగా భక్తుల సమక్షంలో వేద పండితుల మధ్య అంగ రంగ వైభవంగా సీతారాముల కళ్యాణం చూడ ముచ్చటగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కళ్యాణాన్ని తిలకించారు అనంతరం మహన్నదానంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ మహిళ కనిపిస్తే చెప్పండి



కామారెడ్డి టౌన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 06 కామారెడ్డి పట్టణంలోని గొల్లవాడకు చెందిన కొత్తూరి లక్ష్మీ అదృశ్యమైనట్లు కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ నెల 5న ఉదయం లక్ష్మీ ఇంట్లో నుంచి బయటకు వెళ్లి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పలు ప్రాంతాలలో గాలించారు. ఆచూకీ లభించకపోవడంతో లక్ష్మీ భర్త సంపత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## కనీస నిబంధనలు పాటించని బిక్నూర్ టోల్ ప్లాజా మేనేజర్, సిబ్బంది

– ఎవరైనా సరే డబ్బులు వసూలు చేయడమే వారి లక్ష్యం – లోకల్ నాన్లోకల్‌తో సంబంధం లేదు

– విలేకరులైన సరే డబ్బులు చెల్లించాల్సిందే – ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 6. కామారెడ్డి జిల్లా కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న బిక్నూర్ టోల్ ప్లాజా మేనేజర్ తో పాటు సిబ్బందికి ఇంగిత జ్ఞానం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఎవరి వద్ద టోల్ ప్లాజా డబ్బులు వసూలు చేయాలో ఎవరి వద్ద చేయకూడదు తెలియదా లేకపోతే తెలిసే వసూలు చేస్తున్నారా అనుమానాలను సైతం స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు స్థానికులు ఈ గ్రామం నుండి ఆ గ్రామానికి ఆ గ్రామంలో నుండి ఈ గ్రామానికి వెళుతూ వస్తూ ఉంటారు. వెళ్లిన ప్రతిసారి టోల్ ప్లాజాలో డబ్బులు చెల్లించాలంటే నెలకు సుమారు అయిదారువేల వరకు వీరికే అవుతుందని పలువురు పేర్కొంటున్నారు.

**20 కిలోమీటర్ల వరకు టోల్ ప్లాజాకు డబ్బులు చెల్లించవలసిన అవసరం లేదు.**

నేషనల్ హైవే అథారిటీ రూల్స్ ప్రకారం 20 కిలోమీటర్ల వరకు ఉన్న స్థానికులు ఎవరైనా సరే టోల్ ప్లాజా లో డబ్బులు కట్టవలసిన అవసరం లేదని నేషనల్ హైవే అథారిటీ లో రూల్స్ ఉన్నప్పటికీ 20 కిలోమీటర్లు ఉన్న ఐదు కిలోమీటర్ల లోపల ఉన్నవారు సైతం టోల్ ప్లాజాలో డబ్బులు చెల్లించాలని బిక్నూర్ టోల్ ప్లాజా సిబ్బంది స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనీ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విలేకరి అయిన డబ్బులు చెల్లించాల్సిందే అంటున్న టోల్ ప్లాజా మేనేజర్, సిబ్బంది ప్రతిరోజు జిల్లా విలేకరులు వివిధ వార్తల సేకరణకు జిల్లాలో ప్రతి మండలానికి తిరుగుతూ ఉంటారు. అందులో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రం నుండి బిక్నూరు మండల కేంద్రానికి వెళ్లాలన్న, ఆ మండలంలోని ఏ గ్రామానికి వెళ్లాలన్న ఈ టోల్ ప్లాజా దాటి వెళ్లవలసిందే టోల్ ప్లాజా సిబ్బంది మాత్రం వెళ్ళిన ప్రతిసారి డబ్బులు చెల్లించాల్సిందేనని విలేకరులని సైతం ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ పలువురు విలేకరులు పేర్కొంటున్నారు. గతంలో ఉన్న టోల్ ప్లాజా యజమానులు స్థానికులకు, జిల్లా రిపోర్టర్లకు టోల్ ప్లాజా వద్ద డబ్బులు తీసుకునేవారు కాదు, టోల్ ప్లాజా సిబ్బంది ఎప్పుడైతే మారారో అప్పటినుండి స్థానికులకు, రిపోర్టర్లకు వారి వ్యవహారం తలనొప్పిగా మారింది. తాము ప్రతినిత్యం ప్రయాణిస్తున్నాం అన్న వారు వీరి మాటను లెక్కచేయడం లేదు. దీంతో డబ్బులు చెల్లించవలసి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి టోల్ ప్లాజా యజమానులకు పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం







నాగిరెడ్డిపేట్, ఏప్రిల్ 6( ప్రజాజ్యోతి): కన్నుల పండువగా వేద పండితుల మధ్య భక్తిశ్రద్ధలతో శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణం మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని గోపాల్ పేట్,తాండూర్ గ్రామంలోని రామాలయాల్లో సీతారాముల కళ్యాణం మహోత్సవం ఆలయ ధర్మ కర్తలు మొలుగు అంజయ్య, కొమ్మ శ్రీనివాస్, కొమ్మ దత్తయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీతా లక్ష్మణ సమేతుడైన శ్రీ రామచంద్ర మూర్తి ఉత్సవమూర్తులను పల్లకిలో డీజే సప్పుళ్ల మధ్య,భక్తుల రామ నామ కీర్తనలతో,ప్రధాన వీధుల గుండా ఊరేగించి రామాలయంలో శ్రీ సీతారాములను కొలువు తీసారు. 12:20 గంటలకు శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. భక్తలు అధిక సంఖ్యలో రావడంతో రామాలయాలు రామనామ స్మరణలతో దద్దరిల్లిపోయింది. సీతారాముల కళ్యాణాన్ని తిలకించడానికి భక్తులు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. భక్తులందరికీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని, వారి కుటుంబాలను చల్లగా చూడాలని భక్తులు వేడుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ 42వ ఆవిర్భావ దినోత్సవం బీజేపీ జెండా ఎగరవేసిన బాన్సువాడ ఇన్చార్జ్ ఎండల లక్ష్మీనారాయణ




బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 06. భారతీయ జనతా పార్టీ బాన్సువాడ పార్టీ కార్యాలయంలో ఆదివారం నాడు బిజెపి 42వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో బిజెపి జెండా ఎగరడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6వ తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం జరిగింది.నాటి నుండి నేటి వరకు Nation First - Party Second- Self Last అనే నినాదంతో ముందుకు వె%ఀ%ళ్ళుతూ అంత్యోదయ సిద్ధాంతాన్ని ఆధారంగా పనిచేస్తూ పార్టీ 2 ఎంపీ సీట్లతో ప్రారంభమై నేడు 15 రాష్ట్రాలలో అధికారంలో ఉన్నామంటే కోట్లలాది మంది కార్యకర్తల నిబద్ధత జాతీయభావం కారణంగా పార్టీకోసం తమ జీవితాలను త్యాగం చేసిన నాయకులు మరియు కార్యకర్తలందరినీ స్మరణ చేసుకుంటూ కార్యకర్తలందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ మాజీ అసెంబ్లీ కన్వీన ర్ చీదర్ సాయిలు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ బిజెపి సీనియర్ నాయకులు ర్యాల మోహన్ రెడ్డి బునపురం విఠల్ రెడ్డి కొనల గంగారెడ్డి చిరంజీవి పాశం భాస్కర్ రెడ్డి శ్రీకాంత్ అశ్విన్ భూమేష్ సాయి సిద్ధార్థ రామకృష్ణ కొండని గంగారం శంకర్ సిద్ది బాలరాజ్ సుధాకర్ గుడుగుట్ల అనిల్ సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీజీవీపీ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కోచింగ్ ప్రారంభం




కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 6. కామారెడ్డి జిల్లా కేంద్రంలో టీజీవీపి ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ ను ప్రారంభించినట్లు జిల్లా అధ్యక్షుడు గంధం సంజయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి పరిషత్ ( టిజివిపి ) కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ ఫ్రీ కోచింగ్ సెంటర్ కామారెడ్డి పట్టణంలో ఉన్నటువంటి సందీపని ఇంటర్మీడియట్ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ గడువు 07/04/2025 నుండి 10/04/2025 వరకు ఉంటుందని రిజిస్ట్రేషన్ ఫీజు 250 రూపాయలన్నారు. ఈ యొక్క అవకాశాన్ని పదవ తరగతి పూర్తి చేసుకున్న ప్రతి ఒక్క విద్యార్థి యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరుతున్నాం. మరింత సమాచారం కోసం సెల్, నెంబర్ 9381692262, 9390628067, 6301040952 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి నియోజవర్గం ఇంచార్జ్ సమీర్, యోగేష్, నరేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.ఖు

## పదవ స్థానంలో నిలిచిన కామారెడ్డి ఎమ్మెల్యే

కామారెడ్డి రూరల్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 06 తెలంగాణ రాష్ట్రంలో పీపుల్స్



పల్స్ నిర్వహించిన సర్వేలో టాప్ 10 ఎమ్మెల్యేలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి పదవ స్థానం సంపాదించుకున్నారు. పీపుల్స్ పల్స్ సంస్థ సౌత్ ఫస్ట్ వెబ్ ద్వారా మార్చి 28 నుండి ఏప్రిల్ 3 వరకు 15 నెలల కాలంలో ఎమ్మెల్యేల పనితీరుపై సర్వే నిర్వహించారు. ఇందులో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి పదవ స్థానంలో నిలిచారు. నియోజవర్గంలోని 450 నుండి 500 శాంపిల్ సేకరించమని సంస్థ శనివారం తెలిపింది.

## లింగాపూర్‌లో ఘనంగా ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

కామారెడ్డి రూరల్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 06 కామారెడ్డి జిల్లా లింగాపూర్ గ్రామంలో ఆదివారం శ్రీ రామనవమి సందర్భంగా పుర వీధుల్లో



సీతారాముల వారి ఉత్సవ విగ్రహాలతో డప్పు చప్పుళ్ళు, కోలాటాలు, భజనలు చేస్తూ దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు. హనుమాన్ మాలదారులు ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో నారాయణ, తెలు ఆంజనేయులు, శ్రీనివాస్, అంజిరెడ్డి, పటేల్ నర్సింలు, బండారు. యదన్న, రాంరెడ్డి, రాజారెడ్డి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నాగిరెడ్డిపేట్, ఏప్రిల్ 6( ప్రజాజ్యోతి):నాగిరెడ్డిపేట్ మండలంలోని గోపాల్ పేట్ గ్రామానికి చెందిన కొంటూరి విజయలక్ష్మి,ఓడ్డే దుర్గవ్వకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 26 వేల 600 రూపాయల చెక్కులను



ఆదివారం బాధితులకు గోపాల్ పేట్ గ్రామ అధ్యక్షుడు కోర్పతి శేఖర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కులతో నిరుపేద కుటుంబాలు తమ ప్రాణాలను రక్షించు కుంటున్నారని. సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించి ప్రభుత్వం ఎంతో మందికి ఆర్థికంగా చేదోడుగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సుధాకర్,ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్, సీనియర్ నాయకులు ఫారుక్ సాబ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఘనంగా శ్రీ సీతా రాములోరి కళ్యాణం



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 6. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఆదివారం సీతారాముల కళ్యాణం మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎన్జీవో ఎస్ కాలనీలో సీత రాములా కళ్యాణం రంగా రంగా వైభవంగా కొనసాగింది. భక్తులు సీత రాములకు ఒడి బియ్యం పోశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కమిటీ మెంబర్స్ సిద్ధారెడ్డి, ఎస్ శ్రీనివాస్, శ్రీకాంత్, పంపరి శ్రీనివాస్, దామోదర్, లక్ష్మి నారాయణ, నగేష్ నాయక్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

**బీబీ పేటలో..**

బిబిపేట లో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో భాగంగా కళ్యాణం పూర్తి కాగానే బట్టుపల్లి మహేశ్వరి, రమేష్ గౌడ్ ల కూతురు కుమారి ప్రదీప్తి సాయి చేసిన కూచిపూడి నృత్యం పలువురిని ఆకర్షించింది. అమ్మాయికి సీతారామచంద్ర ఆశీస్సులు కలగాలని పండితులు భగవంతుని కోరారు.

## ఆ గ్రామంలో నీటి కరువు ఏ అధికారి ఆ గ్రామాన్ని పట్టించుకోలేక పోవడం గమనార్ధం

– ఎన్నిసార్లు విన్నవించిన చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు

– గ్రామస్తులు అందరూ కలిసి చందాలు వేసుకుని బోరు వేయించుకొని ఆదర్శంగా నిలుస్తున్న ఆ గ్రామస్తులు





సదాశివనగర్.ఏప్రిల్ 6( ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లాసదాశివనగర్ మండల్ లింగంపల్లి గ్రామంలో గత నెల రోజుల నుండి నీటి సమస్యతో తీవ్ర ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు ఎంపీ ఎమ్మెల్యే కలెక్టర్ వరకు ఎవరి సహాయం లేకుండా ఏ నాయకుడు చేయని పనులను సైతం గ్రామ ప్రజలు ప్రతి ఇంటికి 500 రూపాయల చొప్పున జమ చేసుకొని గ్రామానికి సంబంధించిన రెండు బోర్లు నీటి కరువుతో కటకట లాడగా నూతన బోరు కోసం గ్రామ మాజీ తాజా సర్పంచులతో సహా గ్రామ వివిధ పార్టీల అధ్యక్షులు మండల అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు మాజీ తాజా జెడ్పిటిసి ఎంపిటిసిల తో సైతం ఎంపీ ఎమ్మెల్యే కలెక్టర్ కి గోడు వినిపించుకున్న ఎవరు ఎలాంటి సహాయం చేయనప్పటికీ గ్రామ ప్రజలు వి డి సి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి 500 రూపాయల చొప్పున జమ చేసుకొని నూతన బోరు దాదాపు అక్షరాల రెండు లక్షల 50 వేలతో అలాగే కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు అందుబాటులో లేనటువంటి బావిని నూతన పైప్ లైన్ తో సుమారు 30 వేల రూపాయలు ఖర్చు పెట్టి రిపేర్లు చేయించి నీటి దాహం తీర్చుకుంటున్న గ్రామస్తులు తెలిపారు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా చూసి చూడనట్టుగా వదిలేస్తున్నారని ఇటీవలే కలెక్టర్ టోల్ ఫ్రీ నెంబర్ కి మొరపెట్టుకున్నప్పటికీ ఎలాంటి మార్పు రాలేదని ఎమ్మెల్యే దగ్గరికి వెళ్ళిన ఎలాంటి సహాయక చర్యలు అందలేదని గ్రామస్తులే ముందడుగు వేసి తమ గ్రామ సమస్యను తామే పరిష్కరించుకుంటున్నారు గ్రామస్తులు ప్రతి గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు చేపడితే ఈ ప్రభుత్వం ఉండి లేనట్టుగా ఉందని ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్న తమ చిన్న నీటి సమస్య కూడా తీర్చలేనంతా దౌర్భాగ్యమైన స్థితిలో లో ఈ ప్రభుత్వం ఉందని అందుకే తమ గ్రామ సమస్యను తామే పరిష్కరించుకుంటున్నామని వాళ్ల ఓట్ల కోసం మాత్రమే ప్రజల దగ్గరకు వస్తారని ఏ ఒక్క సమస్యను కూడా తీర్చలేదని అలాంటప్పుడు ఈ ప్రభుత్వాలు ఉన్నా లేకున్నా ఒకటే అని గ్రామస్తులు వాపోతున్నారు ఇప్పటికైనా ఎమ్మెల్యే మధన్ మోహన్ నూతన బోరు కి సహకరించి బోరు కి పెట్టిన ఖర్చు నీ బిల్ చేయించి గ్రామస్తులకు ఇపాయ్యాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## మర్క్యూక్ లో ఘనంగా బిజెపి జెండావిష్కరణ

మర్క్యూక్ ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి)
బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం మండల కేంద్రమైన మర్క్యూక్ లో బిజెపి జెండాను మండల పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి రామిరెడ్డి ఆవిష్కరించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశం కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. బిజెపి పార్టీ తోనే దేశ రక్షణ ఉంటుందని వివరించారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం బిజెపితోనే సాధ్యమన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రధాని మోడీ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీలో కేంద్ర ప్రభుత్వం వాటా కూడా ఉందని తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సింగం సత్తయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## రామునిబండలో రాములోరి కల్యాణం

జగదేవపూర్:ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి)
జగదేపూర్ మండలంలోని జంగారెడ్డి పల్లి గ్రామంలోని రామాలయం (రాముని బండ) లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. వేద



పండితుల మంత్రోచ్చారణల మధ్య కల్యాణం ఘనంగా నిర్వహించారు. కల్యాణోత్సవంలో జగదేవపూర్ ఎస్ఐ చంద్ర మోహన్, గజ్వేల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు తీగుల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాశ్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంగంరెడ్డి పల్లి తాజమాజీ సర్పంచ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పునుకు కొండయ్య, నర్సింలు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బునారి రాజు, జనార్దన్ రెడ్డి, వెంకటేష్, మాజీ డైరెక్టర్ బాలకిషన్, గ్రామస్తులు పాల్గోన్నారు.

## కుక్కల దాడిలో జింక మృతి

జగదేవపూర్, ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి)
కుక్కల దాడిలో జింక మృతి చెందిన సంఘటన జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో ఆదివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ఆదివారం



తెల్లవారుజామున తిగుల్, గణేష్ పల్లి రోడ్డు పక్కన పంట భూమిలో కుక్కలు జింకను వెంటాడాయి. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన జింక మృతి చెందింది. స్థానికులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించగా వెంటనే బీట్ ఆఫీసర్ రాజు సంఘటన స్థలం చేరుకొని మృతి చెందిన జింకను పరిశీలించారు. పంచనామా చేశారు. పోస్ట్ మార్టం నిర్వహించి పూడ్చిపెడుతామని తెలిపారు.

## మనోహరాబాద్ ప్రెస్ క్లబ్అధ్యక్షుడుగా...

. గౌరవ అధ్యక్షుడు పురం మహేష్
- ఉపాధ్యక్షులుగా రమేష్ భరత్ గౌడ్

మనోహరాబాద్, ఏప్రిల్ 06 ( ప్రజా జ్యోతి )
మనోహరాబాద్ మండలం నూతన ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షుడిగా జోన్నోజి రామచారి (సాక్షి) ఏకగ్రీవంగా



ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షులు పురం మహేష్ తెలిపారు. ఆదివారం మనోహరాబాద్ మండలంలోని కా ళ్ళకల్ లో మండల విలేకరులు కలిసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా రాగిశెట్టి శ్రీనివాస్ (నవ తెలంగాణ), ఉపాధ్యక్షులుగా భరత్ గౌడ్( వెలుగు), రమేష్ (ప్రజా జ్యోతి) సలహాదారులుగా వెంకటేష్ యాదవ్( వార్త), వీరబోయిన మహేష్( తెలంగాణ కేసరి),శివకృష్ణ గౌడ్ (నగర నిజం), ఆర్గనైజర్ గా సిహెచ్ నరేష్ (ఆంధ్రజ్యోతి), కార్యదర్శులుగా శ్రీకాంత్ (నమస్తే తెలంగాణ) చందు గౌడ్, (సిద్ధిపేట్ టైమ్స్), కోశాధికారిగా వీరబోయిన శివకృష్ణ( ప్రజాపక్షం), నరాల శ్రీకాంత్( దిశ), సంయుక్త కార్యదర్శిగా శ్రావణ్ (టీజీఎన్ ఛానల్) , ఈసీ సభ్యులుగా ప్రవీణ్ (ఈనాడు) నరసింహా (మన తెలంగాణ, వీరబోయిన పృథ్వీరాజ్ (జనం న్యూస్) తదితరులను ఎన్నుకున్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - మాజీ కొండపోచమ్మ చైర్మన్ మల్లేశం

మర్క్యూక్ ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి )
పేదల సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కొండపోచమ్మ దేవాలయ మాజీ చైర్మన్ మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్ అన్నారు. జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం చేబర్తి గ్రామంలో నిర్వహించారు. గ్రామంలో ర్యాలీగా వెళుతూ మహనీయుల విగ్రహాల వద్ద ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేద ప్రజల సంక్షేమమని సీఎం రేవంత్ రెడ్డి పేదల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్నారని తెలిపారు. రాజ్యంగా పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పోరాటం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఏడాదన్నర కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. పేద ప్రజలు కడుపునిండా తినాలన్న ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రజల్లో వస్తున్న ఆదరణ తట్టుకోలేక ప్రతిపక్షాలు అబద్దాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ



పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించడం కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ కింద ఎంపిక చేసి ఆ గ్రామంలో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిర ఇళ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనికే దక్కిందన్నారు. అలాగే ప్రతి గ్రామంలో అందిస్తామని తెలిపారు. నిరుపేదలకు ఆత్మీయ భరోసా, నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం ద్వారా స్వయం ఉపాధి రుణాలు అందించడం జరుగుతుందన్నారు. మహనీయుల చరిత్రను గొప్పతనానికి ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంద నాగిరెడ్డి యాదగిరి, బిక్షపతి, మల్లేశం, కరుణాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణం కమనీయం

జగదేవపూర్:ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి)
శ్రీరామనవమి సందర్భంగా జగదేవపూర్ మండలంలో జంగంరెడ్డిపల్లి



గ్రామంలో రామునిబండ ఆలయంలో ఆదివారం సీతారాముల కల్యాణం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎఫ్ డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి హజరై స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. కల్యాణోత్సవంలో పాల్గొని సీతారాముల ఆశీర్వాదం తీసుకున్నారు. చిన్నకిష్టాపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయం వద్ద జరిగిన సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే జగదేవపూర్ లో రంగనాయకుల ఆలయం, వెంకటేశ్వర ఆలయంలో సీతారాముల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. తిగుల్,



గొల్లపల్లి, బిజివెంకటాపూర్, చాట్లపల్లి, బస్వాపూర్, తిమ్మాపూర్, అలిరాజ్ పేట, ఇటిక్యాల, పీర్లపల్లి, ధర్మారం, లింగారెడ్డి పల్లి, దౌలాపూర్, మునిగడప, పలుగుగడ్డ గ్రామాలలో శ్రీరామ నవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారి పల్లకి సేవతో ఊరేగించారు. భక్తులు అధికసంఖ్యలో కల్యాణోత్సవంలో పాల్గొని సీతారాముల ఆశీర్వాదం తీసుకుని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు శ్రీనివాస్ గౌడ్, రవీందర్ రెడ్డి, ఐలయ్య, కనకయ్య, యాదవరెడ్డి, ఉపేందర్ రెడ్డి, భానుప్రకాష్ రావు, మహేందర్ రెడ్డి, కరుణాకర్, శ్రీనివాస్, నర్సింలు, లక్ష్మణ్ రాజ్, నరేష్, చంద్రశేఖర్, సుధాకర్, రాజు, లక్ష్మణ్, రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కుద్దుస్ కుటుంబానికి అండగా ఉంటాం

### - డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి

జగదేవపూర్:ఏప్రిల్06(ప్రజాజ్యోతి)



జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ యూత్ నాయకుడు కుద్దుస్ (40) ఆదివారం గుండెపోటుతో మృత చెందారు. విషయం తెలుసుకున్న డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డితో కలిసి తిగుల్ గ్రామానికి చేరుకుని కుద్దుస్ కుటుంబాన్ని పరామర్శించారు. కుద్దుస్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ పార్టీ సీనియర్ యూత్ నాయకుడు కుద్దుస్ మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. మృతుడి కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైరం కల్పించారు. కుటుంబ సభ్యులు మనోధైర్యంగా ఉండాలని ఏ ఆపద వచ్చిన స్వయంగా తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. అంతకుముందు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ కప్పర భానుప్రకాష్ రావు కుద్దుస్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబాన్ని పరామర్శించి మనోధైరం కల్పించారు. అలాగే వైఎస్ఆర్సిపి టీఎస్ జిల్లా అధ్యక్షులు రామలింగారెడ్డి, నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్ గౌడ్, స్వామినాథ్ కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు కరుణాకర్, మహేందర్ రెడ్డి, నాయకులు జనార్ధన్ రెడ్డి, లోకేష్, మనోజ్ , వెంకట్ రెడ్డి, వెంకట్, రాజు, రవి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా బిజెపి ఆవిర్భావ వేడుకలు

జగదేవపూర్:ఏప్రిల్06(ప్రజాజ్యోతి)
రాజ్యాంగ స్ఫూర్తిగా అండగా మలుచుకుని విలువలతో కూడిన రాజకీయాలతో




సుపరిపాలన అందిస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపి పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం జగదేవపూర్ మండలంలో మునిగడప, గొల్లపల్లి, జగదేవపూర్, ధర్మారం, లింగారెడ్డిపల్లి, అలీ రాజ్ పేట్, తీగుల్ , చాట్లపల్లి తదితర గ్రామలలో భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు గుర్రం శ్రీధర్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తారని తెలిపారు దేశ రక్షణ బీజేపీతోనే సాధ్యమని చెప్పారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా కార్యదర్శి లంబ నాగరాజు, మండల ఉపాధ్యక్షులు కొమరోజు హరికృష్ణ చారి, కొంతం సుధాకర్, తిగుళ్ల యాదగిరి, మండల కార్యదర్శి కొట్టాల మల్లేశం, బత్తుల వెంకటేశం, యాదవ్, కందుకూరి కరుణాకర్, కిసాన్ బీజేవైఎం అధ్యక్షులు నర్రా రాజకుమార్, ఉపాధ్యక్షులు కుంటి బక్కుల శ్రీకాంత్ గౌడ్, రెడ్డి గారి చంద్రశేఖర్ రెడ్డి, పానకంటి కరుణాకర్ రెడ్డి, బీజేవైఎం జనరల్ సెక్రెటరీ రాచమల్ల గోపి, కిసాన్ మోర్చా అధ్యక్షులు బీడ పర్వతాలు, కిసాన్ మోర్చా జనరల్ సెక్రెటరీ కేతోజు మహేష్ చారి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బిమరి గణేష్, ఉపాధ్యక్షులు చంద్రమౌళి, సోషల్ మీడియా వట్టల శ్రీకాంత్, నాయకులు దుల్మిట్ట కనకయ్య, దేవుని మహేష్, రెడ్డమైన శ్రీకాంత్, శ్రీను, సాలేంద్రి కర్ణాకర్, శ్రీనివాస్, మాడమైన వెంకటేశం, చిట్టమైనా కృష్ణ, చంద నాగరాజు, కయ్యం ఉపేందర్ రెడ్డి, బొక్కల కనకయ్య, బొక్కల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## రామ నామమే అమృతం.. శ్రీ రామ కీర్తనం సుకృతం..

- **వెల్దుర్తిలో అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు...!!**
- **భాజాభజంత్రీలు,వేదమంత్రోచ్ఛరణాల మధ్య ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణం..!!**
- **శ్రీరామచంద్రుడి జీవితం సకల మానవాళికి ఆదర్శం..**
- **సకల లోకాలకు ఆదర్శవంతుడే- ఆ శ్రీరామచంద్రుడు..**

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 6

వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాల్లో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.పట్టణంలోని ప్రజలు ఆదివారం విఠలేశ్వర ఆలయంలో శ్రీరామనవమి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకొన్నారు.ఒక్కరోజు ముందుగానే ఆలయాలను విద్యుత్ కాంతులతో ముస్తాబు చేసిన ఆలయ కమిటీ సభ్యులు సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.
ఆలయాల్లో, వాడవాడలా చలువ పందిర్లు వేసి సీతారాముల కల్యాణాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు.ఆలయ ప్రాంగణమంతా రామనామస్మరణతో మార్మోగింది.భాజా భజంత్రీల మధ్య వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు.పలు ఆలయాలకు భక్తులు



పోటెత్తారు. వేదపండితుల మంత్రోచ్ఛరణాల మధ్య జరిగిన స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు జనం పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులు సీతారాములకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయాల కమిటీలు, ఆయా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుస్తీ పోటీలో ఘనవిజయం సాధించిన మొదటి విజేత మహమ్మద్ పైల్వాన్

### రెండో విజేతగా పాషా పైల్వాన్ భారత్ నగర్

జహీరాబాద్, ఏప్రిల్ 06( ప్రజా జ్యోతి న్యూస్ )
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం మల్చల్మ గ్రామంలో నిర్వ హించిన కుస్తీ పోటీలో ఘనవిజయం సాధించిన భారత్ నగర్ వాసి మొహమ్మద్ పైల్వాన్ మల్చల్మ గ్రామం దర్గా వద్ద



ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా నిర్వహించిన కుస్తీ పోటీలు హెూరాహెూరీగా నడిచాయి. చివరికి మొహమ్మద్ పల్వాన్ విజయ్ తగా నిలిచారు. రెండో విజేతగా పాషా పైల్వాన్ ( భారత్ నగర్ ) నివాసి విజేతగా నిలిచిన దర్గా కమిటీ బహుమతులు అందజేశారు. నిరంతరం ఆయన కు ఐఎన్ టియుసి సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఖదీర్ అహమ్మద్ (కె కె) విజేతగా నిలిచిన మొహమ్మద్ పైల్వాన్ కు అభి నందించారు. భారత్ నగర్ వాసిగా ఉండి మహమ్మద్ పల్వాన్ రాష్ట్రస్థాయిలో ఉన్న పైల్వాన్లను నేలకు వర్గించి విజయం సాధించడం సంతోష కరంగానే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్చల్ మాజీ సర్పంచ్, ముఖ్య అతిథిగా, మల్చల్నా మాజీ ఎంపీటీసీ ఎండి ఇస్మాయిల్ సబ్, పాండు పటేల్, కాంగ్రెస్ నాయకుడు ఎండి వహీదుద్దీన్, ఎండి కాజమల్లి, ఎం.బిచ్చారెడ్డి, చాంద్ పాషా, భారత్ నగర్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా రాములోరి కల్యాణం

### ఆకట్టుకున్న మహిళల కోలాటం యువకుల నృత్యం

కొల్చారం (ప్రజాజ్యోతి)
మండల కేంద్రం కొల్చారం లోని శివాలయం లో సీతారాముల కల్యాణం. రంగు రంగుల పూలు, స్వాగత తోరణాలతో పెళ్లి వేడుకకు ముస్తాబైన ముత్యాల ముగ్గులు, తీరొక్కపూలతో అలంకరించిన పెళ్లి మండపంలో కల్యాణ క్రతువుకు సిద్ధం కాగా. సిరి కల్యాణపు తిలకం, బుగ్గన చుక్క పాదాలకు పారాణితో వరుడు రామయ్య, కస్తూరి - నామము, పూలజడ,







బుగ్గన చుక్కతో వధువు సీతమ్మ తల్లి పెళ్లికి ముస్తాబయి ఆదివారం ఉదయం 9 గం. తిరుకల్యాణ మహోత్సవంతో కల్యాణ క్రతువు ప్రారంభమైంది. ఉదయం 10 గంటల ఎదుర్కోలు మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో రాములోరి పెండ్లి జరిగింది. ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను దంపతులు సమర్పించారు.గంగసాని రాజిరెడ్డి వనిత,పాలట శివకుమార్ గౌడ్ జయంతి, ముత్యం అనీల్ మానస, వినీల వంశీదర్ నలుగురు దంపతులు కళ్యాణం పై కూర్చోగా గ్రామ పురోహితులు కోలాచల శ్రీనివాస్ శర్మ వేద మంత్రముల మధ్య రాములోరి కళ్యాణం కనుల పండువగా జరిగింది.ఉదయం గ్రామ పురోహితులు కొలా చల శ్రీనివాస్ శర్మ ఇంటి నుండి శ్రీ సీతారామ లక్ష్మణ,ఆంజనేయ విగ్రహాలను అఖండ భజనలతో , డిజే సౌండ్ ల మధ్య యువకుల నృత్యలతో, మహిళల కోలాటం ఆడుతూ శివాలయానికి తీసుకొచ్చారు. జూలకంటి సంగమేశ్వర్, రాజిరెడ్డి,పాండు రంగాచారి, చెన్నయ్య, రాజా గౌడ్, చిన్నరాములు ,ప్రభాకర్ ,కృష్ణ మూర్తి, గ్యాస్ కృష్ణ, బాలరాజ్, బొజ్జ వీరేశం, నర్సిములు,వీరేశం నాగరాజు, నాగయ్య,రామకృష్ణ గౌడ్, రాజేందర్ గౌడ్,దుర్గ ప్రసాద్ గౌడ్, సంతోష్,సంజీవ్ రావు, నాగభూషణం, ఆనంద్, ప్రవీణ్, శ్రీనివాస్, అనిల్, ఆంజనేయులు, పోచయ్య, రామాంజం, పాండ్ర వెంకటేష్, శ్రీనివాస్,రఘు, బాలకిషన్,అశోక్,లచ్చుయ్య,శ్రీధర్, శ్రీధర్ గౌడ్,సాకేత్, సాయి కిరణ్ రెడ్డి, క్రాంతి కిరణ్,దిక్షిత్, సాయి కిరణ్, ప్రవీణ్, అశోక్ గౌడ్, అంజనేయులు, శ్రీధర్, నాగేందర్, కృష్ణ, శ్రీనివాస్, అనిల్, వెంకటేశం, ముత్యం ప్రవీణ్, చిన్న రాములు, లక్ష్మినారాయణ గౌడ్, ముత్యం రఘు, రాజేందర్ గౌడ్, భూమేష్, శేఖర్, సంతోష్, రామానుజం, యాదగిరి, నాగరాజు, రఘు రామాచారి, సంతోష్, సిద్దిరాములు, వెంకటరమణ, పాండు రంగా చారి, అరుణ్, మహిళలు కోలాటం. భజన వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, అభియాన్ కార్యక్రమంలో

## పాల్గొన్న పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి





**పూడూర్ ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :** పూడూరు మండల కేంద్రంలోని అంగడి చిట్టెంపల్లి గ్రామంలో డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామంలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్త గణపురం మొగులమ్మ వారి ఇంట్లో సన్నబియ్యంతో చేసిన వంటలను వారితో కలిసి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి భోజనం చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ సూచన మేరకు పరిగి నియోజకవర్గంలో ఉన్న ప్రతి కార్యకర్త తన బాధ్యతగా జై బాపు, జై భీమ్, జై సంవిదన్, అభియాన్ కార్యక్ర మాలను ప్రజల వద్దకు చేర్చి వీటి గురించి పూర్తిగా వివరించాలని కార్యకర్తలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## శ్రీ సీత రాముల కళ్యాణం 34వ వార్షికోత్సవము



**శంషాబాద్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి :** అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం పెద్దతుప్రా గ్రామం శంషాబాద్ మండలం, రంగారెడి జిల్లా లో భాగంగా ఆదివారం స్వస్తిశ్రీ విశ్వ వాసు నామ సంవత్సర శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది ఆదివారం శ్రీరాముని సీతాదేవి ఎదుర్కోలు మరియు కళ్యాణం జరిగింది ఈ కళ్యాణ మహోత్సవంలో మరియు హోమం యజ్ఞ లో కుడా కొన్ని జంటలు పాల్గొన్నారు, ఈ కల్యాణ మహోత్సవం లో గ్రామ పెద్దలు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనారు,అదేవిదంగా ఇక్కడ అన్న దానము మరియు ఉగాది పచ్చడి ఇవ్వడం జరిగింది.

## డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు

తెలిపిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి బోయినిపల్లిలో తన నివాసం వద్ద జమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోటకూర వజ్రష్ యాదవ్,ఉప్పల్ నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పరమేశ్వర్ రెడ్డి,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతి రెడ్డి,కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ పాటు జిల్లా,మండల స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: శ్రీ రామనవమి సందర్భంగా గాజులరామారం,నిజాంపేట్ మున్సిపాలిటీ ప్రగతి నగర్, రాజీవ్ గృహకల్ప, కెటిఆర్ కాలనీ, పూజిత కాలనీలలో జమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గోని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ శ్రీరాములవారికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించారు..అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు వడ్డించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతు దేశం నలుమూలల ప్రజలు భక్తిశ్రద్ధలతో శ్రీరాముడిని కొలిచే పవిత్రమైన పర్వదినం శ్రీరామనవమి అన్నారు..సీతారాముల ఆశీస్సులతో, చల్లని దీవెనలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు..శ్రీరాముడు అనుగ్రహంతో ప్రజాపాలనలో, ప్రజా ప్రభుత్వం,ప్రజా సంక్షేమంలో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, శంకర్ యాదవ్, కోలన్ మహిపాల్ రెడ్డి, యువకిరణ్ రెడ్డి, నాగిరెడ్డి, శ్రీకాంత్, మధుసూదన్, సుధీర్ రెడ్డి, అశోక్, ఇందిరా, సురేందర్ కుమార్ యాదవ్ రంగారాయ్ ప్రసాద్, రవికుమార్, రామకృష్ణ, నాని, శరత్ చౌదరి,ఇంద్రాసేన రెడ్డి,శంకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి తో పాటు కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు..

## ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి టైల్స్ యూనియన్

- తోటి మిత్రులకు ఆర్థికంగా చేయూతనివ్వడం అభినందనీయం



**కూకట్ పల్లి, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :** శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి టైల్స్ యూనియన్ ఆపదలో ఉన్న వారిని ఆర్థికంగా చేయూతనియడం అభినందనీయమని స్థానిక ప్రజలు అంటున్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్ మగ్గం నగర్‌లో నివాసం ఉండే శ్రీరాములు పుత్రుడుకి అనారోగ్య కారణంగా బాధపడుతున్నారని శ్రీ లక్ష్మీనరసింహస్వామి టైల్స్ యూనియన్ సభ్యులు తెలుసుకొని శ్రీరాములు నివాసానికి వెళ్లి వారిని పలకరించి మీకు ఏ ఆపద వచ్చిన యూనియన్ తరపున ముందుంటామని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం రూ. 5000 ఆర్థిక సహాయం అందజేశారు. యూనియన్ సభ్యులు తమకు అండగా ఉన్నందుకు శ్రీరాములు ఆనందం వ్యక్తపరిచారు. మన యూనియన్ సభ్యులు ఎవరికి ఏ ఆపద ఉన్న ఇలాగే ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి టైల్స్ యూనియన్ సభ్యులు పి రవి, రాము, సైదులు, లింగం, వీరస్వామి, బిక్షపతి, అరుణ్, నరసింహ, సతీష్, సిద్దు, ఎస్ నరసింహ, కే సిద్ధులు, పుల్లయ్య, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గరీబోలు సైతం సన్న బియ్యం తినాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ శాంతి గోపాల్



**బషీరాబాద్ ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి :** గరీబోల్లా సైతం సన్న బియ్యం తినాలన్నా అదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ శాంతి గోపాల్ అన్నారు. బషీరాబాద్ మండలం బొజ్యా నాయక్ తాండలో ఆదివారం రోజు సన్నబియ్యం పంపిణి చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణి కార్యక్రమం తాండూర్ శాసనసభ్యులు మనోహర్ రెడ్డి ఆదేశానుసారం ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శాంతి గోపాల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాలు పరిపాలించి ఒక్క రేషన్ కార్డ్ ఇవ్వలేదు కాని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే రేషన్ కార్డ్ ఇవ్వడం తో పాటు సన్నబియ్యం పంపిణి చేయడం చాలా సంతోషకరమైన విషయం అని బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండేది కేవలం కాంగ్రెస్ పార్టీ అని త్వరలో ప్రతి పేదవాడికి ఇండ్ల పంపిణి కార్యక్రమం ఉందని అన్నారు. ఏ రాష్ట్రంలో చేయని ఉచిత సన్న బియ్యాన్ని పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదలకు పంపిణీ చేయడం ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లోడీలర్ రామ్ పార్టీ నాయకులు యేస్య, శివరాం, గోబ్ర్య, రామ్, రాంచందర్,బాలు, హన్మంతు,మన్యానాయక్ గ్రామస్తులు ఇసూర్య, జోగ్య, భీమా, మున్నా,నాతు, తులసిరామ్,కిషన్, హన్య,దీపక్, పవన్,మహిళలు పిక్లిబాయి, కమిలిబాయి, లక్ష్మీబాయి, గొంలిబాయి,అంబిబాయి, సక్కుబాయి, శోభబాయి, శాంతిబాయి మొదలగువారు పాల్గొన్నారు.

## శ్రీ రాముడు ఆశీస్సులతో అందరు సుభిక్షంగా ఉండాలి

- నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి
- వివిధ ప్రాంతాలలో జరిగిన శ్రీ సీతరాముల కళ్యాణ మహోత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**పరిగి, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :** శ్రీ సీత రాముల ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. ఆదివారం శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని పరిగి పట్టణంలో పోస్ట్ ఆఫీస్ టెంపుల్, బహార్ పెట్ లో, సయ్యద్ మల్కాపూర్, పెద్ద మదారం, గ్రామాలలో జరిగిన శ్రీ సీతా రాములు కల్యాణ వేడుకల్లో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని సీతారాముల కళ్యాణోత్సవాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ధర్మానికి, నీతికి, విలువలకు, సుపరిపాలనకు నిలువుటద్దం శ్రీ రాముడు అని అన్నారు. ఆ జగదాబి రాముడి అనుగ్రహంతో ప్రజలంతా కష్టాలు తొలిగి, ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్, మాజీ ఏయంసి చైర్మన్ సురేందర్ కుమార్, పరిగి మండల అధ్యక్షులు ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామాల మాజీ సర్పంచులు, గ్రామ సీనియర్ నాయకులు, యువ నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం





షాద్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**ఫరూక్నగర్, ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి (ప్రతినిధి ) :** శ్రీ గోదా సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం పెద్ద జానమ్మపేట షాద్ నగర్ రంగారెడ్డి జిల్లా.. బ్రహ్మోత్సవాలు. సీతారామచంద్ర స్వామి వారి ఎదుర్కోలు. ఆదివారం స్వస్తిశ్రీ విశ్వ వాసు నామ సంవత్సర ఆదివారం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ఆదివారం చూడముచ్చటగా కన్నుల పండుగగా జనంపేట వెంకటేశ్వర స్వామి గుడిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు, అందే బాబయ్య, తదితర నాయకులు హాజరై పల్లకి సేవలో పాల్గొని శ్రీరాముని సీతాదేవి ఎదుర్కోలు కార్యక్రమంలో పాల్గొని వైభవంగా కనుల పండుగగా ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మండపం దగ్గర వేద పండితులతో ఆశీర్వదించి కళ్యాణ కార్యక్రమానికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి కళ్యాణ కార్యక్రమం మొదలుపెట్టారు.

ఈ కళ్యాణ మహోత్సవంలో స్థానిక పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు. అలాగే వేద పండితులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెంకటేశ్వర స్వామి, అమ్మవారు, శ్రీ సీతారామచంద్ర స్వామి దర్శనం కలిగిస్తున్నారు. అన్నదాతలు అన్నదాన కార్యక్రమంలో నిమగ్నమైన రు కార్యక్రమంలో పట్టణానికి చెందిన నాయకులు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు అందే బాబయ్య జగన్మోహన్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి కొంకళ్ళ చెన్నయ్య గడ్డం శ్రీనివాస్ యాదవ్, గుండ్రాతి బాలరాజు గౌడ్ ఒగ్గు కిషోర్ లింగారం యాదయ్య, కానుగు అనంతయ్య లింగారెడ్డిగూడెం అశోక్, నవీన్ కుమార్ రాయికల్ శ్రీను శేఖర్ సాయి రెడ్డి, గ్రంధాలయ కమిటీ ఆర్గనైజర్ జర్నలిస్ట్ దర్శన్ గౌడ్, జంగారి రవి, బాదేపల్లి సిద్ధార్థ, సిగపాక జంగయ్య సింగపగ అనిల్ కుమార్ సిపిఎం రాజు, జాంగారి జంగయ్య మరియు స్థానిక పోలీసు ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ ఎస్సై శరత్, సుశీల, క్రైమ్ సీఐ ట్రాఫిక్ సిఐఎస్ఐలు పోలీస్ సిబ్బంది మరియు వేద పండితులు జానంపేట గ్రామ పెద్దలు షాద్ నగర్ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవము వైభవంగా జరుగుతున్నది.

## శ్రీశ్రీశ్రీ గోదా రంగనాయక స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీరామనవమి వేడుకలు




**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి :** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని తొర్రూరు గ్రామం లో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ గోదా రంగనాయక స్వామి దేవస్థానం ప్రాంగణంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ గోదా రంగనాయక స్వామి ఆలయ కమిటీ చైర్మన్ నల్లబోలు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,తెలంగాణ రాష్ట్ర రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి విచ్చేసి శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరు గ్రామంలో ప్రతి సంవత్సరం శ్రీరామనవమి పండుగ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కళ్యాణ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ నల్లబోలు అనిల్ రెడ్డి మాట్లాడుతూ కళ్యాణ వేడుకలకు విచ్చేసి భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశామన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులకు తాగునీటికి ఎలాంటి ఆటంకం లేకుండా చేశామన్నారు. కళ్యాణ వేడుకలకు విచ్చేసిన భక్తులతో ఆలయ పరిసర ప్రాంతాలు జన సంద్రాన్ని తలపించాయన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్, కాంగ్రెస్ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, డైరెక్టర్లు సమ్ రెడ్డి వెంకట్ రెడ్డి, మేకం ఎల్లయ్య, బాలగోని భూషణం గౌడ్, దప్పు సుమలత శ్రీను తదితరులు శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నారు.

శ్రీరాముడి జీవితం అందరికి ఆదర్శనీయమని,

## రాముని సుగుణాలు, అచరణీయం, అనుసరణీయం

- సకల గుణాభిరాముడు, పితృవాక్య పరిపాలకుడు, మనందరికీ ఆదర్శప్రాయుడు ఆ శ్రీరామచంద్రుడు
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :** శ్రీరామనవమి పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు దేవాలయాలలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కేంద్ర మంత్రివర్యులు సర్వే సత్యనారాయణ, సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోట నీలిమ, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం సీతారాముల కల్యాణాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భారతీయ కుటుంబ వ్యవస్థకు ప్రతిబింబంగా, పితృవాక్య పరిపాలకుడిగా, సత్యవాక్య పరిపాలితుడిగా, ఏకపత్నీవ్రతుడిగా, ఆదర్శ పాలకుడిగా శ్రీ రాముని జీవితం స్ఫూర్తిని పంచుతుంది. జీవితకాలంలో ఎదురయ్యే అనేక ఆటుపోట్లను తట్టుకుంటూ సుఖదుఃఖాల అనుభూతులను పొందుతూ ఒక ఆదర్శమయ జీవనాన్ని ఎలా కొనసాగించాలో శ్రీ రామకథ మనకు తెలియజేస్తుంది అని అన్నారు. యువతకు ఇదే ప్రేరణ, ఆదర్శం కావాలని ఆకాంక్షిస్తు, శ్రీరామ నవమి ప్రజలందరి జీవితాలలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను నింపాలని, సకల జన లోక సంరక్షణమే శ్రీరామ నవమి పండుగ పరమార్థం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, మేడ్చల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజానోళ్ళ లక్ష్మి, రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ రఫియా బేగం, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, మాజీ కార్పొరేటర్ నరేంద్ర ఆచార్య, కాంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, ఏఎంసి డైరెక్టర్ అరుణ్ గౌడ్, పవన్, శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్, ప్రసన్న కుమార్, శంకర్ నాయక్, గజానంద్ శేఖర్, మహేందర్, భరత్, రాము గౌడ్, ప్రవీణ్, రవి, సంధ్య, కౌసల్య, రేణుక, రేష్మ, కల్పన, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కళ్యాణోత్సవంలో

## పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నారాయణరావు మహారాజ్





**బషీరాబాద్ ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండల కేంద్రములోని హనుమాన్ దేవాలయంలో ఆదివారం రోజు ఘనంగా శ్రీ సీత రాముల వారి కళ్యాణం మహోత్సవం, ముఖ్య అతిథిగా హాజరైన దేవాలయ శాశ్వత ధర్మకర్త తాండూర్ మాజీ ఎమ్మెల్యే యం నారాయణ రావు మహారాజ్ కుటుంబసభ్యుల పాల్గొనడం జరిగింది. శ్రీరామనవమి సందర్భంగా బషీరాబాద్ హనుమాన్ దేవాలయంలో సీత రాముల వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు, ఇట్టి కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు, సీత రాముల వారి కల్యాణం తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పూజారి జయరాం చారి, పవన్ ఠాకూర్, సిద్దు,సాయిలు గౌడ్, నరేష్ చౌహాన్, నాగయ్య, విష్ణు, వడ్డే సాబన్న, పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బషీరాబాద్ మండలంలో సీతారాముల కళ్యాణం



**బషీరాబాద్ ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి :** శ్రీరామనవమి పురస్కరించుకొని బషీరాబాద్ మండలంలో పలు గ్రామాలలో మార్మోగిన శ్రీరామ నామం, ఆదివారం రోజు బషీరాబాద్ మండలం కేంద్రంలో హనుమాన్ దేవాలయంలో, జీవన్గి గ్రామాలలో హనుమాన్ మందిరంలో అంగరంగ వైభవంగా పూజారులచే వేద మంత్రోచ్చరణం, సీతారాముల కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు, భారీ ఎత్తున భక్తులు పాల్గొనడం జరిగింది, ఆలయ కమిటీ వారు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

## సన్న బియ్యం పేదలకు వరం

- పూడూరు మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాయకులు మొహమ్మద్ మోహిన్ పాషా



**పూడూరు ఏప్రిల్ 06( ప్రజా జ్యోతి) :** పూడూరు మండల కేంద్రంలోని కీరవెల్లి గ్రామం లో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కీరవెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోయిన్ పాషా ఆధ్వర్యంలో సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. గరీబోళ్ళు సైతం సన్న బియ్యం తినాలన్న అది కాంగ్రెస్ పార్టీ తీసుకున్న గొప్ప నిర్ణయం అని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు దొడ్డు బియ్యం తినలేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కున్నారని అన్నారు. మా కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఉచితంగా ప్రతి ఒక్కరికి ఆరు కిలోల బియ్యం పంపిణీ చేస్తున్నాం అదేవిధంగా 9 రకాలు కిట్టు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తులు ఇచ్చినటువంటి ప్రతి అర్హులైన లబ్ధిదారులకు తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేసి వారికి కూడా సన్నబియ్యం సరఫరా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటం రామచంద్రయ్య ఇబ్రహీం పటేల్ మోహిన్ కరీం కద్దు జమీల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పరిగి, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :** పరిగి పట్టణ కేంద్రంలోని మారుతి కిరణ్ బూనేటి వారి నివాసంలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి పార్టీ జెండాను ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిట్టచివరి పేదల సంక్షేమమే లక్ష్యంగా అంత్యోదయ విధానంతో ఏకాత్మక మానవతావాదం ఆచరణగా ఆర్థిక, సాంస్కృతిక జాతీయవాదమే సిద్ధాంతంగా సర్వస్పర్శి-సర్వవ్యాపిగా దేశవ్యాప్తంగా నలుమూలల విస్తరించి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా, దేశహితం కోసం పనిచేస్తున్న ప్రతియొక్క కార్యకర్తకి, నాయకులకు అలాగే మద్దతుదారులకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల అధ్యక్షులు డి ఆంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు వెంకటయ్య, బిజెపి సీనియర్ నాయకులు వార్ల ఆంజనేయులు, మంచనపల్లి నరసింహులు, బిజెపి యువ నాయకులు జైశ్రీరామ్, అజయ్ గుప్తా, కేశవులు, శివ కుమార్, సుదర్శన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఈ నెల 9న అన్నపూర్ణమాత దాసోహ భవన ప్రారంభం

- ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రం అందజేసిన ఆలయ కమిటీ
- భక్తులకు నిత్య అన్నదానం
- పటేల్ కిరణ్ కుమార్



**తాండూర్, ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి :** తాండూర్ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ బావిగి భద్రేశ్వర దేవాలయం ప్రాంగణంలో ఈ నెల 9 ప్రారంభించనున్న అన్నపూర్ణ మాత దాసోహ( నిత్య అన్నదానం) భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని రావాలని కోరుతూ ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్, దేవాదాయ శాఖ అధికారి శేఖర్ గౌడ్ తాండూర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల తొమ్మిది న ప్రారంభం కానున్న నిత్య అన్నదాన కార్యక్రమం ద్వారా భక్తులకు ప్రతిరోజు ఉంటుందని చెప్పారు. ఈనెల తొమ్మిదిన ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అన్నపూర్ణ దాసోహం(అన్నదానం) భవనాన్ని ఎమ్మెల్యే చే ప్రారంభిస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని భక్తులకు సూచించారు.

## జరా మీ వాట్సాప్ గ్రూపుల్లో నన్ను జాయిన్ చేయండి

### గ్రామాల వాట్సాప్ గ్రూపుల అడ్మిన్లను జాయిన్ చేయాలంటూ పోలీస్ కానిస్టేబుళ్లు

ధర్మపురి (ఏప్రిల్ 06)ప్రజా జ్యోతి : గ్రామాల వాట్సాప్ గ్రూపులపై పోలీసుల నిఘా.ప్రభుత్వానికి వ్యతిరేకంగా గ్రూపుల్లో ఏదైనా షేర్ చేస్తే అరెస్ట్ చేయాలని



ఆదేశాలు.గ్రామాల నుంచి ఎవరైనా పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే వారిని గ్రూపుల వివరాలు అడుగుతున్న పోలీసులు.పార్టీల గ్రూపులు, ఊరి అభివృద్ధి గ్రూపులు, కులాల వారీగా, మతాల వారీగా, యూత్ గ్రూపులు, ఇంటిపేర్లతో ఉన్న గ్రూపులు, దావత్‌ల గ్రూపులు ఇలా అన్ని గ్రూపుల్లో జాయిన్ చేయాలంటున్న పోలీసులు.
తెలంగాణలో మొత్తం 3 లక్షల గ్రూపుల్లో జాయిన్ అవ్వాలని టార్గెట్ పెట్టుకున్న పోలీసులు.

## వాహన సౌకర్యం కల్పించడం పట్ల పలువురు అర్షంవ్యక్తం

ధర్మపురి (ఏప్రిల్ 06)ప్రజా జ్యోతి : జగిత్యాల జిల్లా ధర్మపురి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీలో శ్రీరామనవమి, శ్రీరాముల వారి కళ్యాణోత్సవం సందర్భంగా అక్కడికి వెళ్లి దర్శనం చేసుకునే భక్తుల కొరకు శ్రీలక్ష్మి నరసింహ స్వామి



ఆలయం చేర్మెన్ జక్కు రవీందర్ ఉచిత వాహన సౌకర్యం ఏర్పాటు చేయడమైనది. ఈ యొక్క వాహనం 11వ వార్డులోని మూలబండ వద్ద నుండి గాంధీ విగ్రహం మీదుగా నంది విగ్రహం, అంబేద్కర్ విగ్రహం ద్వారా రాములవారి కళ్యాణం లక్ష్మి నరసింగా కాలనీకి సౌకర్యం కల్పించారు.భక్తులు పెద్ద ఎత్తున ఉపయోగించుకోవడం జరిగింది. ముఖ్యంగా ఐదుగురు భక్తులు ధర్మపురిలోఎక్కడ ఉండి అయినా 9394345743 నెంబర్ కు గాని 9490 533 833 నా నెంబర్ కు గాని ఫోన్ చేయండి మీ వద్దకు వాహనం పంపిస్తాము అని జక్కు. రవీందర్ చైర్మన్ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం ధర్మపురి వారు వాహన సౌకర్యం కల్పించడం పట్ల పలువురు అర్షంవ్యక్తం చేయడం జరిగింది.

## రాములోరిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల ఏప్రిల్ 6 ప్రజజ్యోతి ప్రతినిధి కోరుట్ల పట్టణ సాయిరామ నది తీరాన గల శ్రీ సాయి రామ దేవాలయంలో ఆదివారం సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విజేత దంపతులు పాల్గొని శ్రీ సీతారామచంద్ర ప్రభువును దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి సీతారామచంద్ర ప్రభు కళ్యాణ మహోత్సవానికి సంబంధించి స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ , నాయకులు ఆడెపు మధు, ఎంబేరినాగభూషణం ,ఎంబేరి సత్యనారాయణ, గుగ్రాల ప్రవీణ్, అయిండ్ల గణేష్, ఎతిరాజం నర్సయ్య ,నేతి శ్రీనివాస్, చిలువేరి విజయ్, జక్కుల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## నేషనల్ ఫిషరీష్ డిజిటల్ ప్లాట్ ఫామ్ అవగాహన సదస్సు

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 06,(ప్రజాజ్యోతి) గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిది ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్ఫడీపీ నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్ఫామ్ అవగాహన సదస్సు జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మోహన్ రావుపేట గ్రామంలో నిర్ణయించారు ఈ కార్యక్రమంలో గల్ఫ్ గంగపుత్ర ఐక్యత



సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ అధ్యక్షులు సముద్రాల తిరుపతి తెలంగాణ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆరుముల్లా పవన్ చైర్మన్ పల్లికొండ ప్రవీణ్ మోహన్ రావు పేట గంగపుత్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కల్లెడ నడిపి నరసయ్య మాజీ అధ్యక్షులు కామిని రాజేష్, కల్లెడ రాజు కార్యదర్శి దువ్వక కృష్ణ కన్వీనర్ ఎల్ల నవీన్ కోరుట్ల మండల ఉపాధ్యక్షులు ఎల్లా శశి కుమార్ కన్వీనర్ చిట్యాల వినోద్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో మంజూరు.!

- ప్రజా పాలనలోనైన బిల్లు వచ్చేనా?
- ఫలించని పదేండ్ల నిరీక్షణ...
- ఆశతో ఎదురుచూస్తున్న

ఇందిరమ్మ కాలనీ వాసులు.

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 6, (ప్రజా జ్యోతి).

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల కాలనీవాసులు ఆవేదన వ్యక్తంచేశారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకొని పదిసంవత్సరాలు పూర్తయిన ఇప్పటివరకు బిల్లులు రావడం లేదంటూ, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2006వ సంవత్సరంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, అప్పుడు సరిగా బిల్లులురాక 2013వ సంవత్సరంలో అప్పుచేసి ఇల్లు నిర్మించుకున్నామని, తర్వాత వచ్చిన తెలంగాణ ప్రభుత్వంలోనైనా ఇల్లులు వస్తాయి అనుకుంటే అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. 10సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడంతో మరల తమలో ఆశలు



చిగురించాయని తమకు ఇండ్లు మంజూరు చేసిన ప్రభుత్వం మళ్లీ వచ్చిందని ఎంతో ఆనందం వ్యక్తం చేశామని అన్నారు.. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిన ఇప్పటివరకు తమను పట్టించుకోవడంలేదని ఈ విషయాన్ని కాలనీవాసులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు రావాల్సిన బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. బిల్లులు చెల్లించకపోతే కాలనీవాసులందరూ ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు..

## కల్యాణం....కమనీయం

**-వైభవంగా మామిడిపల్లిలో రాములోరి కల్యాణం**

**-రామనామస్మరణతో మార్మోగిన రాములగుట్ట**

**-30వేలకు పైగా తరలివచ్చిన భక్తులు**

కోనరావుపేట, ఏప్రిల్ 6:(ప్రజాజ్యోతి) వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం అయిన మామిడిపల్లి శ్రీసీతారామస్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. దీంతో రాములగుట్ట రామనామస్మరణతో మారోగింది. అలయ అధికారులు స్వామివారి కల్యాణ మండపాన్ని పచ్చని తోరణాలు, రంగురంగుల పూలతో ముస్తాబు చేశారు. అనంతరం స్వామివారి వైపు అర్చకులు, అమ్మవారి వైపు అధికారులు ఉండి ఎదుర్కొలు ఘట్టాన్ని అపూర్వంగా నిర్వహించారు. అధికారులు పట్టు వస్త్రాలు తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. యాజ్ఞచార్యులు మరింగంటి రామగోపాల చార్యులు, అర్చకులు తిరునహరి కృష్ణ, లక్ష్మణ్ శ్రీ సీతారామస్వామి ఉత్సవవిగ్రహాలను నూతన పట్టు వస్త్రాలతో అలంకరించారు. పల్లకిలో స్వామివారి విగ్రహాలను ఉంచి మంగళవాయిద్యాలు, భక్తుల భజన సంకీర్తనలతో ముస్తాబు చేసిన వేదికపైకి తీసుకువెళ్లారు. అనంతరం వేదామంత్రోచ్చరణాల మధ్య సుముర్తమున స్వామివారు అమ్మవారి మెడలో మంగళ్యధారణ చేశారు. ఈ కల్యాణ క్రతువును వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన



30వేల మంది భక్తులు వీక్షించారు. అనంతరం వెంట తెచ్చుకున్న ఒడి బియ్యం, కట్నాకానుకలను స్వామివారికి సమర్పించారు. కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయ అధికారులు స్వామివారి కల్యాణానికి వచ్చిన భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంతో పాటుగా అన్నదానం నిర్వహించారు. గ్రామస్తులు, శ్రీరామంజనేయ సేవాసమితి సభ్యులు అన్నదాన సేవలో పాల్గొన్నారు.

హాజరైన ప్రముఖులు..

స్వామివారి కల్యాణ తంతుకు పెద్ద ఎత్తున భక్తులు రావడంతో పాటు పలువురు ప్రముఖులు కల్యాణాన్ని తిలకించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, చందుర్తి సీఐ వేంకటేశ్వర్లు, ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య కల్యాణానికి హాజరై స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు. ఇక్కడ సూపరిండెంట్ వేంకటప్రసాద్, డీఈ మహిపాల్‌రెడ్డి, ఏఈ నాగరాజు, ఇన్‌చార్జీ నరేందర్, జూనియర్ అసిస్టెంట్లు దేవయ్య,లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ రాంరెడ్డి, శ్రీరామంజనేయ భక్తులు తదితరులు ఉన్నారు.

## ఆదర్శనగర్ లో వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం


కరీంనగర్ టౌన్,ఏప్రిల్ 06,ప్రజాజ్యోతి: ఆదివారం శ్రీరామనవమి పురస్కరించుకుని



స్థానిక 23 డివిజన్ ఆదర్శనగర్ లో సీతారాముల కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆదర్శనగర్ శివాలయం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయంలో ఈ మహోత్సవం కనులపండుగా సాగింది.దేవస్థానం కల్యాణోత్సవ మండపంపై నవమి వేడుకలతో పాటు,సీతారాముల కల్యాణోత్సవాన్ని నిర్వహించారు.ఉదయం పది గంటలకు ఈ మహోత్సవం ప్రారంభం కాగా ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా కల్యాణ మండపానికి తీసుకొచ్చారు.అనంతరం సీతారాముల ఉత్సవ విగ్రహాలను పట్టు వస్త్రాలు,పుష్ప,గంధాలతో అలంకరించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.తీర్థ ప్రసాదాలు,తలంబ్రాలతో పాటు తాగునీరు,భోజన వసతి కల్పించారు.భక్తులు పెద్దఎత్తున సీతారాముల కల్యాణోత్సవానికి తరలి వచ్చి కల్యాణాన్ని తిలకించారు,ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి,ఆదర్శనగర్ శివాలయం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మెతుకు కనకయ్య,కార్యదర్శి దామరపల్లి భూంరెడ్డి,కాంగ్రెస్ నాయకులు వైద్యుల అంజన్ కుమార్,గంధం లక్ష్మీనారాయణ,మనోహర్,తోట సత్యనారాయణ,సిద్ద రామూర్తి,ఇట్టినేని శ్రీనివాస్,దామరపెల్లి జయపాల్ రెడ్డి,ఆర్.శేఖర్,వి. శ్రీధర్,ఈ.కోటేశ్వర్,డి.వంశీధర్ రెడ్డి,ఈ.రమేష్,రోజర్ బిన్నీ,భక్తులు తదితరులు పాల్గొన్నారు,

## చొప్పదండిలో వైభవంగా సీతారాముల కల్యాణం

చొప్పదండి, ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి): చొప్పదండి మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఆదివారం సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. పట్టణం నడి మధ్యలో రామాలయం ఉండడంతో




భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కళ్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ తదితరులు హాజరయ్యారు. చొప్పదండి యంగ్ బాయ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు కల్పించారు.కాగా స్థానిక వ్యవసాయ మార్కెట్ శ్రీ భక్తాంజనేయ దేవాలయం లోనూ జానకి రాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వివేకానంద యూత్ క్లబ్, ఆలయ కమిటీ, భక్త సమాజం ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేశారు. కళ్యాణ అనంతరం అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తన్మయత్వం పొందారు.

## శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

### చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్

చొప్పదండి, ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి): కలియుగ దైవం శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని రామాలయంలో, మండల లోని చిట్యాలపల్లి గ్రామంలో సీతారాముల కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీరాముడి కరుణ కటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని ఆ శ్రీ రాముణ్ణి వేడుకుంటూ మొక్కుకున్నట్లు చైర్మెన్



ప్రకటనలో తెలిపారు. వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ చొప్పదండి, ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి):

కలియుగ దైవం శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని రామాలయంలో, మండల లోని చిట్యాలపల్లి గ్రామంలో సీతారాముల కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీరాముడి కరుణ కటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని ఆ శ్రీ రాముణ్ణి వేడుకుంటూ మొక్కుకున్నట్లు చైర్మెన్ ప్రకటనలో తెలిపారు. వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారామ కల్యాణం

జగిత్యాల రూరల్, ఏప్రిల్06,ప్రజాజ్యోతి జగిత్యాల మండలం తాటిపెల్లి గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవస్థానం నందు అత్యంత వైభోగంగా



పల్లకి సేవతో ప్రారంభమై, అశేష భక్తజనం, హనుమాన్ స్వాముల కోలాహలంలో శ్రీ సీతారాముల కళ్యాణము జరిపినారు ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

జగిత్యాల టౌన్, ఏప్రిల్06, (ప్రజాజ్యోతి) శ్రీరామనవమిని పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని పురానిపేట్ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో శ్రీరామ కళ్యాణాన్ని వేడుకలా జరిపారు ఈ కార్యక్రమంలో భాగంగా స్వామివారిని ఊరేగింపుగా కళ్యాణ మంటపనికి తీసుకొనివచ్చి ఆలయ అర్చకులు ఆరుట్ల పూర్ణచంద్ర చార్యులా ఆద్వర్యంలో స్వామివారి కల్యాణన్ని వేడుకలా జరిపారు ఈకళ్యాణానికి చుట్టుపక్కల భక్తులు విచ్చేసి కళ్యాణాన్నీ వీక్షించారు





కళ్యాణ మహోత్సవం అనంతరం విచేసినటువువంటి భక్తులకు అన్నదానం ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు

రాయికల్ మండలం, అల్లీపూర్ గ్రామం ఏప్రిల్6 ( ప్రజా జ్యోతి న్యూస్)

ఈరోజు శ్రీరామ నవమిని పురస్కరించుకొని అల్లీపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం హనుమాన్ శోభ యాత్ర







చేయడం జరిగింది. అనంతరం. ఉత్సవమూర్తులను సంప్రదాయబద్ధంగా ఏర్పాటు చేసి వేదిక పైన ఆసీనులను చేసీ హనుమాన్ దేవాలయ అర్చకులు వినయ్ అయ్యగారు ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో అధికారులు, భక్తులు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి, మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత, రాయికల్ మండలం తాసిల్దార్ ఎండి ఖయ్యూం, గ్రామపంచాయతీ సెక్రెటరీ శేఖర్, గ్రామపంచాయతీ కారోబార్ రాజేందర్, సింగిల్ విండో చైర్మన్ యాదవనేని రాజలింగం, మాజీ ఎంపిటిసి మోర విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు, బాలే చంద్రశేఖర్ హనుమాన్ దేవాలయ ఉత్సవ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బహుమతుల ప్రధానోత్సవం

## 52వ డివిజన్ కార్పొరేటర్ బుర్రి వెంకట్ కుమార్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని స్ఫూర్తి షటిల్



అసోసియేషన్ ఎన్ఎస్పి గ్రౌండ్ వారి ఆధ్వర్యంలో ఏప్రియల్ 5, 6 తేదీల్లో షటిల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో 52వ డివిజన్ కార్పొరేటర్ బుర్రి వెంకట కుమార్ మాట్లాడుతూ 1908 ఏప్రిల్ 5 న బీహార్లో జన్మించిన జగ్జీవన్ రామ్ చిన్నతనం నుండి ఆదర్శభావాలతో నాయకత్వ లక్షణాలను పునికి పుచ్చుకొని అంటరాని తనానికి వ్యతిరేకంగా సమానత్వం కోసం పోరాడి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనే అనంతరం ఏర్పడిన మొట్టమొదటి క్యాబినెట్లో మంత్రిగా పనిచేసే 40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో భారత ఉప ప్రధానిగా వ్యవసాయ రక్షణ కార్మిక రైల్వే తదితర శాఖలను సమర్థవంతంగా నిర్వహించారని తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రథమ బహుమతి పొందిన మందుల ఉపేందర్, ఎస్.కె. వహీద్, పతాని గోపి మరియు ద్వితీయ బహుమతి పొందిన శరత్, కిన్నెర లక్ష్మణ్, సుభహాన్ లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నర్ర రమేష్ పి ఆర్ టి యు అర్బన్ మండలం అధ్యక్షుడు గుడిపూడి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు హుస్సేన్ క్రీడాకారులు బి రాజేందర్ ఎస్.కె సుభాన్, రఘు, మేడ వెంకటేశ్వరరావు ఉప్పల రమేష్, చిన్న లక్ష్మణ్, మాన్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# 24వ డివిజన్లో బిజెపి ఆవిర్భావ దినోత్సవం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం నగరంలోని 24వ డివిజన్ లో బిజెపి జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు . బిజెపి సీనియర్ నాయకులను సన్మానించిన జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరావు ఈ కార్యక్రమంలో డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, నెల్లూరు కోటేశ్వరరావు, మాట్లాడుతూ బిజెపి నాయకులకు కార్యకర్తలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ కోసం సిద్ధాంతం కోసం ఫలితం ఆశించకుండా అనేక



సంవత్సరాలుగా కష్టపడుతున్న బిజెపి సీనియర్ నాయకులు గంట్యాల విద్యాసాగర్ దుద్దుకూరు వెంకటేశ్వర్ రావు కి అర్కార శ్రీరామారావు కి ఒక్క లంక సుబ్రహ్మణ్యం కి డోకుపర్తి రవీందర్ నీ, మందటపు సుబ్బారావు ని సన్మానించడం మా అదృష్టంగా భావిస్తున్నాము అని అన్నారు. అనేకమంది త్యాగాలు చేసి సిద్ధాంతం కోసం పనిచేసి అమరులైనారు త్యాగాల ఫలితమే ఈరోజు అధికారంలోకి వచ్చి పేద ప్రజలకి మంచి చేయడం జరుగుతుంది అమరులైన వారందరినీ ఆదివారం స్మరించుకోవటం మన బాధ్యత అని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా వచ్చేది బిజెపి ప్రభుత్వమే అని పేదలకు మంచి చేయడమే లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్యామ్ రాథోడ్,జ్వాలా నరసింహారావు, కొలిపాక శ్రీ దేవి, మంద సరస్వతి పమ్మి అనిత విజయ రెడ్డి గడిల నరేష్ , కుమిలి శ్రీనివాస్, మందడపు దిలీప్ రెడ్డి ,బండ్ల రీగన్ ప్రతాప్ , డీకొండ శ్యామ్,నాగమణి నీలిమ దార్న శంకర్ మోరం కిరణ్ కుమార్,రుద్ర ప్రతాప్ ,వెగ్గలం జగదీష్ గారు, మోహన్ నాయక్ , రేఖ సత్యనారాయణ యాదవ్ పాల్గొన్నారు.

# యర్రా శ్రీకాంత్ మృతి పట్ల మాజీ ఎంపి నామ విచారం

ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి:



ఖమ్మం జిల్లా సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు యర్రా శ్రీకాంత్ ఆకస్మిక మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విచారం వ్యక్తం చేశారు. యర్రా శ్రీకాంత్ మరణ వార్త తెలిసిన నామ ఆదివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. తన రాజకీయ జీవితంలో క్రమశిక్షణ, నిబద్ధతతో ముందుకెళ్లిన నాయకుడు శ్రీకాంత్ అని నామ పేర్కొన్నారు. సీపీఎం సిద్ధాంతాలకు అంకితభావంగా పని చేస్తూ ఖమ్మం త్రీ టౌన్ ప్రజల సమస్యలపై పోరాడుతూ, వాటి పరిష్కారానికి ఎప్పుడు ముందు వుండేవారు అని తెలిపారు. శ్రీకాంత్ మరణం బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ నున్నా రవికుమార్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

పాలేరు నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో జెండా ఆవిష్కరణ చేసిన భారతీయ జనతా పార్టీ నాయకులు పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నున్నా రవికుమార్ పాలేరు నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు కూసుమంచి నేలకొండపల్లి మండలాల్లో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోక్య తండా ముతాపురం గ్రామాల్లో జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ అని అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ భారతీయు జనతా పార్టీ, తెలంగాణ రాష్ట్రంలో 44 లక్షల పైన సభ్యత్వాలు కలిగిన భారతీయ జనతా పార్టీ సంస్థాగతంగా ప్రజల సమస్యలపై బలమైన ఉద్యమాలు చేసే రాజకీయ పార్టీ అని ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత దేశ భవిష్యత్తు కోసం భావితరాల కోసం అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేస్తున్నటువంటి పార్టీ భారతీయ జనతా పార్టీ 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ గా అత్యున్నతమైనటువంటి స్థానాన్ని భారత దేశం ఉండబోతుందని వికసిత్ భారత్ అనే నినాదం తో ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచనలు భావి భారత పౌరులకు ఒక గొప్ప వరం జాతీయ నాయకులు ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ పొంగులేటి సుధాకర్ రెడ్డి నాయకత్వంలో ఖమ్మం జిల్లాలో భారతీయ జనతా పార్టీ లక్షకు పైగా సభ్యత్వాలు పొంది బలమైన రాజకీయ పార్టీగా అవతరించిందని అన్నారు. భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ జెండా కాషాయ జెండా కమల వికాసం జరుగుతుందని స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని మోసపూరిత హామీలు, అమలు కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను మోసం చేశారని తెలంగాణ ప్రజలు తీవ్ర ఆగ్రహం తోటి ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారు ప్రజలు అటువంటి సందర్భంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా భారతీయ జనతా పార్టీ పక్షాన ప్రజలు నిలబడతారని అన్నారు ఈ కార్యక్రమంలో అనేకమంది టిఆర్ఎస్ పార్టీ ఇతర పార్టీల నుంచి భారతీయ జనతా పార్టీలో చేరారు భానోత్



సైదా నాయకత్వంలో 25 కుటుంబాలు భారతీయ జనతా పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి హత్యానాయక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గద్దం వెంకటేశ్వర్లు స్థానిక నాయకులు మహేందర్ నాయక్, నరేష్, గుండా ఉపేందర్ రెడ్డి బద్ద వెంకటరెడ్డి దాసరి వెంకటేశ్వర్లు భూక్య ఉదయ్ వెంకన్న అనేకమంది భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి సందర్భంగా హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ చల్లని నీరు,మజ్జిగ పంపిణీ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రాములోరి కళ్యాణానికి వచ్చే భక్తుల దాహార్తి తీర్చేందుకు చల్లనిత్రాగు నీరు,మజ్జిగ పంపిణీ చేసిన ముస్లిం సోదరులు.మత సామరస్యాన్ని







చాటుతూ హిందూ ముస్లిం భాయి భాయి అంటూ గత కొన్ని ఏళ్ళుగా ఈ కార్యక్రమాన్ని చేపడుతూ సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తున్నారు.

నగరంలోని 42 వ డివిజన్ నిజాంపేట్ మైనార్టీ యూత్ ఆధ్వర్యంలో శ్రీరామ భక్తులకు మజ్జిగ,మంచినీరు పంపిణీ చేశారు.వేసవి కాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో భక్తులు ఇబ్బంది పడకుండా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భద్రాచలంలో నిర్వహిస్తామని,ఈ సంవత్సరం నిజాంపేట వైరా రోడ్ నందు నిర్వహించామని అన్నారు.మజ్జిగ పంపిణీలో రామభక్తులు పాల్గొని మజ్జిగను సేవించి ఆనందం వ్యక్తం చేశారని అదే విధంగా దేశంలో ప్రజలందరూ కూడా ప్రతి సంవత్సరం కలిసి మెలిసి కుల మతాలకు అతీతంగా ఆనందంగా పండగలు జరుపుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో యాకూబ్,షకీల్, ఇమ్రాన్, జావేద్, అబ్బాస్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జగదభిరాముడి పట్టాభిషేకం

## చతుఃస్థానార్చన హోమంతో మొదలు

## నదీ, సముద్ర జలాలతో ప్రత్యేక పూజలు

## ముఖ్య అతిథిగా రానున్న గవర్నర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి/భద్రాచలం , ఏప్రిల్ 6, ప్రజాజ్యోతి :

త్రేతాయుగంలో శ్రీరాముడి మహాపట్టాభిషేకం స్మరణకు వచ్చేలా అదే చైత్ర శుద్ధ పూర్ణిమ ముహుర్తానా పట్టాభిషేక మహోత్సవాన్ని



భద్రాచల పుణ్యక్షేత్రంలో నిర్వహిస్తారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం యాగశాలలో చతుః స్థానార్చన హోమం నిర్వహిస్తారు. 10 గంటలకు శంఖ, చక్ర, ధనుర్బాణాలు ధరించిన లక్ష్మణ సమేత సీతారాముల ఉత్సవ విగ్రహాల మేళతాళాలు, కోలాటం, భక్తుల జయజయ ధ్వానాల నడుమమిథిలా స్టేడియంలోకి తీసుకొస్తారు. సింహాసనం లో వేంచేపు చేశాక ఎలాంటి విఘ్నాలు రాకుండా విశ్వక్సేన పూజ చేస్తారు. ఆ తర్వాత పుణ్యావాచనం చేసి మంత్రజలంతో ప్రాంగణాన్ని, పూజా సామగ్రిని సంప్రోక్షణ చేస్తారు.

### మూడు మండపాలు..

పట్టాభిషేకం జరిగే ప్రధాన మండపానికి ముందు మూడు ఉప మండపాలు ఏర్పాటుచేస్తారు. ఒక మండపంలో హనుమంతుడు, సుగ్రీవుడు సహా ఎనిమిది మంది రామపరివారం, అష్టదిక్పాలకు లను ఆవాహన చేస్తారు. మధ్య మండపంలో మం త్రజలంతో 500 నదులు, నాలుగు సముద్ర జలాలను ఆవాహన చేస్తారు. మూడో మండపంలో శ్రీరాముడికి సంబంధించిన రాజముద్ర, రాజదండం, పాదుకలు ఉంచుతారు. అనంతరం అష్టోత్తర సహస్ర నామార్చన, సువర్ణ పుష్పార్చనలతో పూజలు నిర్వహించి పంచకుండాత్మక, పంచేష్టి సహిత చతుర్వేద హవనం, మండపత్రయఆరాధన నిర్వహిస్తారు.

### ఎనిమిది మంది మంత్రులు..

శ్రీరాముడి పట్టాభిషేకం నిర్వహించేందుకు వైదిక మంత్రాలతో వశిష్టుడు, వామనుడు, జాబాలి, కశ్య పుడు, కాత్యాయనుడు, గౌతముడు, విజయుడు, సుయజ్ఞుడు అనే 8 మంది మంత్రులను వేద పండి తులు వరింపజేసుకుంటారు. అనంతరం పట్టాభిషేక కార్యక్రమం నిర్వహిస్తారు. వీరికి నేతృత్వం వహించేందుకు వాల్మీకి స్థానాన్ని మరొకరు వరింప జేసుకుని పట్టాభిషేక మహోత్సవాన్ని పూర్తిచేస్తారు.

### ముఖ్య అతిథిగా గవర్నర్..

పట్టాభిషేక వేడుకలకు గవర్నర్లు వచ్చి పట్టు వస్త్రా లు సమర్పించే సంప్రదాయం కొనసాగుతోంది. ఈ ఏడాది కూడా గవర్నర్ రాధాకృష్ణన్ భద్రాచలం రానున్నారు. పట్టాభిషేకం కార్యక్రమాన్ని ప్రత్యక్షం గా వీక్షిస్తే విజయసిద్ధి కలుగుతుందని భక్తుల నమ్మకం. దీంతో సీతారాముల కల్యాణానికి వచ్చిన భక్తులు చాలా మంది పట్టాభిషేకం కోసం భద్రాద్రిలోనే ఉండిపోయారు.

### ముమ్మర ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాచలంలో సోమవారం జరగనున్న శ్రీరామ పట్టాభిషేకానికి ముమ్మర ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. సారపాకలోని ఐటీసీ గెస్ట్ హౌస్ లో ఆదివారం ఆయన వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. పట్టాభిషేకానికి గవర్నర్ రానున్నందున అధికారులు ఉదయం 6గంటలకే సెక్టార్లకు చేరుకోవాలని సూచించారు.

# రామయ్య కల్యాణానికి హాజరైన ఎంపీ కుటుంబం

భద్రాచలం, ఏప్రిల్ 6, ప్రజాజ్యోతి :

భద్రాచలంలో ఆదివారం జరిగిన శ్రీ సీతారాముల కల్యాణాన్ని వీక్షించేందుకు ఖమ్మం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కుటుంబసమేతంగా మిథిలా స్టేడియానికి చేరుకున్నారు. ఉదయం నుంచి స్టేడియం వద్దే ఉండి కల్యాణతంతును కన్నులారా వీక్షించారు. అనంతరం ఆలయంలో స్వామివారికి పూజలు చేసి తిరిగి పయనమయ్యారు. ఈ సందర్భంగా వద్దిరాజును స్థానిక నాయకులు కలిసి ముచ్చటించారు.



# కుటుంబ సభ్యులతో కలిసి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీ, కుటుంబ సభ్యులతో కలిసి భద్రాచలం (భద్రాద్రి) శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.ఎంపీ రవిచంద్ర తన ధర్మపత్ని



విజయలక్ష్మీ, కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని,పెద్దన్న వద్దిరాజు కిషన్ కూతురు-అల్లుడు సునీత-డాక్టర్ జే.ఎన్.వెంకట్ ,మనవళ్లు గంగులసనవ్, గంగుల సౌరవ్ లతో కలిసి ఆదివారం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించి తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వేద పండితులు ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించి,ఆయనకు, కుటుంబ సభ్యులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు.

# సీపీఐ (ఎం) నాయకుడు యర్రా మృతికి ఎంపీ వద్దిరాజు సంతాపం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :

సీపీఐ (ఎం) సీనియర్ నాయకుడు యర్రా శ్రీకాంత్ అకాల మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర



సంతాపం వ్యక్తం చేశారు. తమిళనాడులోని మధురైలో జరుగుతున్న పార్టీ సమావేశాలకు హాజరైన సందర్భంగా శ్రీకాంత్ గుండెపోటుకు గురై అకాల మృత్యువుకు లోనయ్యారని తెలిసి ఎంపీ రవిచంద్ర దిగ్భ్రాంతి చెందారు.సీపీఎం ఖమ్మం నగర శాఖ కార్యదర్శిగా, కార్మిక నాయకుడిగా పేదలు,బడుగు బలహీన వర్గాలు,కార్మికుల పక్షాన శ్రీకాంత్ ఎన్నో ఉద్యమాలు చేశారని ఎంపీ రవిచంద్ర తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.తనకు శ్రీకాంత్ సన్నిహిత మిత్రుడని, నమ్మిన సిద్ధాంతం కోసం కడదాక కట్టుబడి ఉన్న మంచి నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు.ఆయన కుటుంబ సభ్యులకు ఎంపీ వద్దిరాజు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# శ్రీదాసాంజనేయ స్వామి దేవాలయం కనుల పండగ శ్రీసీతారాముల కల్యాణం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

శ్రీదాసాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా , కనుల పండగ





రిక్కబజార్ కమిటీ ఆధ్వర్యంలో 108 జంటలతో ఒకే వేదిక మీద అర్చకులు నల్లాన్ చక్రవర్తుల , జనార్దనా చార్యులు వారిచే చేయించడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర మేయర్ పునుకొల్లు నీరజ - రామబ్రహ్మం దంపతులు పాల్గొన్నారు అని అన్నారు . స్వామి వారి ముత్యాల తలంబ్రాలు శ్రీదాసాంజనేయ స్వామి దేవాలయం కమిటీ అధ్యక్షుడు ప్రతాపని నర్సింహారావు ఇంటి దగ్గర నుండి ఊరేగింపుగా వేదిక దగ్గరకు తీసుకు వెళ్లడం జరిగింది . ఈ కార్యక్రమంలో గన్నారపు నాగేశ్వర రావు , ప్రతాపని వెంకటేశ్వర్లు , యక్కల వెంకటేష్ , సూర విష్ణు , దేవరశెట్టి గణేష్ , దేవిశెట్టి మహేష్ , రంగా భానుమూర్తి , కుంచపర్తి ప్రవీణ్ , అతిమాముల శ్రీనివాస్ , ఈగల రాజు , మధు , ప్రతాపని శైలజ , సత్యవాణి , రాజ్యలక్ష్మి , దేవరశెట్టి శైలజ , కవిత , దీప , ప్రసన్న , భవాని భక్తులు పాల్గొన్నారు . సుమారుగా 5000 మందికి అన్న ప్రసాదం అందించడం జరిగింది .

# కన్నుల పండుగల శ్రీ సీతారాముల కళ్యాణ వేడుక

ఆళ్ళపల్లి, ఏప్రిల్ 06, ప్రజా జ్యోతి :

మండల కేంద్రంలో ఆళ్లపల్లి మర్కోడు గ్రామాలలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీతారామ చంద్ర స్వామి వారి ఆలయాలలో కన్నుల పండుగగా సీతారాముడు కళ్యాణ మహోత్సవము మర్కోడు గ్రామంలోనూ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దయాకర్ చారి సతీమణి లక్ష్మీ ప్రసన్న అనుమోల అచ్యుత్ కృష్ణ అనూష దంపతుల వారిచే సీతారాముడు కళ్యాణం ప్రత్యేక పూజల తో ఘనంగా నిర్వహించారు సీతారాముడు కళ్యాణానికి అన్న ప్రసాద దాతలు నారాయణ, తాళ్లపల్లి రామ్మూర్తి , వెలిశాల రామ్మూర్తి, అనుమోల వెంకటేశ్వరరావు , తాళ్లపల్లి నాగేశ్వరావు, పొదిలి రాము, తాటికొండ వెంకటాచారి, వగలబోయిన సతీష్, తాళ్లపల్లి నవీన్ సీతారాముడు కళ్యాణానికి వచ్చినటువంటి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వచ్చినటువంటి భక్తులకు దాహార్తికి ఇబ్బంది పడకుండా యాసరపు సతీష్ మజ్జిగ పంపిణీ చేశారు. టెంట్ హౌస్ దాతగా సాంబయ్య సహకరించారు. సీతారామచంద్రస్వామి గ్రామాలలో ప్రచారానికి కీసర లాలు ఆటోతో కల్యాణ మహోత్సవ ప్రచారం నిర్వహించారు. ఆళ్ళపల్లి గ్రామంలోని కళ్యాణానికి వచ్చినటువంటి భక్తులకి కమిటీ ఆధ్వర్యంలో సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రణం మల్లికార్జున్ వెంకటేశ్వర్లు, సాగర్ వీరభద్ర చారి, సద్గుణాచారి, నరేష్, కళ్యాణ్, యాకయ్య, సాగర్, రాకేష్, సతీష్ , అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బి జె పి 45 వసంతాల ఆవిర్భావ వేడుకలు

### పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు నూపా రమేష్

చర్ల, ఏప్రిల్ 6, (ప్రజా జ్యోతి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఆదివారం నాడు బీజేపీ పార్టీ కార్యాలయం లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ జెండా ఆవిష్కరించిన చర్ల మండల అధ్యక్షులు నూపా రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ (భాజపా), భారతదేశంలో జాతీయస్థాయి పార్టీగా 1980లో ప్రారంభించి నేటికి 45 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రధానపాత్ర పోషిస్తున్న సంఘ్ పరివార్ కుటుంబానికి చెందిన వివిధ రకాల హిందూ జాతీయవాద సంస్థలు భారతీయ జనతా పార్టీకి కార్యకర్తల స్థాయిలో గట్టి పునాది ఇస్తూ భారతదేశంలో నూరు వసంతాల కాంగ్రెస్ పార్టీ కి గట్టి సవాలును విసురుతుంది అన్నారు. భాజపా, అనేక ఇతర పార్టీల మద్దతుతో 1999 నుండి 2004 వరకు భారత కేంద్ర ప్రభుత్వాన్ని పాలించింది, దాని సీనియర్ నాయకుడైన అటల్ బిహారీ వాజపేయి ప్రధానిగాను, లాల్ కృష్ణ అద్వానీ ఉప ప్రధానమంత్రిగానూ పనిచేసే జాతీయ ప్రజాస్వామ్య కూటమిలో ప్రధాన ప్రతిపక్షముగా 2014 మే వరకు కొనసాగినట్లు ఆయన వివరించారు. అటల్ బిహారీ వాజ్‌పేయి భాజపా తొలి అధ్యక్షుడిగా నియమించబడ్డ నాటినుండి భారతదేశాన్ని శక్తివంతమైన, సౌభాగ్యకరమైన దేశంగా తీర్చిదిద్దే క్రమంలో బలమైన శక్తిగా ఎదుగుతూ నేడు భారతదేశంలోనే తిరుగులేని పార్టీగా భారతీయ జనతాపార్టీ మారిందని అంతేకాకుండా దేశాన్ని శక్తివంతమైన ప్రజాస్వామిక రాజ్యంగా తీర్చిదిద్ది పౌరులందరికీ కుల, మత, లింగ భేదాలు లేకుండా రాజకీయ, ఆర్థిక, సాంఘిక న్యాయాన్ని, స్వేచ్ఛను కల్పించడం పార్టీ ఆశయాలుగా పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు . ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ మెంబెర్ బాబా సాహిం, జిల్లా కార్యవర్గ సభ్యులు గుసురి రమణ, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, బంధా మధు, విశ్వనాథం, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఇర్ప సుబ్బారావు, మల్లెల ప్రశాంత్ బొల్లె వినోద్ కుప్ప మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.



## కలిసి పోరాటం చేద్దాం

మొదటిపేజీ తరువాయి..

సెల్యూట్ చేస్తున్నాను. అటవీ భూమి పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ పోరాటం ఇంకా ముగియలేదని, వర్సిటీని ఎక్కడికి తరలించకుండానే అటవీ భూమిని కాపాడుకుందామని హెచ్‌సీయూ విద్యార్థులకు పిలుపునిచ్చారు. తమకు మద్దతు తెలపాలని బీఆర్ఎస్ నేత కేటీఆర్ లేఖ రాశారు. తాను ఓ రాజకీయ నాయకుడిగా కాకుండా సాధారణ పౌరుడిగా, ప్రకృతి ప్రేమికుడిగా అటవీ భూములతో పాటు వన్య ప్రాణులను సంరక్షించుకునేందుకు పోరాటం కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నట్లు లేఖలో రాసుకొచ్చారు. విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులు, మేధావులు, జర్నలిస్టులు, ప్రతి పౌరుడు కంచ గచ్చిబౌలి అటవీ భూమిని కాపాడుకునేందుకు చేస్తున్న పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆ భూమి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూమి కాదు అని, అలాగనీ అటవీ ప్రాంతానికి చెందిన భూమి కాదని తెలంగాణ ప్రభుత్వం, టీజీఐఐసీ ఇదివరకే పలుమార్లు స్పష్టం చేశాయి. అక్కడ బుల్డోజర్లతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెట్లను తొలగిస్తుందని, అటవీ భూములను నాశనం చేస్తుందని బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్ ను విచారించిన ధర్మాసనం ఆ భూములలో ఎలాంటి చర్యలు తీసుకోకూడదని, అక్కడ ఎలాంటి పనులు చేపట్టవద్దని ఆదేశాలు జారీ చేసింది. నేను ఈ రోజు ఒక రాజకీయ నాయకుడిగా కాదు, ప్రకృతి పట్ల మీకున్న ప్రేమను, మనందరి భవిష్యత్తుపై మీకున్న ఆందోళనను పంచుకునే తోటి పౌరుడిగా ఇది రాస్తున్నారు. కంచ గచ్చిబౌలి అటవీ భూమిని రక్షించడానికి తమ గళం వినిపించిన ప్రతి విద్యార్థి, పర్యావరణవేత్త, జర్నలిస్ట్, ప్రజలు, ప్రతి పౌరుడికి కృతజ్ఞతలు, వారి ప్రయత్నాన్ని మనస్ఫూర్తిగా ప్రశంసిస్తున్నారు. మీ ధైర్యం, నిలకడ, విశ్వాసం మొత్తం దేశానికి స్ఫూర్తినిచ్చాయి. 400 ఎకరాల పచ్చదనాన్ని కాపాడటానికి పోరాడదాం. కంచ గచ్చిబౌలిలోని భూములు 734 జాతుల పుష్పించే మొక్కలు, 220 జాతుల పక్షులు, 15 జాతుల సరీసృపాలు, 10 జాతుల క్షీరదాలకు జీవనాధారం. ఈ భూమి కేవలం ఒక రియల్ ఎస్టేట్ కు కాదు. పర్యావరణ వ్యవస్థ, వాతావరణ మార్పులకు తట్టుకుని ఉన్న ఒక కవచం. భవిష్యత్ తరాలకు ఇది ఎంతో ఉపయోగకరం. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్వార్థం, వారి స్వలాభం కోసం పర్యావరణ శ్రేయస్సును పణంగా పెట్టాలని చూడటం నన్ను బాధించింది. అభివృద్ధి ముసుగులో ఈ 400 ఎకరాల అటవీ భూమిని లక్ష్యంగా చేసుకోవడం దురదృష్టకరం. పచ్చని చెట్లను, అటవీ సంపదను నాశనం చేస్తున్నారు. కనుక ఇది అభివృద్ధి కాదు, పురోగతి కాదు, దోపిడీ.ఈ పోరాటంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ముందున్నారు. ఈ భూములను కాపాడుకోవడానికి శాంతియుతంగా, దృఢ నిశ్చయంతో వారు ఉద్యమాన్ని నడిపించారు. వారి ధైర్యానికి అభినందనలు. ఈ విద్యార్థులతో తమ గొంతులను వినిపించి, భుజం భుజం కలిపి నిలిచిన అనేక మంది కార్యకర్తలు, జర్నలిస్టులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.ఈ ఉద్యమాన్ని తప్పుదోవ పట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తోంది. విద్యార్థులు, కొందరు తప్పు చేస్తున్నారంటూ దుష్ప్రచారం జరుగుతోంది. సెంట్రల్ యూనివర్సిటీని ఇక్కడి నుంచి వేరే చోటికి మార్చుతామంటూ విద్యార్థులలో భయాందోళన పెంచే ప్రయత్నం మొదలైంది. ఈ పోరాటం నుంచి విద్యార్థుల దృష్టిని మళ్లించడానికి ప్రయత్నించారు. ఇది కేవలం యూనివర్సిటీపై జరిగిన దాడి కాదు. ప్రజాస్వామ్య విలువలు, పర్యావరణంపై జరుగుతున్న దాడి. విద్యార్థులు విలాసాలు అడగడం లేదు. వారికి రాజకీయాలు అవసరం లేదు. వారు కేవలం అడవిని రక్షించాలని, 400 ఎకరాల పచ్చదనాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు. దాంతో ప్రభుత్వం మొత్తం విశ్వవిద్యాలయాన్ని ఎకో పార్క్‌గా మార్చాలని ప్రతిపాదన చేసింది. భూ ఆక్రమణకు అవకాశం కోసం ఇది మరో కప్పిపుచ్చే చర్యగా అనుమానిస్తున్నాం. విద్యార్థులను పక్కదారి పట్టించడం, మోసపూరితమైన నిర్ణయంగా భావిస్తున్నాం.విద్యార్థులు ఇలాగే ప్రతిఘటిస్తే మొత్తం విశ్వవిద్యాలయం తరలిస్తామని వారిని బెదిరిస్తున్నారు. అసలు ఉనికిలో లేని ఫ్యూచర్ సిటీలో ప్రత్యామ్నాయ భూమిని అందిస్తామని ప్రభుత్వం ప్రతిపాదనలు చేస్తోంది. ఈ ప్రభుత్వం నైతిక విలువలు కోల్పోయి.. ప్రజా సమస్యల కంటే రియల్ ఎస్టేట్ సిండికేట్ లాగా ప్రవర్తిస్తోంది. తెలరాణ ప్రభుత్వ వ్యూహాలను చూసి విద్యార్థులు వెనకడుకు వేయవద్దు. ఐక్యంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్ జ్ఞానం, ప్రకృతికి నిలయం. దీన్ని "ఎకో పార్క్" అని ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోంది. ఇది భూమి గురించి కాదు, మన భవిష్యత్, పర్యావరణం కోసం చేస్తున్న పోరాటం. ఇప్పుడు పోరాటం చేయకపోతే భవిష్యత్తులో మన పిల్లలకు ఏం సమాధానం చెబుతాం. ఈ 400 ఎకరాలను మాత్రమే కాకుండా, మొత్తం విశ్వవిద్యాలయాన్ని కాపాడుకునేందుకు ఉమ్మడిగా ఉద్యమం చేద్దాం. ఈ లక్ష్యానికి బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉంది. విశ్వవిద్యాలయానికి ఎటువంటి హాని కలిగించకుండా కంచ గచ్చిబౌలిలోని అటవీ భూమిని రక్షిస్తామని మాటిస్తున్నాం. పర్యావరణాన్ని దెబ్బతీసే ఏ అభివృద్ధి ప్రాజెక్టు రాకుండా చూసుకుంటాం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃపరిశీలించుకోవాలి. సుప్రీంకోర్టు ఆదేశాలను గౌరవించాలి. ఈ భూమి వేలాన్ని శాశ్వతంగా ఉపసంహరించుకునే వరకు శాంతియుతంగా, కలిసికట్టుగా పర్యావరణ ఉద్యమాన్ని కొనసాగిద్దామని' తన లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు.



# రాముని దోసిట నీలపు రాశై.. జానకి దోసిట కెంపుల ప్రాలై..

భక్తజనం పులకించారు.లోక కల్యాణంగా భావించే శ్రీ సీతారాముల కల్యాణం భద్రాచలంలో అంగరంగ వైభవంగా సాగింది. తెల్లవారుజామున 2 గంటలకు ఆలయాన్ని తెరిచి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం తిరువారాధన, ఉదయం 4 నుంచి 5 గంటల వరకు మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. ద్వారా గర్భస్త దోషాలు తొలుగుతాయని చెబుతారు. సీతారాములకు రక్షాబంధనం కట్టి స్వామి గృహస్త ధర్మం కోసం యజ్ఞోప వితరణ చేసి, కన్యావరుణ నిర్వహించి తాంబూలాది సత్కారాలు అందించారు. శ్రీరాముడికి సీతమ్మ తగిన వధువని పెద్దలు నిర్ణయించి ఇరువంశాల గోత్రాలు పఠించారు. స్వామివారి పాదప్రక్షాళన చేసి మహాదానాలు సమర్పించారు. భక్త




ఉదయం 8 గంటలకు ధ్రువమూర్తుల కళ్యాణం నిర్వహించారు. ఈ క్రతువు ముగిసిన తర్వాత కళ్యాణ మూర్తులకు అలంకరణ చేసి మిథిలా మండపానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. మిథిలా మైదానంలో కిక్కిరిసిన భక్తజన సందోహం మధ్య ఉదయం 10:30 గంటలకు వేదమంత్రోచ్చారణల నడుమ కల్యాణ ఘట్టం ప్రారంభమైంది. మొదట మేళతాళాలు, భక్తుల జయజయద్వానాల మధ్య కల్యాణమూర్తులను ఊరేగింపుగా కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం స్వామివారికి ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.కల్యాణ క్రతువులో తిరుకల్యాణానికి సంకల్పం పలికి సర్వవిఙ్ఞాన శాంతికి విశ్వకేసన ఆరాధన నిర్వహించారు. ఆ తర్వాత కల్యాణానికి ఉపయోగించే సామాగ్రికి సంప్రోక్షణ తర్వాత రక్షా బంధనం నిర్వహించి యోక్త్రధారణ చేశారు. 12 దర్భలతో ప్రత్యేకంగా అల్లిన తాడును సీతమ్మవారి నడుముకు అలంకరించారు. యోక్త్రధారణ చేయడం రామదాసు సమర్పించిన పచ్చల హారం సహా పలు అభరణాలను స్వామి, అమ్మవారికి అలంకరించారు. కల్యాణ వైభవాన్ని చాటిచెప్పేలా చూర్ణికను పఠించిన అనంతరం వేద మంత్రోచ్చరణాలు మారుమోగుతుండగా జిలకర్ర, బెల్లం సీతారాముల శిరస్సుపై ఉంచారు. జగత్ కల్యాణ శుభ సన్నివేశాన్ని కనులారా వీక్షించి భక్తులు తన్మయత్వం పొందారు. లోకమంతా వేయికళ్లతో ఎదురుచూసిన సీతమ్మవారి మెడలో శ్రీరామచంద్రుడు మాంగళ్యధారణ చేశారు. జగదభిరాముడు మూడుముళ్లు వేసిన క్షణాన ముల్లోకాలు మురిశాయి. లక్షలాది సంఖ్యలో తరలివచ్చిన భక్తుల రామనామస్మరణ మధ్య.. ఆ జగదభిరాముడు జానకమ్మను మనువాడాడు. రాముడు దోసిట తలంబ్రాలు నీలపురాసులుగా జానకి దోసిట తలంబ్రాలు మనిమాణిక్యాలై సాక్ష్యాత్కరించిన వేళ మిథిలా మైదానం భక్తి పారవశ్యంలో ఓలలాడింది. శ్రీరామనవమి సందర్భంగా కల్యాణ కాంతులతో కళకళలాడిన పురుషోత్తముడికి సోమవారం పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం జరగనుంది.



మిథిలా స్టేడియానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు, స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, దేవాదాయశాఖ. మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రెవెన్యూ గృహ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ, జౌళి సహకార





దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలు మేళతాళాలతో స్వాగతం పలికారు.స్వామి వారి కళ్యాణ వేడుకలకు తెలంగాణహై కోర్ట్ జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద, ఎపి హై కోర్టు జడ్జి కృష్ణ మోహన్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల జడ్జీలు రాజ గోపాల్, వసంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవాన్ని





శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సింగరేణి సిఅండ్ ఎండి బలరామ్ నాయక్, మధ్య ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరహరి, నల్గొండ, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, పోరిక బలరాం నాయక్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, భద్రాచలం, పినపాక, సత్తుపల్లి, వైరా, ఇల్లందు, కొత్తగూడెం శాసనసభ్యులు. దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్ లు ముందు గా స్వామి వారిని

వీక్షించడానికి వచ్చే భక్తులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఉదయం 5 గంటలకు సెక్టార్ కు చేరుకుని సెక్టార్ లో ఏర్పాట్లను పర్యవేక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వేడిమి దృష్ట్యా భక్తులు ఇబ్బందులు. పడకుండా మిథిలా స్టేడియం చల్లదనంగా ఉండేవిధంగా మిస్ట్ ఫాగ్ ఏర్పాటు చేశారు. ఎస్పీ రోహిత్ రాజు నేతృతంలో పోలీస్ యంత్రాంగం పట్టిష్ట బందో బస్తు ఏర్పాట్లు చేసింది.

## ప్రజారంజక పాలకుడు శ్రీరాముడు: ఎమ్మెల్యే వేముల వీరేశం

### అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

### శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

చిట్యాల ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి): శ్రీ రాముని దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు చిట్యాల పట్టణంలో శివాలయంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణము ఆయన పాల్గొని



స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ అనంతరం శ్రీ సీతారాముల దీవెనలతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని,ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని సకల గుణ సంపన్నుడు శ్రీరాముడు.రామచంద్రుడికి ఎన్ని కష్టాలు ఎదురైనా ఏనాడూ ధర్మం వీడలేదని,అబద్ధం ఆడలేదు.ప్రజారంజక పాలకుడు శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శనీయమని,ఆ జానకీ వల్లభుడి ఆశీస్సులు ప్రజలందరిపై సదా ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం ఆలయ అర్చకులు వాసుదేవ శర్మ అర్చకతత్వంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.కళ్యాణ మహోత్సవంలో భక్తులు పాల్గొని శ్రీరామ నామస్మరణం తో ఆలయ ప్రాంగణాలు మారుమ్రోగాయి.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, శివాలయం చైర్మన్ రంగ వెంకన్న, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు,జడల చిన్న మల్లయ్య ఎద్దులపూరి కృష్ణ,తెరేటుపల్లి హనుమంతు,వనమా వెంకటేశ్వర్లు, ఇమ్మడి వెంకటేశ్వర్లు,ఎస్ కే ఇబ్రహీం, దాసరి వెంకన్న,దేశపాక రాజేష్, అమ్మరోజు మదన్,తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల మండలం పేరపల్లి గ్రామంలో





శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండగ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంతటి వెంకటేష్ గౌడ్, చైర్మన్ బూరుగు సత్తయ్య గౌడ్, డైరెక్టర్లు బూరుగు శివ గౌడ్,అంతటి యాదగిరి గౌడ్,అంతటి నరసింహ గౌడ్,అంతటి కిరణ్,వరుకుప్పల సుందర్,అంతటి మల్లేష్ గౌడ్, గుండు నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుడి ఇంటికి ముఖ్యమంత్రి

మొదటిపేజీ తరువాయి..

ఐటిసి పాఠశాల గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన హెలిపాడ్ దగ్గర హెలికాప్టర్ ద్వారా వచ్చి శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనం చేసుకొని తయారుచేసిన వంటకాలను ముఖ్యమంత్రి స్వయంగా వడ్డించుకున్నారు . ఈ కార్యక్రమంలో ముఖ్య మంత్రి తో పాటు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార,పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ, చేనేత, జౌలి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పొరిక బలరాం నాయక్, పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం



మిథిలా స్టేడియంలో స్వామి వారి కళ్యాణాన్ని తిలకించిన అనంతరం సారపాక లోని ముత్యాలమ్మ పేటలోని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం లబ్ధిదారుడైన బూరం శ్రీనివాసరావు గృహములో రేషన్ షాపు ద్వారా సరఫరా చేసిన సన్న బియ్యంతో వండిన భోజనం చేసేందుకు బూరం శ్రీనివాసరావు ఇంటికి చేరుకున్నముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి తానే స్వయంగా కాళ్ళుకడుక్కోని ఇంటి లోపలికి వెళ్లి సాధారణ మనిషిలా గచ్చు పైనే కూర్చొని బూరం శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసారు . బూరం శ్రీనివాసరావు కుటుంభ సభ్యులు వెంకటేశ్వర్లు, భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు తో కలిసి ప్రభుత్వం అందించిన సన్న బియ్యంతో భోజనం ఆరగించారు. అనంతరం బూరం శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలిసి ఫోటో దిగారు . పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఘనంగా వీడ్కోలు పలకడంతో బిపిఎల్ హెలిప్యాడ్ గ్రౌండ్ నుండి హెలి క్యాప్టర్ ద్వారా హైదరాబాదుకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఇతర శాఖల అధికారులు పోలీస్ సిబ్బంది ఇంటిలిజెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సర్కార్ పెట్టుబడుల వేట

మొదటిపేజీ తరువాయి..

చేస్తానంటున్న సీఎం రేవంత్ రెడ్డి%ౌ% మరో టూర్ ఫిక్స్ చేసుకున్నారు. ఏప్రిల్ 16వ తేదీ నుంచి జపాన్‌లో పర్యటించబోతున్నారు. తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా 6 రోజుల పాటు జపాన్‌లో పర్యటిస్తారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఏఐ ఆధారిత అభివృద్ధిపై అధ్యయనం చేయనున్నారు. అలాగే జపాన్‌లో తొలిసారిగా నిర్వహించబోయే ఒసాకా ఇండస్ట్రియల్ ఎక్స్ పోలో పాల్గొంటారు రేవంత్‌రెడ్డి. ఈ ఎక్స్ పోలో భారత ప్రభుత్వానికి కేటాయించిన పెవిలియన్‌లో తెలంగాణ ప్రభుత్వ స్టాల్‌ను ఏర్పాటు చేయనున్నారు. టైమ్ స్లాట్ ప్రకారం తెలంగాణకు రెండ్రోజులపాటు అవకాశం ఉంటుంది. ఆ రెండ్రోజులు పారిశ్రామికవేత్తలతో సమావేశమై తెలంగాణలో పెట్టుబడి అవకాశాలను వివరిస్తారు. పలు ఒప్పందాలు కూడా చేసుకునే అవకాశం ఉంది. జపాన్ పర్యటనకు సీఎం రేవంత్‌తో పాటు మంత్రి శ్రీధర్‌బాబు, పలువురు ప్రభుత్వ అధికారులు వెళ్లనున్నారు. ఇటు హైదరాబాద్‌లో జరిగిన ఇండియా-లాటిన్ అమెరికా-కరీబియన్ కంట్రీస్ బిజినెస్ కాంక్లేవ్‌లో పలు అంతర్జాతీయ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. పెట్టుబడులను ఆకర్షించేలా %మీావీజు% పాలసీ ఉండటంతో%ౌ% 6 సంస్థలు పెట్టుబడులకు ముందుకొచ్చాయన్నారు ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు. పెట్టుబడులే లక్ష్యంగా దూసుకెళ్తోంది తెలంగాణ ప్రభుత్వం. రానున్న ఆరు నెలలు పెట్టుబడులే పెట్టుబడులంటోంది.

## పదేళ్ల అభివృద్ధిని రేవంత్ రెడ్డి నాశనం చేశారు

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖ గడిచిన పది సంవత్సరాల్లో (కోవిడ్ మినహాయించి) వార్షిక వృద్ధిరేటు 25.62 శాతం సాధించిందని మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. అయితే రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక, 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో ఈ శాఖ ఆదాయంలో 1.93 శాతం తగ్గుదల నమోదవడం వారి అనాలోచిత నిర్ణయాలకు నిదర్శనం అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు హైదరాబాద్ ప్రతిష్ఠను దెబ్బతీసే ముఖ్య కారణాలు ఆయన వెల్లడించారు. "ఈ తొందరపాటు నిర్ణయాల కారణంగా ఒకప్పుడు వేగంగా ఎదిగిన తెలంగాణ ఇప్పుడు వెనుకబాటుకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది. బీఆర్ఎస్ హయాంలో అమలు చేసిన ప్రణాళికలను పక్కనబెట్టి, అరుదైన అవకాశాలను కోల్పోతున్నారు" అని హరీశ్ రావు విమర్శించారు. రాష్ట్రాభివృద్ధిని కాపాడుకోవాలంటే స్పష్టమైన దిశా నిర్దేశంతో మౌలిక వసతులను పటిష్ఠంగా మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సూచించారు.మాజీ మంత్రి హరీష్ రావు సిద్దిపేట జిల్లా చిన్న కోడూరు మండలం చౌడారం గ్రామం వద్ద బిక్క బండకు వెళ్లే కాలువ కు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నేడు రంగనాయక సాగర్ రిజర్వాయర్ నుండి బిక్క బండ గుట్టకు నీళ్ళు విడుదల చేశాం. గత ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ల్యాండ్ ఆక్విసేషన్ కోసం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును చిన్నచూపు చూస్తున్నది. ఇవ్వాళ ప్రాజెక్టులో నీళ్ళు ఉన్నాయి. రంగనాయక సాగర్ లో, కొండపోచమ్మ, మిడ్ మానేరు లో నీళ్ళు ఉన్నాయి. కక్షపూరితంగానే ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. కొత్తగా ఒక్క ఎకరం భూ సేకరణ చేయడం లేదు. కేసీఆర్ ప్రాజెక్టులు కట్టి సిస్టం అంత రెడీ చేశారు. పంపు హౌస్లు, రిజర్వాయర్లు, సబ్ స్టేషన్లు, మెయిన్ కెనాల్స్, డిస్ట్రిబ్యూషన్ కెనాల్స్ అన్ని రెడీ ఉన్నాయి. కేవలం భూ సేకరణ చేసి కాలువలు తవ్వి రైతులకు నీళ్ల ఇవ్వాల్సింది ఉంది. కానీ ఈ సంవత్సరం కాలంలో ఒక్క ఎకరా కూడా కాలేశ్వరం ప్రాజెక్ట కింద భూసేకరణ చేయలేదు. చేయకపోవడం వల్ల చాలా చోట్ల కూడా రైతులు సొంత డబ్బులు పెట్టుకొని రైతులే స్వచ్ఛందంగా కాలువలు తవ్వుకొని నీళ్ల తీసుకున్న సందర్భం ఉన్నది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967